ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 210, పేజీలు : 12 వెల : 6.50

అభివృద్ధి పథాన దేశ ఆర్థిక వ్యవస్థ: ప్రధాని

తైవాన్ అధ్యక్ష రేసులో ఫాక్స్‌కాన్ వ్యవస్థాపకుడు 9లో

## నటన, రాజకీయాల్లో శిఖరాగ్రాన ఎన్టీఆర్

### నందమూరి రూ. 100 నాణెం ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము

### చంద్రబాబు, పురందేశ్వరి, బాలకృష్ణ సహా హాజరైన ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, జూ. ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ గైర్హాజర్



సోమవారం న్యూఢిల్లీలో ఎన్టీఆర్ రూ. 100 నాణాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్రపతి ముర్ము. బాలకృష్ణ, పురందేశ్వరి సహా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చిత్రంలో ఉన్నారు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లోను, చలనచిత్రరంగంలోను దివంగత నందమూరి తారక రామారావు గురుతర బాధ్యతను నిర్వహించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు.నిక్కచ్చితనంతో పదవి బాధ్యతలను నిర్వహించి, పేద,బలహీన వర్గాల సంక్షేమాన్ని కృషి చేసిన ఘనత ఎన్టీఆర్‌ది అన్నారు. జీవితకాలం ప్రజా సంక్షేమానికి కృషి చేసిన నందమూరి తారక రామారావు పేరిట రూ.100 నాణాన్ని ఆవిష్కరించడం సముచితమన్నారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావుకు అరుదైన గౌరవం దక్కింది. ఆయన శత జయంతి ఉత్సవాల సందర్భంగా కేంద్రప్రభుత్వం ఆయన చిత్రంతో రూ.100నాణాన్ని ముద్రించింది. సోమవారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నాణాన్ని విడుదల చేసారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ భారతీయ చలనచిత్ర చరిత్రలో నందమూరి తారక రామారావు ఎంతో ప్రత్యేకమన్నారు.రాజకీయాల్లోను ఆయన తన ప్రత్యేకతను చాటుకున్నారన్నారు.కృష్ణుడు, రాముడు వంటి పాత్రల్లో ఎన్టీఆర్ నటన అద్భుతమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేసారన్నారు. ఎన్టీఆర్ నటన అద్భుతమని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన ఎంతో కృషి చేసారన్నారు.ఎన్టీఆర్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రజలు ఎప్పటికి మర్చిపోలేరన్నారు.భారతీయ రాజకీయరంగంలో పలు సంస్కరణలు ఎన్టీఆర్ తీసుకుని రావడంతో పాటు పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చారన్నారు.ఆయన ఒక చారిత్రక పురుషుడన్నారు. ఆయన పేరిట ఏర్పాటు చేసిన నాణెంను తాను విడుదల చేయడం, గర్వంగాను, సంతోషంగాను ఉందన్నారు.ఇదే కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమార్తె, భారతీయ జనతాపార్టీ ఏపి ≫2

## ఇక చూపు.. సూర్యుడివైపు

### భానుడి పరిశోధనల కోసం ఆదిత్య ఎల్-1

### సెప్టెంబర్ 2న 'షార్' నుంచి ప్రయోగం



సూర్య పరిశోధనల కోసం ఇస్రో రూపొందించిన ఆదిత్య ఎల్1

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 28 ప్రభాతవార్త:** చంద్రయాన్-3 సూపర్ సక్సెస్‌తో ప్రపంచ చరిత్ర సృష్టించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆ వెంటనే సూర్య పరిశోధనల కోసం మరో ఉపగ్రహాన్ని ప్రయోగిస్తోంది. ఆదిత్య ఎల్1 పేరుతో నిర్మించిన 1500 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాన్ని శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్నారు. సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 11.50 గంటలకు ఈ ప్రయోగం జరుగుతుందని ఇస్రో సోమవారం ప్రకటించింది. ఇందుకు సంబంధించి వీక్షకుల గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయోగాన్ని తిలకించడానికి ఆన్‌లైన్ దరఖాస్తులను షార్ అధికారులు ఆహ్వానించారు. జూలై 14న చంద్రయాన్-3 ప్రయోగం చేపట్టిన తర్వాత ఆగస్టు 23న జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగింది. దీనితో మన అంతరిక్ష పరిశోధన సంస్థకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ≫2

## ఇసి ఎదుటకు దొంగ ఓట్ల పంచాయితీ



న్యూఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు



న్యూఢిల్లీలో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న వైఎస్సార్సీ ఎంపీ విజయసాయి

### విపక్షాల ఓట్లు యధేచ్ఛగా తొలగింపు

#### ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అసాధారణమైన పరిస్థితుల దృష్ట్యా భారత ఎన్నికల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసేందుకు తీవ్ర పరిస్థితులను అంచనా వేయటానికి స్వయంగా సందర్శించాల్సిన అవసరం ఉందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రం ఎన్నికల పనుల్లో నిమగ్నమైన పరిపాలనా యంత్రాంగమంతా అధికార పార్టీ కబంధ హస్తాల్లో చిక్కుకుందన్నారు.అతిపెద్ద ప్రజాస్వామ్యం యొక్క ≫10


### నకిలీ ఓట్ల పోటీలో చంద్రబాబుదే పైచేయి

#### కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసిన వైఎస్సార్సీ బృందం


**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఒలింపిక్స్‌లో దొంగ ఓట్ల పోటీ పెడితే చంద్రబాబు కచ్చితంగా విజయం సాధిస్తారని వైఎస్సార్సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన అధికార పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘంను కలిసారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ హయాం నుంచి ఆ పార్టీ ఆధ్వ ర్యంలో సాగుతున్న దొంగ ఓట్లచేర్పింపు తంతుపై ఫిర్యాదు చేసారు.అనంతరం ఆయన మీడి ≫2

## పెద్ద గుంతను గుర్తించిన రోవర్

### డైరెక్షన్ మార్చి ప్రమాదం తప్పించిన ఇస్రో



**శ్రీహరికోట (తడ), ఆగస్టు 28, ప్రభాతవార్త:** జాబిల్లి పై పరిశోధనలు చేస్తున్న మన ప్రజ్ఞాన్ రోవర్ ప్రమాదం నుండి తప్పించుకుంది. సోమవారం ఇస్రో ప్రకటన ప్రకారం ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. రోవర్ చందమామ దక్షిణ ధ్రువంపై పరిశోధనలు చేసే క్రమంలో నిదానంగా తిరుగుతోంది. అప్పుడు దాని ముందు నాలుగు మీటర్ల వెడల్పు ఉన్న బిలం ఉన్నట్లు గుర్తించింది. రోవర్లో అమర్చిన నావిగేషన్ ఈ బిలాన్ని గుర్తించడంతో ప్రజ్ఞాన్ మరో మార్గంలో ప్రయాణం ప్రారంభించింది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ వివరాలు ట్విట్టర్‌లో తెలియజేశారు.



## స్కూళ్లలో మొబైల్ ఫోన్ల వాడకంపై నిషేధం

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల్లోని మొబైల్ ఫోన్ల వాడకంపై విద్యాశాఖ నిషేధం విధించింది. పాఠశాలలకు విద్యార్థులు మొబైల్(సెల్) ఫోన్లు తీసుకుని రావడంపై పూర్తి నిషేధం అమలు చేస్తూ మెమోను ప్రభుత్వం జారీ చేసింది.ఉపాధ్యాయులు సైతం తరగతి గదుల్లోకి ఫోన్లు తీసుకురాకుండా ఆంక్షలు అమలులోకి తీసుకుని వచ్చింది. ఉపాధ్యాయులు తరగతి గదులకు వెళ్లే ముందు ప్రధానోపాధ్యాయుడికి తమ మొబైల్స్‌ను అప్పగించాలని సూచించింది. యునెస్కో విడుదల చేసిన గ్లోబల్ ఎడ్యుకేషన్ మానిటరింగ్ రిపోర్టు ఆధారంగా బోధనకు ఎటువంటి ఆటంకం రాకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లువెల్లడించింది.

ఉపాధ్యాయ సంఘాలు,ఇతర వర్గాలతో చర్చించిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాఠశాల విద్యాశాక ప్రకటించింది. నిబంధనలు ఉల్లంఘించిన ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పై అధికారులు ఈ నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని ఆదేశాలు జారీ చేసింది.పాఠశాలలకు విద్యార్థులు సెల్‌ఫోన్లు తీసుకుని వస్తే వాటిని స్వాధీనం చేసుకుని,వారి తల్లిదండ్రులకు సమాచారం అందిస్తారు.తరువాత క్రమశిక్షణ చర్యలు తీసు కుంటారు.

## గ్రూప్-1, 2 పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పలు ప్రభుత్వ విభాగాల్లో ఖాళీగా ఉన్న గ్రూప్-1. గ్రూప్-2 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 597 పోస్టులను భర్తీ చేసేందుకు ఏపీపీఎస్సీకి అనుమతి ఇస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

మొత్తంగా 89 గ్రూప్-1పోస్టులు, 508 గ్రూప్-2 పోస్టులను భర్తీ చేయనున్నారు.గ్రూప్-1 కేటగిరిలో డిప్యూటీ కలెక్టర్లు, డీఎస్పీ కేటగిరి 611, అసిస్టెంట కమీషనర్(ఎస్టీ), అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ పోస్టులతో సహా పలు ఉద్యోగాలను గ్రూప్-2 కేటగిరి కింద డిప్యూటీ తహసీల్దారు(గ్రేడ్-2) అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ 3, సబ్ రిజిస్ట్రార్ గ్రేడ్2తో పాటు మరి కొన్ని ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఎపీపీఎస్‌సీకి అనుమతి మంజూరు చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి,దీంతో ఈ పోస్టులను భర్తీ చేసేందుకు ఎపీపీఎస్‌సీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

## విదేశాలకు వెళ్లడానికి సిబిఐ కోర్టులో సిఎం పిటిషన్

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** యూకె వెళ్లేందుకు అనుమతిని కోరుతూ హైదారాబాద్ సిబిఐ కోర్టులో సిఎం వైఎస్ జగన్ పిటిషన్ దాఖలు చేసారు.సెప్టెంబరు2న లండన్‌లోని తన కుమార్తె వద్దకు వెళ్లేందుకు అనుమతిని ఇవ్వాలని సిఎం జగన్ తన న్యాయవాది ద్వారా సిబిఐ కోర్టును కోరారు. దేశం విడిచి వెళ్ళరాదన్న బెయిల్ షరతులు సడలించాలని పిటిషన్‌లో సిఎం జగన్ కోరారు. జగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటరు దాఖలు చేసేందుకు న్యాయస్థానాన్ని సిబిఐ గడువు కోరింది.వాదనలు విన్న తరువాత సిబిఐ కోర్టు జగన్ పిటిషన్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.

వైకాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి విదేశీ పర్యటనకు అనుమతి కోరుతూ సిబిఐ కోర్టులో పిటిషన్ వేసారు.వివిధ విశ్వవిద్యాలయాలతో ప్రభుత్వ ఒప్పందాల కోసం యూకే,యూఎస్, జర్మనీ, దుబాయ్, సింగపూర్ పర్యటకు అనుమతిని ఇవ్వాలని కోరారు. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేసేందుకు సిబిఐ గడువును కోరింది.దాంతో ఈ పిటిషన్ సీబీఐ కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది.

టెన్నిస్‌లో కాళహస్తి క్రీడాకారుల సత్తా
-'ఆట'లో

## విద్యకు ఆటంకం రానివ్వం





సోమవారం నగరిలో విద్యా దీవెన పథకం కింద నిధులు విడుదల చేస్తున్న సిఎం జగన్

### జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన వంటి పథకాలతో విద్యార్థులకు పూర్తి సాయం

### ప్రతి కుటుంబం నుంచి ఒకరు ఉన్నత విద్యావంతులు కావాలి: సిఎం జగన్

**పుత్తూరు, ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా పేదరికం విద్యకు ఆటంకం కాకూడదనే ఉద్దేశ్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలు సకాలంలో, సక్రమంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం నుంచి ఒకరు ఉన్నత విద్యావంతులవ్వాలనే లక్ష్యంలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. సోమవారం చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గంలోని నగరి పట్టణంలో జగనన్న విద్యా దీవెన పథకం కింద ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి 9,32, 235 మంది విద్యార్థులకు లబ్ది చేకూరేలా రూ. 688.44 కోట్లను బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి ముందు రూ. 5.40 కోట్లతో నగరిలో వంద పడకల ఆస్పత్రి ఆధునికీకరణ, రూ. 7.25 కోట్లతో పుత్తూరులోని నంది మంగళం వద్ద ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల శాశ్వత భవన నిర్మాణం, రూ. 1.89 కోట్లతో నగరి పోలీస్‌స్టేషన్ శాశ్వత భవన నిర్మాణ పనులకు సభా వేదిక వద్ద శంకుస్థాపనలు చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రతి మూడు నెలలకు ఒకసారి వంద శాతం ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను విద్యా దీవెన కింద అందిస్తున్నామని గత నాలుగేళ్లుగా 26, 98,728 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుస్తూ రూ. 11,317 కోట్లు ఇచ్చామని తెలిపారు.

అలాగే జగనన్న వసతి దీవెన కింద గత నాలుగేళ్లలో ఏడాదికి రెండు సార్లు రూ. 4,275 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. ఈ రెండు పథకాల ద్వారా మొత్తం రూ. 15,600 కోట్లు ఇచ్చామని తెలిపారు. విద్యా, వసతి దీవెన కింద సొమ్ము చెల్లిస్తున్నందున కాలేజీల్లో నాణ్యమైన విద్యా బోధన, భోజనం, వసతి సదుపాయాలు సక్రమంగా లేకపోతే విద్యార్థుల తల్లితండ్రులు కాలేజీల యాజ ≫2



## నడకమార్గంలో మరోచిరుత 'బందీ'!

### వారంరోజులు శ్రమించిన అటవీశాఖ

**తిరుమల,ఆగస్టు 28ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండకు చేరుకునే కాలినడకమార్గాల్లో భక్తులను భయపెట్టి, అదనుచూసి భక్తులపై దాడిచేసి చంపి భక్షిస్తున్న చిరుతపులులను పట్టివేయడానికి చేపట్టిన ఆపరేషన్ చిరుత కొనసాగుతోంది. అలిపిరి కాలినడక మార్గంలో 7వమైలు సమీపంలోని అటవీ ప్రాంతంలో సంచరిస్తున్న ఐదు చిరుతల్లో ఆదివారంరాత్రి ఒక చిరుతను బంధించారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన ట్రాఫ్ సిసి ≫2



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అభివాదం చేస్తున్న బిజెపి అధ్యక్షుడు నడ్డా, చంద్రబాబు తదితరులు

# శిఖరాగ్రాన ఎన్టీఆర్

≫ రాష్ట్ర అధ్యక్షురాలు పురంద్రేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే తెలియని వారు ఉండరన్నారు. మహిళాలకు ఆస్తిలో హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్దన్నారు.అన్ని తరాలకు ఆదర్శ హీరో అన్నారు. సినీ,రాజకీయరంగాల్లో ఆయన తనదైన ముద్రవేసారన్నారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్టీఆర్ కుమార్తె ,మాజీ కేంద్రమంత్రి.దగ్గుపాటి పురంద్రేశ్వరి,బిజెపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, టిడిపి ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, నందమూరి బాలకృష్ణతో పాటు ఆయన కుమార్తె నారా బ్రహ్మణి,ఎన్టీఆర్కుమార్తె పెద్ద కుమార్తె గారపాటి లోకేశ్వరి,చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి,ఎన్టీఆర్ కుమారులు నందమూరి మోహన్కృష్ణ,నందమూరి రామకృష్ణ మనవలు,మనవరాళ్ళు, వైకాంగ్రెస్ తిరుబాటు ఎంపీ కె.రామకృష్ణరాజు,బిజెపి ఏంపీ సీఎం రమేష్.టిడిపి ఎంపీలు గల్లా జయదేవ్, కేశినేని శ్రీనివాస్(నాని), కింజరపు రామ్మోహన్ నాయుడు,కనకమేడల రవీంద్రకుమార్,మాజీ ఎంపీ సుజనా చౌదరి, కంభంపాటి రామ్మోహనరావు,అశ్వినిదత్,బిజెపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ మనవడు, చలనచిత్ర కథానాయకుడు నందమూరి తారక రామారావు(జూనియర్ ఎన్టీఆర్)కు ఆహ్వానం ఉన్నా,కారణాంతరాల వలన ఆయన హజరు కాలేదు,ఆయన అన్న మరో తెలుగు హీరో నందమూరి కల్యాణ్రామ్ ఈ కార్యక్రమానికి హజరు కాలేదు,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,ఎన్టీఆర్ మనవడు నారాలోకేష్ తమ తాతగారి పేరిట రూ.100 నాణం విడుదల కావడం గర్వకారణంగా ఉందని ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ రూ.100 నాణం ఆవిష్కరణ సందర్భంగా రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రానికి వచ్చిన ఎన్టీఆర్ బంధువులందరితో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆప్యాయంగా పలకరించారు. నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి వెంకటేశ్వరరావులు ఆమెతో ప్రత్యేకంగా తమను పరిచయం చేసుకుంటూ మాట్లాడారు, చంద్రబాబు మనవడు దేవాన్ష్తో సహా ఎన్టీఆర్ కుటుంబానికి చెందిన చిన్నపిల్లలతో ద్రౌపది ముర్మ్మా సరదాగా గడిపారు.మొత్తమ్మీద ఎన్టీఆర్ రూ.100ల నాణేం విడుదల కార్యక్రమం ఉత్స హంగా సాగింది.

**ఎన్టీఆర్కు భారతరత్న ఇవ్వాలి: చంద్రబాబు**

నందమూరి తారకరావు పేరిట రూ.100 నాణాన్ని ఆవిష్కరిచడం ఒక చారిత్రత్మక ఘట్టమని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఎన్టీఆర్ పేరిట రూ.100 నాణాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరణ కార్యక్రమంపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏన్టీఆర్ కారణజన్ముడన్నారు.పేదల పక్షాన నిలిచిన ఆయనకు భారత రత్న ఇచ్చి గౌరవించాలని ఆయన కోరారు.భవిష్యత్తులో ఇందు కోసం కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేసారు.



ఎన్టీఆర్ నాణెం ఆవిష్కరణ కార్యక్రమంలో బిజెపి అగ్రనేత జెపి నడ్డాతో ముచ్చటిస్తున్న చంద్రబాబు

## బిజెపి చీఫ్ జెపి నడ్డాతో చంద్రబాబు భేటీ

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ తాజా రాజకీయ పరిణామాల భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుల నడుమ ఆసక్తికర చర్చ జరిగింది.సోమవారం తెలుగుదేశం వ్యవ స్థాపకుడు దివంగత ఎన్టీఆర్ రూ.100ల నాణాన్ని ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ఆహ్వానితులుగా హజరైన జెపీ నడ్డాకు చంద్ర బాబు, ఆయన తోడల్లుడు ఉమ్మడి ఏపీ మాజీ మంత్రి దగ్గుపాటి వెంకటేశ్వరరావులు ఇరువైపుల ఒకే వరుసలో కూర్చున్నారు.చంద్రబాబు పక్కగా వైకాంగ్రెస్పార్టీ తిరుగుబాటు ఎంపీ కనుమూరి రామకృష్ణంరాజు,రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రలు కూర్చుకున్నారు.ఈ క్రమంలో జెపీ నడ్డా, చంద్రబాబుల నడుమ దాదాపు 10 నిమి షాలుపైగా మాటామంతి కొనసాగింది,వారి సంభా షణ మొదట ఉభయకుశలోపరిగా సాగినప్పటికి, తరువాత రాష్ట్రం రాజకీయ పరిణామాలపై కీలకం సాగినట్లు సమాచారం. ఎపిలో జగన్ పాలనా వైఫల్యాలను జెపీ నడ్డాకు చంద్రబాబు వివరించి నట్లు సమాచారం. ఓటర్ల తొలిగింపు అక్రమాలను చంద్రబాబు నడ్డా దృష్టికి చంద్రబాబు తీసుకుని వచ్చినట్లు సమాచారం.ఇదే కార్యక్రమంలో మరో పర్యాయం బిజెపి రాష్ట్ర నేత దగ్గపాటి పురందేశ్వరి, సిఎం రమేష్, ఇతర నాయకుల నడుమ చంద్రబాబు. జెపి నడ్డా నడుమ రాష్ట్ర రాజకీయాలపైన చర్చ జరిగింది.రాష్ట్రంలో టీడీపీ, బిజెపి పొత్తు అంశాలపై ప్రస్తావన వచ్చిందంటు న్నారు. సీఎం జగన్ను వచ్చే ఎన్నికల్లో ఎదుర్కొ నేందుకు విపక్షాల పొత్తు అవశ్యకత గురించి చంద్ర బాబు నడ్డాతో ప్రస్తావించారంటున్నారు. పొత్తు అంశంపై జెపీ నడ్డా స్పష్టతను ఇవ్వకున్నా, చంద్రబాబు ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పినట్లు సమాచారం.వచ్చే ఎన్నికల్లో టీడీపీతో కలిసి బిజెపి కలిసి పోటీ అంశానికి సంబంధించి రాజకీయంగా పలు ఊహాగానాలు వస్తున్నాయి. నేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు నందమూరి పురంద్రేశ్వరి సమక్షంలోనే ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డాతో చంద్రబాబు మాట్లాడటం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

# చంద్రబాబుదే పైచేయి

≫యాతో మాట్లాడుతూ ఆధార్ కార్డుకు ఓటర్ కార్డు లింక్ చేస్తున్నారనేదే చంద్రబాబు బాధ అని ఆరోపించారు.ఒక వ్యక్తికి ఒక దగ్గరే ఓటు ఉండాలన్నదే తమ లక్ష్యమన్నారు. ఓటు విషయంలో పారదర్శకంగా ఉండాలనేదే వైకాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు.చం ద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు తమ ఓట్లను ఎలా తొలిగించారో, అలాగే మోసపూరిత ఓట్లును ఎలా ఎన్రోల్ చేసారో కేంద్ర ఎన్నికల సంఘానికి చెప్పామన్నారు.2015 నుండి చంద్రబాబు దొంగ ఓట్లును చేర్చారన్నారు. ఇసి రూల్స్ను తుంగలో తొక్కారన్నారు.ఇంటి నెంబర్లు.పేర్లును టిడిపి హయంలో ఎలా మేనేజ్ చేసారో చెప్పామన్నారు. సేవా మిత్ర, మైటిడిపి యాప్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ఈసీకి ఇచ్చామనా న్నరు.ఓటర్ ప్రొఫైలింగ్కు పాల్పడ్డార న్నారు. ఇది నేరపూరిత చర్య అన్నారు.టిడిపి అభ్యంతరకర సమాచారాన్ని సేకరిస్తోందన్నారు. ఓటరు నుంచి పొలిటికల్ ప్రిఫరెన్స్,పార్టీ ఛాయిస్ అడుగుతున్నారన్నారు. ఇది ఎందుకో చెప్పాల న్నారు. ఎవరైనా ఓటర్ క్యాస్ట్ గురించి అడుగుతారా?అని ప్రశ్నించారు.ఈ విషయాలన్నిం టిని ఇసి దృష్టికి తీసుకు వెళ్లామన్నారు.ఈ విషయాలను టిడిపి అనుకూల మాధ్యమాలు తెలుసుకోవాలన్నారు.చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు భారీ స్థాయిలో ఓట్ల అవతవకలకు పాల్పడి దొంగ ఓట్లతో అధికారాన్ని చేజిక్కించు కునేందుకు కుట్ర చేసారు.

ఇప్పుడు మేము అవకతవకలకు పాల్పడుతున్నా మని ఆయన అంటుంటే దొంగే దొంగ అన్న చందాన ఉందన్నారు. ఎలక్షన్ కమిషన్ చేసిన ఫిర్యాదులో 2014 నుంచి నమోదైన దొంగ ఓట్లుపై విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు. 2014-19 వరక బాబు పెద్ద ఎత్తున దొంగ ఓట్లు చేర్పించారని, ఆ లెక్క సంగతి తేల్చాలని డిమాండ్ చేస్తూనే దొంగ ఓట్ల ఏరివేత బాధ్యత పూర్తిగా ఇసిదేనన్నారు.

వెంటనే ఓటరు కార్డులను ఆధార్కార్డుతో లింక్ చేయాలన్నారు. ఒకరికి ఒక్క ఓటు మాత్రమే ఉండాలన్నారు.రాబోయే ఎన్నికలు స్వేచ్ఛగా ,పారదర్శకతో జరిపించాలని ఇసిని కోరినట్లు స్పష్టం చేసారు.ఈ దఫా అత్యంత పారదర్శకతతో ఓట్లు నమోదు జరిగిందని 2019లో 3,98, 34776 ఓట్లు ఉంటే ఇప్పుడు 3,97,96,678 ఓట్లు ఉన్నాయన్నారు.ఏపీలో ఎక్కడా దొంగ ఓట్ల నమోదు జరగలేదన్నారు.నిజమైన ఓట్లు ఉండాలన్నదే తమ ఉద్దేశమన్నారు.

## ఎన్టీఆర్కు భారత ప్రభుత్వం ఇచ్చిన గౌరవమిది
### న్యూఢిల్లీ పర్యటనలో చంద్రబాబు వ్యాఖ్య

**అమరావతి, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీరామారావు శతజయంతిని పురస్కరించుకుని ఆయన స్మారకార్థం భారత ప్రభుత్వం ఎన్టీఆర్ పేరున రూ.100 నాణెం ముద్రించటం అభినందించదగ్గ విషయమని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఇది ఎన్టీఆర్కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవం అని పేర్కొన్నారు. భారత రాష్ట్రపతి చేతుల మీదుగా నాణెం విడుదల కావటం సంతోషకరమని అన్నారు. సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ తెలుగువారికే కాకుండా భారతదేశానికి ఎనలేని సేవలందించిన వ్యక్తి అని కొనియాడారు. దేశ రాజకీయాల్లో కూడ ఒక దశ, దిశ నిర్దేశించిన వ్యక్తి అన్నారు. ఆ రోజు ఒక ప్రాంతీయపార్టీగా ఉన్నప్పటికీ కూడ జాతీయ భావాలతో దేశ అభివృద్ధి కోసం ఎనలేని కృషిచేశారన్నారు.

అలాంటి ఎన్టీఆర్పేరుతో ఇవాళ ఆయన స్మారకార్థం రూ.100 నాణెం తీసుకురావటం సంతోషదాయకమని, దీనికి భారతదేశ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని అన్నారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా, ఆయకు కుటుంబ సభ్యుడిగా భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ, అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. కానీ తెలుగువారందరి చిరకాల వాంఛ, ఎన్టీఆర్ అభిమానులు కూడ ఆయనకు భారత రత్న ఇవ్వాలని దీని కోసం ఎప్పటికపుడు కృషిచేస్తామన్నారు.

ఇది తెలుగు జాతికే కాకుండా ఎన్టీఆర్ను గౌరవించటం భారతదేశాన్ని గౌరవించటమే నని అన్నారు. ఒకదేశం కోసం పనిచేసిన వ్యక్తిని గౌరవించటం మన సంప్రదాయమని, అలాంటి కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన కేంద్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని అన్నారు.

# మరో చిరుత 'బందీ'!

≫ కెమెరాలద్వారా చిరుత కదలికలను గమనిస్తూ బోన్లు ఉంచారు. వారంరోజులుగా ఓ చిరుత బోను వరకు రావడం, తిరిగి వెనుదిరగడం జరుగుతోంది. బోనులో చిక్కాల్సిన చిరుత తప్పించుకుంటుం డటంతో అటవీ అధికారులు మరింతగా గట్టి చర్యలు తీసుకున్నారు. ట్రాఫ్ కెమెరాల ద్వారా ఒక చిరుత 7వమైలు నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు సంచరిస్తుండటంతో 7వమైలు వద్ద బోనును అన్ని విధాలుగా అమర్చారు. ఈ బోనులోకి రాకుండా తప్పించుకుంటున్న చిరుతను ఎట్టకేలకు ఆదివారం రాత్రి బంధించారు. దీంతో ఇప్పటివరకు నడకమార్గంలో 4చిరుతలను బంధించి ఎస్వీ జూకు తరలించారు. ఈ చిరుత పట్టుబడటంతో నడకదారిలో భక్తులు ప్రశాంతంగా, పూర్తి భద్రత నడుమ తిరుమలకు రావచ్చని అటవీశాఖ అధికారులు సూచించారు. చిరుత పట్టుబడిన ప్రాంతాన్ని సిపిఎఫ్ నాగేశ్వరరావు, టిటిడి డిఎఫ్ఒ శ్రీనివాసులు సందర్శించారు.

# ఇక చూపు.. సూర్యుడివెపు

≫వచ్చింది. చంద్రయాన్-3 ప్రయాణం జరుగుతుండగానే పిఎస్ఎల్వి సి-56 రాకెట్ను ప్రయోగించారు. మళ్లీ ఆ వెంటనే పిఎస్ఎల్వి సి-57ను ప్రయోగిస్తున్నారు. సూర్యుడిపై పరిశోధనల కోసం ఉపగ్రహాన్ని ప్రయోగించడం ఇస్రోకి ఇది తొలిసారి. ఇక్కడి నుంచి ప్రయోగించే ఆదిత్య ఎల్1 భూమి నుంచి 1.5 మిలియన్ కిలోమీటర్ల దూరంలో లాగ్రాంజ్ పాయింట్1 (ఎల్1) చుట్టూ ఒక హాలో కక్ష్యలో ఉండి సూర్య పరిశోధనలు చేయాల్సి ఉంది. ఎల్1 పాయింట్ చుట్టూ ఉన్న ఆదిత్య ఎల్1 సూర్యుడిని నిరంతరం పరిశోధిస్తుందని ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. ఆ ప్రాంతమైతే ఉపగ్రహం క్షేమంగా ఉంటుందని, గ్రహణాల వంటివి అడ్డుగా రావని నమ్ముతున్నారు. సౌర కార్యక్రమాలు, అంతరిక్ష వాతావరణంపై సూర్య కిరణాల ప్రభావం వంటివి గమనించడం ద్వారా అంతరిక్ష పరిశోధకులకు ఆదిత్య ఎల్1 ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. చంద్రయాన్-3 లాగానే ఆదిత్య ఎల్1 ప్రయోగం కూడా విజయవంతం కావాలని, సుదీర్ఘ దూరం అంతరిక్షంలో ఈ ఉపగ్రహం ప్రయాణించి శాస్త్రవేత్తలు నిర్దేశించిన కక్ష్యకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యకు ఆటంకం రానివ్వం

≫మాన్యాలను ప్రశ్నించాలని సూచించారు. ఈ ఫీజులు కాకుండా ఇతర ఫీజులు ఏమైనా వసూలు చేస్తే జగనన్నకు చెబుదాం అంటూ 1902 నెంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు. ఆ ఫిర్యాదుపై ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అమ్మఒడి, నాడు -నేడు, విదా ్యకానుక కింద ఉచితంగా యూనిఫారం, నోటు పుస్తకాలు, బూట్లు ఇవ్వడం, ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన, ఇంగ్లీష్-తెలుగు ద్విభాషల్లో పాఠ్య పుస్తకాల ముద్రణ, సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ వంటి విధానాల ద్వారా విద్యా రంగంలో వైసిపి ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. మూడో తరగతి నుంచే టోఫెల్ ఓరియంటేషన్ బోధనను వచ్చే ఏడాది నుంచి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఆరో తరగతి నుంచి ప్రతి క్లాస్ రూమ్ను డిజిటలైజ్ చేసి, డిజిటల్ విద్యాబోధన చేస్తామన్నారు. రాష్ట్రంలో 63,000 వేల క్లాస్ రూమ్లకు సంబంధించి ఇప్పటికే 31 వేల క్లాస్ రూమ్లలో ఆ మేరకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్పి)ల ఏర్పాటు పూర్తయిందని, డిసెంబరు నాటికి మిగిలిన క్లాస్ రూమ్లను కూడా డిజిటలైజ్ చేస్తామని తెలిపారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్లు అందిస్తున్నామన్నారు. వివాహానికి ముందే ప్రతి ఒక్కరు పదో తరగతి పాసై వుండాలనే నిబంధన తీసుకువస్తూ వైఎస్సా ఆర్ కల్యాణమస్తు, షాదీ తోఫా పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మొదటిసారిగా ప్రపంచంతో పోటీ పడుతూ విదేశాల్లో టాప్ -50 కాలేజీల్లో, 21 ఫ్యాకల్టీల్లో దాదాపుగా 350 కాలేజీల్లో సీటు తెచ్చుకుంటే ఉన్నత విద్యకు అయ్యే ఖర్చు రూ. 1.25 కోట్ల వరకూ విద్యార్థులకు ఫీజు చెల్లించే ప్రభుత్వం దేశంలో మరే రాష్ట్రంలో లేనూ లేదని తెలిపారు.

**చంద్రబాబుకు ఒక్క మంచి ఆలోచనైనా వుందా!**

ఇప్పటికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడుకు పేదలకు మంచి చేసే ఒక్క ఆలోచనైనా వుందా అని ప్రశ్నించారు. గత పాలనకు, ప్రస్తుత నాలుగేళ్ల పాలనకు తేడాను ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు ఆకర్షణీయమైన మ్యానిఫెస్టో ప్రకటించి ఎన్నికలనంతరం దానిని చెత్తబుట్టలో పారేస్తారని, ఆఖరికి వారి వెబ్సైట్ల నుంచి కూడా తొలగిస్తారని తెలిపారు. అధికారం కోసం ఏ గడ్డి అయినా తినడానికి వెనకాడరని విమర్శించారు. పిల్లనిచ్చిన మామ ఎన్టీరామారావును వెన్నుపోటు పొడిచి అతని నుంచి అధికారాన్ని, తెలుగుదేశం పార్టీని లాక్కుని దివంగత ఎన్టీఆర్ పేరిట కాయిన్ విడుదల కార్యక్రమానికి సిగ్గు లేకుండా ఢిల్లీ వెళ్లారని ఎద్దేవా చేశారు. అతనికి సొంత బలం మీద కాని, సొంత కొడుకు మీద గాని నమ్మకం లేదని అందువల్లే దత్తపుత్రుడిని ప్యాకేజీ ఇచ్చి అద్దెకు తెచ్చుకున్నారని తెలిపారు. చిత్తూరు జిల్లాలోని పుంగనూరులో కొన్ని రోజుల క్రితం అనుమతి లేని మార్గంలో ర్యాలీ వద్దని అన్న పాపానికి కార్లలో తుపాకులు పెట్టుకుని పోలీసులపై రాళ్లు రువ్వారన్నారు. ఒక పోలీస్ కానిస్టేబుల్ కన్ను పోగొట్టుకోగా, 45 మంది గాయపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ పోలీసులు ఫైరింగ్ చేసి ఎవరైనా చనిపోతే శవ రాజకీయాలు చేయాలనే దురుద్దేశ్యంతోనే చంద్రబాబు అల్లర్లకు దిగారని ఆరోపించారు. రైతు, డ్వాక్రా సంఘాల రుణ మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వారిని నిలువున్నా ముంచారన్నారు. నిరుద్యోగ భృతి రూ. 2000 ఇస్తామని నమ్మబలికారని, అతని పాలనలో ఎంత మందికి నిరుద్యోగులకు భృతి ఇచ్చారో ప్రకటించాలన్నారు. దోచుకో, పంచుకో, తినుకో అనే సూత్రం ఆధారంగా చంద్రబాబునాయుడు పరిపాలన జరిగిందని, జన్మభూమి కమిటీలే అందుకు ప్రబల నిదర్శనమని పేర్కొన్నారు. చంద్రబాబు ఓడి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత అదే రాష్ట్రం, అదే బడ్జెట్, ఇంకా అప్పులున్నా సరే ప్రజలకు బటన్ నొక్కుతూ సంక్షేమ, అభివృద్ధి పాలనను అందిస్తున్నామని ప్రజలు తేడా గమనించాలని కోరారు. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా మాట్లాడుతూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు జగనన్న అందిస్తున్నారని తెలిపారు. వేలకోట్లు దోచుకున్న చంద్రబాబు ఫీజు రీఎంబర్స్ మెంట్ పథకానికి రూ. 1000 కోట్లు బకాయిలు పెడితే, జగనన్న అధికారంలో వచ్చిన తర్వాత ఆ సొమ్మును విడుదల చేశారని తెలిపారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ప్రతిపక్షానికి రాష్ట్రంలో భవిష్యత్ లేకుండా పోతుందని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, గనులు, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, రాజంపేట, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డెప్ప, మిథున్రెడ్డి, ఈడిగ కార్పొరేషన్ ఛైర్మన్ కె.జె.శాంతి, కలెక్టర్ షన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**29-8-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి మఖ
త్రయోదశి మ.12-31; శ్రవణం రా.11-20
శేష వర్జ్యం 06-08
తిరిగి వర్జ్యం తె.03-03 ల 4-32
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. సహనంతో వ్యవహరించండి.

**వృషభం:** ముఖ్యమైన పనులు పూర్తి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు బాగుంటుంది.

**కర్కాటకం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. ఉద్యోగులకు శుభ యోగం.

**సింహం:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**కన్య:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం. సంయమనం పాటించండి.

**తుల:** ఆర్థిక లాభాలుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు యథాతథం.

**మకరం:** రుణాలు తీరుస్తారు. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. గృహ లాభం.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:28/08/23

DAY - SINGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 494375
2nd Prize Rs.7000/- 27175
3rd Prize Rs.3500/-
04684 08810 24043 54552 57573
61511 66716 80996 92949 94590
4th Prize Rs.200/-
0768 0901 1927 5607 6020 7297 7783
8284 9297 9653
5th Prize Rs.100/-
2268 2486 3675 4470 5512 6534 7045
7401 8901 9157
6th Prize Rs.50/-
0091 1673 2663 4067 5421 7470 8729
0114 1700 2729 4084 5482 7482 8792
0190 1765 2796 4160 5505 7606 8859
0247 1875 2818 4199 5521 7751 8866
0254 1934 2897 4290 5614 7850 9207
0294 2064 3117 4313 5665 7884 9374
0442 2107 3215 4551 5713 8013 9388
0709 2259 3254 4669 6226 8224 9624
1108 2273 3391 4698 6500 8285 9655
1199 2292 3476 4812 6532 8446 9997
1268 2365 3494 5127 6755 8475
1326 2392 3758 5139 6808 8496
1465 2394 3943 5238 6815 8681
1485 2493 3946 5260 7124 8689
1644 2639 3983 5273 7335 8700

DAY - KUIL SERIES Dr No:202
1st Prize Rs.100000/- 936628
2nd Prize Rs.7000/- 04187
3rd Prize Rs.3500/-
04139 05825 29349 33661 58131
73135 79935 86907 92755 98166
4th Prize Rs.200/-
0240 0329 2693 2799 3353 4776 5317
6067 6145 6949
5th Prize Rs.100/-
0404 1980 2391 2414 5384 5921 7122
8634 9437 9853
6th Prize Rs.50/-
0188 2048 3780 5609 6825 7852 9358
0286 2169 3809 5754 7042 7877 9373
0391 2192 4069 5774 7129 7902 9469
0538 2195 4496 5888 7167 8039 9515
0601 2349 4531 6003 7263 8111 9658
0664 2437 4706 6072 7350 8189 9704
0888 2607 4749 6163 7404 8239 9804
0889 2661 4901 6178 7413 8391 9840
0930 2828 4913 6179 7460 8472 9846
1123 2936 5140 6258 7499 8536 9869
1252 3149 5177 6663 7529 8583
1289 3362 5267 6700 7642 8801
1752 3462 5538 6736 7710 9180
1959 3596 5553 6744 7744 9201
2046 3653 5585 6820 7763 9353

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:28/08/23

DAY - ROSA SERIES Dr No:202
1st Prize Rs.100000/- 225400
2nd Prize Rs.7000/- 18792
3rd Prize Rs.3500/-
12310 38695 46571 50996 52016
60772 61560 65290 79432 85963
4th Prize Rs.200/-
0438 1884 3049 3314 4439 4735 6826
7921 8137 8947
5th Prize Rs.100/-
0380 1705 2377 2381 3097 4115 4624
5762 6984 9313
6th Prize Rs.50/-
0042 1026 2960 4038 6055 7328 9036
0213 1038 2977 4169 6487 7335 9209
0222 1268 3001 4174 6493 7380 9242
0249 1273 3150 4337 6519 7632 9301
0317 1285 3204 4432 6550 7882 9340
0320 1334 3213 4567 6640 7891 9472
0366 1598 3386 4680 6923 7970 9545
0373 1671 3410 4931 6938 8196 9595
0414 1939 3419 5072 7141 8308 9798
0448 2041 3565 5241 7172 8652 9819
0492 2228 3616 5280 7183 8768
0677 2619 3641 5379 7267 8790
0716 2743 3740 5669 7303 8808
0845 2748 3744 5823 7316 8930
1017 2891 3981 5949 7321 9034

DAY - DEAR SERIES Dr No:202
1st Prize Rs.100000/- 617237
2nd Prize Rs.7000/- 46013
3rd Prize Rs.3500/-
26387 39095 44703 46089 57437
61188 66422 91026 92379 92635
4th Prize Rs.200/-
0253 0412 1031 2495 3538 3833 5070
5531 7216 8132
5th Prize Rs.100/-
0753 1014 3253 3358 5496 7062 7134
9220 9488 9766
6th Prize Rs.50/-
0023 1849 2801 4029 5678 7102 8825
0200 1959 2804 4046 5769 7500 8856
0260 1997 2828 4433 5862 7692 8976
0306 2083 2907 4478 5958 7808 9005
0353 2253 3037 4570 6060 7931 9231
0354 2257 3098 4618 6100 7945 9296
0653 2272 3123 4644 6215 7946 9324
0754 2362 3194 4736 6426 8047 9425
0844 2430 3201 4770 6477 8062 9581
1168 2469 3325 4864 6496 8134 9625
1172 2479 3336 5026 6517 8300
1199 2515 3398 5118 6588 8433
1598 2604 3441 5379 6626 8450
1630 2655 3532 5393 6657 8478
1776 2773 3756 5571 6668 8559

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:28/08/23

DAY - THANGAM SERIES Dr No:202
1st Prize Rs.100000/- 728103
2nd Prize Rs.7000/- 28559
3rd Prize Rs.3500/-
01372 36795 37537 43490 50581
56187 65614 76551 81528 91730
4th Prize Rs.200/-
1248 2705 4996 5181 6050 6600 7158
8357 8881 9676
5th Prize Rs.100/-
0266 0758 4449 4458 5925 6175 7280
7299 7775 8222
6th Prize Rs.50/-
0014 1452 3392 4600 6388 7940 9562
0032 1619 3566 4612 6410 8344 9698
0106 1928 3755 4670 6489 8437 9703
0130 1960 3808 4946 6745 8480 9752
0174 1976 3857 5040 6987 8609 9805
0423 2070 3962 5059 7075 8636 9832
0631 2092 4061 5118 7085 8714 9869
0663 2165 4118 5156 7127 8757 9897
0733 2379 4259 5369 7148 8804 9945
0840 2788 4299 5387 7163 8948 9969
0892 2823 4305 5397 7273 9123
0960 2827 4418 5619 7308 9172
1169 2868 4438 5727 7579 9327
1215 3010 4477 5902 7899 9344
1449 3269 4511 6169 7939 9451

DAY - VAIRAM SERIES Dr No:61
1st Prize Rs.50000/- 859574
2nd Prize Rs.7000/- 72764
3rd Prize Rs.3500/-
05152 08594 19072 19358 22060
32995 61123 77056 80949 91455
4th Prize Rs.200/-
4204 4437 4763 4805 5362 5849 6585
6689 9696 9877
5th Prize Rs.100/-
0615 1144 2138 3098 3185 3323 5182
6473 7299 9780
6th Prize Rs.50/-
0039 1430 2420 3667 5339 7055 9174
0112 1439 2551 3751 5438 7138 9197
0248 1474 2568 3793 5570 7489 9235
0249 1506 2597 3794 5802 7732 9382
0299 1591 2615 3893 5822 7734 9392
0364 1683 2841 4040 5832 7750 9561
0429 1754 2992 4087 5854 7771 9564
0553 1850 3142 4228 5939 7953 9643
0633 1864 3182 4300 6066 8006 9694
0933 1872 3239 4336 6070 8054 9844
1020 1885 3375 4444 6211 8199
1247 2105 3417 4540 6333 8325
1330 2218 3465 4628 6430 8451
1337 2230 3600 4773 6736 8474
1346 2264 3634 4838 6900 8726

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:28/08/23

DAY - NALLANERAM SERIES Dr No:202
1st Prize Rs.50000/- 642147
2nd Prize Rs.7000/- 20780
3rd Prize Rs.3500/-
00753 12327 13755 15090 23912
26338 43348 49517 68306 80084
4th Prize Rs.200/-
0020 0034 3463 4241 4373 5596 5865
7033 7776 8858
5th Prize Rs.100/-
1243 4034 4314 4507 4908 5317 5481
6768 7012 9605
6th Prize Rs.50/-
0003 2342 3339 4602 6683 8041 9794
0173 2450 3402 4957 6724 8379 9822
0276 2528 3423 5175 6790 8643 9824
0294 2535 3429 5736 6841 8925 9830
0323 2712 3514 5755 6912 9045 9872
0616 2824 3579 5795 6930 9056 9880
0651 2828 3752 5893 6989 9082 9937
0677 2866 3834 6038 7154 9297 9952
0743 2882 4123 6084 7408 9302 9957
0787 2941 4216 6111 7453 9327 9958
1374 3022 4226 6136 7609 9522
1515 3122 4367 6369 7615 9539
1605 3174 4458 6383 7664 9612
1950 3236 4466 6422 7877 9665
2048 3338 4513 6649 7882 9731

DAY - MANI SERIES Dr No:61
1st Prize Rs.50000/- 583925
2nd Prize Rs.7000/- 53928
3rd Prize Rs.3500/-
13273 20566 42816 66717 68067
74296 85024 87080 88157 93779
4th Prize Rs.200/-
0484 1104 1105 1849 3225 7162 7772
8126 9141 9359
5th Prize Rs.100/-
0251 0503 2226 3471 4798 7084 7383
7741 7936 8123
6th Prize Rs.50/-
0110 0657 2049 3744 5367 7303 9157
0113 0675 2326 3874 5476 7320 9380
0157 0830 2458 4169 5666 7346 9443
0171 0841 2460 4404 5845 7350 9543
0249 0852 2703 4557 5906 7757 9580
0266 0984 2983 4660 6615 8000 9596
0295 1246 3145 4747 6711 8102 9601
0305 1293 3147 4808 6785 8310 9606
0318 1303 3212 4932 6787 8401 9833
0385 1453 3222 5000 6808 8565 9983
0452 1651 3283 5048 7003 8659
0470 1731 3525 5095 7081 8687
0504 1851 3582 5135 7111 8691
0505 1907 3704 5147 7226 8911
0599 2023 3732 5225 7279 9128

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:28/08/23

DAY - KUMARAN SERIES Dr No:202
1st Prize Rs.50000/- 136842
2nd Prize Rs.7000/- 27218
3rd Prize Rs.3500/-
03622 25555 55545 59305 59379
61702 68404 78706 79574 81218
4th Prize Rs.200/-
1106 1545 1889 2029 2388 2501 5571
5956 6125 9135
5th Prize Rs.100/-
0247 2285 2400 2612 3605 3974 4224
7935 8064 8333
6th Prize Rs.50/-
0142 2288 3252 4612 6386 7750 9226
0237 2300 3387 4857 6502 8083 9360
0342 2340 3429 5021 6532 8090 9398
0538 2377 3489 5188 6652 8172 9440
0565 2497 3620 5276 6832 8173 9594
0742 2561 3751 5389 6937 8240 9756
1082 2687 3829 5729 6945 8261 9784
1289 2820 3856 5864 7093 8514 9829
1311 2939 3899 6002 7247 8614 9892
1539 2967 3914 6170 7270 8623 9897
1852 2974 3944 6236 7290 8667
1888 3010 4043 6237 7339 8687
1915 3057 4072 6249 7346 8874
2129 3071 4420 6285 7514 9119
2201 3235 4454 6332 7663 9183

DAY - VISHNU SERIES Dr No:202
1st Prize Rs.50000/- 763341
2nd Prize Rs.7000/- 78134
3rd Prize Rs.3500/-
02667 19217 45105 49201 63439
65742 68467 69788 86119 91755
4th Prize Rs.200/-
1276 1425 1532 2962 2984 3588 5301
7655 7679 8540
5th Prize Rs.100/-
2020 2285 3070 4294 4803 5061 5546
6234 6373 8634
6th Prize Rs.50/-
0082 1322 2448 3723 5796 6833 8641
0097 1371 2573 3746 5934 7237 8656
0178 1548 2623 3966 5980 7342 9134
0215 1554 2630 4009 6015 7364 9172
0236 1727 2759 4547 6019 7452 9221
0440 1782 2761 4817 6051 7597 9276
0466 1947 3290 5166 6069 7607 9430
0529 1964 3309 5249 6143 7678 9556
0596 1980 3398 5299 6211 7791 9599
0667 2065 3430 5333 6281 7792 9922
0875 2077 3441 5367 6354 8112
0884 2095 3519 5526 6445 8119
1054 2119 3605 5572 6509 8258
1251 2181 3620 5657 6604 8292
1282 2369 3721 5752 6772 8546

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:28/08/23

DAY - SWARNALAXMI SERIES Dr No:202
1st Prize Rs.50000/- 638327
2nd Prize Rs.7000/- 62500
3rd Prize Rs.3500/-
16339 27411 38849 49514 51319
62912 73134 73743 84415 95326
4th Prize Rs.200/-
0744 4293 5027 5090 6127 6401 8028
8473 8587 8831
5th Prize Rs.100/-
0633 1846 1911 2898 3737 6286 7288
7781 9424 9909
6th Prize Rs.50/-
0047 1277 2517 3693 5758 6964 8681
0105 1517 2535 3903 5768 7017 9014
0167 1532 2578 3938 5934 7029 9200
0281 1548 2660 3996 5943 7071 9213
0283 1659 2678 3997 6109 7322 9326
0293 1711 2719 4042 6305 7557 9489
0376 1795 2766 4254 6318 7679 9504
0402 1979 2915 4469 6426 7734 9563
0509 1983 2940 4670 6493 7743 9568
0532 2021 2949 4737 6525 8158 9888
0547 2074 3097 4784 6558 8208
0754 2132 3347 4978 6614 8244
1058 2138 3455 5029 6634 8259
1069 2187 3608 5330 6723 8391
1083 2395 3671 5662 6788 8458

DAY - LION SERIES Dr No:61
1st Prize Rs.50000/- 494886
2nd Prize Rs.7000/- 59484
3rd Prize Rs.3500/-
15154 15315 15716 26126 37123
48433 59813 61974 72839 83300
4th Prize Rs.200/-
0240 0773 1633 4436 5956 6695 6740
8046 8108 9975
5th Prize Rs.100/-
1073 1644 3469 3546 3595 4152 4157
6306 6625 9427
6th Prize Rs.50/-
0020 1547 3841 5430 6519 7987 9221
0057 1765 4321 5438 6560 8028 9362
0093 1794 4331 5541 6652 8084 9522
0220 1897 4377 5544 6761 8122 9537
0716 2284 4392 5637 7005 8221 9587
0763 2413 4647 5767 7022 8240 9620
0899 2491 4705 6056 7057 8337 9665
1269 2536 4740 6165 7346 8346 9715
1278 2780 4764 6221 7433 8633 9751
1289 2820 4776 6238 7634 8643 9894
1304 2897 4901 6287 7760 8677
1378 3317 5038 6290 7784 8922
1437 3459 5129 6298 7847 8924
1451 3525 5270 6335 7921 9024
1464 3687 5320 6436 7963 9065

# శివభక్తుల వెల్లువ.. వందల సంఖ్యలో అభిషేకాలు

## ● వివిపిలతో కిటకిట ●రాహు కేతుదోష నివారణ పూజలకు గంటలకొద్ది నిరీక్షణ



రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న తిరుపతి జిల్లా కలెక్టర్ దంపతులు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం ఇసుకేస్తే రాలనంత రద్దీచోటు చేసుకుంది. మహిమాన్వితమైన రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. ఓ వైపు సామాన్యభక్తులు శివయ్య దర్శనం, రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకొనుటకు తహ తహ లాడగా వివిపిలు లెక్కలేనంత మంది వచ్చారు. అయితే ఆలయ ప్రోటోకాల్‌మేరకు ఎవ్వరికి ఇబ్బంది లేకుండా ఎఇఓ సతీష్‌మాలిక్, పిఆర్ఓ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. వచ్చిన వివిపిలకుచైర్మెన్ అంజూరు శ్రీనివాసులు భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనాలకు ఏర్పాట్లు చేసారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడింది. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు వందలాది మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 4 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే స్వామి అమ్మవార్ల పూజలకు విశేషసంఖ్యలో హాజరయ్యారు. ఇక అభిషేకాల పరిస్థితి పరిశీలిస్తే 153 జరిగాయి, మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 32 రాహుకేతుదోష నివారణ పూజలు 4430 ప్రత్యేక దర్శన టిక్కెట్లు ద్వారా 1411 మంది ప్రవేశించారు. ప్రదోష నంది సేవలో 26 మంది పాల్గొన్నారు. ఆలయంలో కొత్తగా ప్రవేశ పెట్టిన నిత్యకళ్యాణానికి భక్తుల నుంచి స్పందన వచ్చింది, సోమవారం 12 కళ్యాణోత్సవాలు జరిగాయి. పాతికవేల మంది దర్శనం చేసుకున్నట్లు రికార్డు అయ్యింది.

### శివయ్య సేవలో వివిపిలు

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సోమవారం పలువురు అతిధులు వచ్చారు. ఈ నేపథ్యంలో విజయనగరానికి సంబందించిన ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి రాగా ఆర్‌డిఓ కెయస్‌రామారావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. కేరళకు చెందిన హిమేంద్రనాథ్, రాజ్యసభ సభ్యులు అన్బురాందాసు తదితరులు హాజరై పూజలు జరిపించుకున్నారు. అభిషేకాల్లో పాల్గొన్నారు. కాగా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి దంపతులు ప్రత్యేకరాహుకేతు పూజలు నిర్వహించుకుని స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.

### చైర్మన్ వ్యక్తిగత పర్యవేక్షణ

శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమీక్షించుకున్నారు. విమర్శలు, ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం పొద్దుపొడవక ముందే ఆయన క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇటు అటు తిరుగుతూ భక్తులను సత్వరంగా దర్శనాలకు పంపారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చొని 'దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. అక్కడ నిలబడటంతో సెక్యూరిటీ, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశించకుండా విధులు నిర్వహించారు.

తెలుగమ్మాయిలా.. సంప్రదాయ దుస్తుల్లో

## బాలీవుడ్ నటి జాన్వీకపూర్

### భక్తితో శ్రీవారి దర్శనం



**తిరుమల, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** బాలీవుడ్ నటి, దివంగత సినీనటి శ్రీదేవి కుమార్తె జాన్వీకపూర్ సోమవారం ఉదయం అచ్చమైన తెలుగు అమ్మాయిలా సాంప్రదాయ దుస్తులు పరికిణీ ధరించి తిరుమలకు వచ్చారు. ఆమెతో బాటు ఓ యువకుడు కూడా సంప్రదాయ దుస్తులు ధరించి ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయం వెలుపల మహద్వారం గేట్ వద్ద మోకాళ్ళపై కూర్చుని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆమెను పలకరించి సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు ఆసక్తి కనబరచినా భద్రత సిబ్బంది అనుమతించలేదు. ఆమెతోబాటు వచ్చిన యువకుడు ఆమెను అనుసరించి స్వామివారి సేవలో పాల్గొన్నారు.



అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోస్తున్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను.

## జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ హఠాన్మరణం

### అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని

**జగ్గయ్యపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీనేత, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ముత్తినేని విజయశేఖర్ సోమవారం తెల్లవారుఝామున హఠాన్మరణం చెందారు. గత మూడు రోజుల నుండి తీవ్ర అస్వస్థతతో విజయవాడలో చికిత్సపొందుతున్న విజయశేఖర్ హఠాన్మరణం చెందటంపట్ల ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మరణ సమాచారం తెలుసుకున్న వెంటనే విజయశేఖర్ నివాసానికి వెళ్ళి ఆయన పార్ధివ శరీరంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయామని, విజయశేఖర్ లేని లోటు ఎవ్వరూ భర్తీ చేయలేనిదని ఆవేదన వ్యక్తంచేశారు. చిల్లకల్లు గ్రామ సర్పంచ్‌గా, జిల్లా పార్టీ నాయకునిగా, యార్డు చైర్మన్‌గా ఆయన సేవలు అందించి ప్రజల మనసులో స్థానం సంపాదించారన్నారు. సాయంత్రం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొన్న ఉదయభాను పాడెమోసి విజయశేఖర్ పట్ల గల గౌరవాన్ని చూపారు. కాగా కార్యక్రమంలో ఉదయభాను సతీమణి సామినేని విమలాభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తదితర పార్టీ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో రుచికరమైన అన్నప్రసాదాలు

## ఆర్గానిక్ కూరగాయలు అందించండి: దాతలతో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిసంవత్సరం తరహాలోనే ఈ ఏడాది ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనున్నా యని, భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలు అందించేందుకు దాతలైన రైతులు ఆర్గానిక్ కూరగాయలు సరఫరా చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. అన్ని రకాల కూరగాయలను ఆ రోజుల్లో సరఫరా చేయాలని ,దాతలు ఎంతో సహకారం అందిస్తున్నారని, ప్రతి సంవత్సరం నిరంతరాయంగా కూరగాయలు సరఫరా జరుగుతోం దన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 17నుండి 26వతేదీ వరకు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15నుండి 23వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజులుపాటు అంగరంగవైభవంగా జరుగుతాయన్నారు.



అన్నప్రసాదాల తయారీకి ఆర్గానిక్ కూరగాయలు అందిస్తే రుచికరంగా, నాణ్యంగా ఉంటాయన్నారు. గత ఏడాది బ్రహ్మోత్సవాలకు 1.14లక్షల కిలోల కూరగాయలు విరాళంగా అందాయని, ఈ ఏడాది మరింత పెంచాలని కోరారు. అనంతరం దాతలను శాలువతో సన్మానించి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, ఎఇఒలు గంగాధర్, శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కర్నాటకరాష్ట్రాలనుండి వచ్చిన 22మంది కూరగాయల దాతలు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభ ఎన్నికల అభ్యర్థుల ఎంపికకు టిడిపి కమిటీ

### అధినేత చంద్రబాబు ప్రకటన

**అమరావతి, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో రాబోవు రోజుల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను తెలుగు దేశం పార్టీ ప్రారంభించింది.. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కోసం ప్రత్యేకంగా ఏడుగురు సభ్యులతో ఒక కమిటీని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నియమించారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి, కంభంపాటి రామమోహన్‌రావు, అరవింద్‌కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు, పార్టీ సీనియర్ నేతలు నర్సిరెడ్డి, కాశీనాథ్‌లతో కమిటీ ఏర్పాటు చేసినట్టు జాతీయ అధ్యక్షుడు ఒక ప్రకటన చేశ్యారు. ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపేవారి నుంచి దరఖాస్తులు స్వీకరణ, పరిశీలన తర్వాత ఈ కమిటీ జాతీయ అధ్యక్షుడికి నివేదిక ఇవ్వనుంది.. దాని ఆధారంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపిక ప్రకటన జరగనుందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.



## స్వామిసేవాభాగ్యం కలగడం అదృష్టం

### టిటిడి బోర్డు సభ్యుడు దేశ్‌పాండే

**తిరుమల, ఆగస్టు 28, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి చెంత సేవకుడిగా సేవచేసే భాగ్యం కలగడం అదృష్టమని రఘునాథ్‌విశ్వనాథ్‌దేశ్‌పాండే తెలిపారు. కర్నాటకరాష్ట్రం నుంచి ంప్రాతినిథ్యంవహిస్తున్న ఆయన టిటిడి బోర్డులో సభ్యుడిగా నియమితులై సోమవారం ఉదయం తిరుమల ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఓఎస్‌డి రామకృష్ణ, పేష్కార్ శ్రీహరి పాండే చేత ప్రమాణస్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

# చంద్రబాబు హయాంలోనే దొంగ ఓట్లు

## ● డిప్యూటీ సిఎం కొట్టు ఆరోపణ

**తాడేపల్లిగూడెం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ అధికారంలోఉండగా చంద్రబాబు నాయుడు లక్షలాది దొ ంగ ఓట్లు చేర్పించారని ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం ఎల్.అగ్రహారం గ్రామంలో ఆదివారం రాత్రి 11 గంటల సమయం వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కమిషన్ బూత్ లెవెల్ అధికారులను ఇంటింటికీ పంపించి ఓటర్ల జాబితాపై సర్వే చేపట్టిందన్నారు. ఈ సర్వేలో లక్షల ఓట్లు తగ్గిపోతున్నా యన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు దొంగ ఓట్లు చేర్చడంతోనే నేడు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఒక కుప్పం నియోజకవర్గంలోనే 40 వేల దొంగ ఓట్లు చేర్పించిన ఘనుడు చంద్రబాబు అని డిప్యూటీ సీఎం కొట్టు ఎద్దేవా చేసారు. నాడు తాను చేర్పించిన దొంగ ఓట్లు నేడు తీసేస్తున్నారని గగ్గోలు పెడుతూ ఎన్నికల కమిషన్ దగ్గరకు పరుగులు తీయడం చూస్తుంటే దొంగే దొంగ...దొంగ....అని అరిచినట్లుగా ఉందన్నారు. చంద్రబాబు పిట్టల దొర కబుర్లు చెబుతున్నాడని విమర్శించారు. 2024 లో చంద్రబాబుకు పూర్తిగా చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. టిడిపి దొంగలు చెప్పే మాటలు నమ్మవద్దని సూచించారు. భగవంతుడి దయ వలన మనకు మంచి చేసే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూపంలో దొరికారని, ఆయనను నిలబెట్టుకోవడానికి మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైకాపా ను గెలిపించాలని కోరారు. రాష్ట్ర రాజకీయాల నుంచి దుర్మార్గుడైన చంద్రబాబు ను దూరంగా పెడితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. చంద్రబాబు కటిక దుర్మార్గుడని అటువంటి వాడిని పవన్ కళ్యాణ్ నమ్మడం దారుణమని ధ్వజమెత్తారు. ప్రతీ ఎన్నికల్లోను పచ్చి అబద్ధాలు ఆడడం చంద్రబాబుకు అలవాటే అన్నారు. పూర్ టు రిచ్ పేరుతో పేదవాడిని ధనికుడిగా చేస్తానంటూ అబద్ధాలు మొదలు పెట్టాడన్నారు. ప్రజలు ఏది చెబితే అది నమ్మేస్తారనుకుంటున్నారని, కాని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతీ కుటుంబం లక్షల రూపాయలు లబ్ధి పొందుతుందని తెలియజేసారు. గడప గడపకు కార్యక్రమంలో కుటుంబాల వారీగా లబ్దిని వివరిస్తుంటే వారి ముఖాల్లో ఎంతో



ఎల్.అగ్రహారం గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించి శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీసిఎం కొట్టు సత్యనారాయణ

ఆనందం, సంతోషం కనిపిస్తుందన్నారు. ఇన్ని పథకాలు ఇస్తున్న జగన్ ను కాదని ఇంకెవరికి ఓటు వేస్తామని జనమే బహిరంగంగా చెప్పడం గమనించాలన్నారు. పురాణ ఇతిహాసాల కాలం నుంచి దేవతలు, రాక్షసులు ఉండేవారని, అదే రీతిన నేటి ప్రజాస్వామ్యం లోనూ రాక్షసుడు లాంటి చంద్రబాబు ఉన్నాడన్నారు. దేవతల మనస్తత్వం కలిగిన ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు మేలు చేస్తుంటే అది చూసి తట్టుకోలేక రాక్షస మనస్తత్వం కలిగిన చంద్రబాబు నాయుడు ఏదోలాగా చెడగొట్టాలని కుట్రలు పన్నుతున్నాడని డిప్యూ టీ సిఎం కొట్టు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. అంతకు ముందు ఆయన గడప గడ పకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కుటుంబాల వారీగా సంక్షేమ పథకాల లబ్దిని వివరించారు. ఆ సందర్భంగా ఆయన ప్రజల అభిప్రాయం కోరగా ఇన్ని సంక్షేమ పథకాలు ఇస్తున్న జగనన్నకే మళ్లీ ఓటు వేస్తామంటూ ప్రజలు బహిరంగంగా చెప్పడం గమనార్హం. గడప గడపకు కార్యక్రమానికి వచ్చిన మంత్రి కొట్టుకు గ్రామస్తులు పూలమాలలు, బొకేలు, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, మండల వైకాపా అధ్యక్షులు, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, మండల మహిళా ప్రెసిడెంట్ నూనె రాథ, కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సంపత్‌రావు కృష్ణారావు, వైస్ఎమ్పీపీ కట్టా రంగబాబు, సొసైటీ చైర్మన్‌లు చిక్కాల సత్యనారా యణ, జడ్డు హరిబాబు, గుమ్మళ్ళ తాతారావు, ఎల్.అగ్రహారం సచివాలయం కన్వీనర్ నీలపాల రామన్న, గ్రామవైకాపా నాయకులు కొత్తపల్లి ప్రసాద్, శీలం శెట్టి బాలాజీ, ఇంకా పలువురు సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, సచివా లయం ఉద్యో గులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయం భవనాన్ని డిప్యూటీ సిఎం సత్యనారాయణ ప్రారంభించారు.

## దేవుళ్లకు పవిత్రాల సమర్పణ

**తిరుమల, ఆగస్టు 28, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి జరిపించే పవిత్రోత్సవాల్లో రెండవరోజు సోమవారం ఆలయంలోని మూలవిరాట్‌తోబాటు ఉత్సవమూర్తులకు, జయవిజయులకు, గరుడాళ్వారుకు, విమానవేంకటేశ్వర్లుకు, ధ్వజస్తంభానికి, ఇతర ఉప ఆలయాల్లోని



దేవుళ్ళకు పవిత్రాలు సమర్పించారు. శాస్త్రోక్తంగా జరిపించిన ఈ వేదోక్తంలో సంపంగిప్రాకారంలో వేడుకగా ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరిజలం తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం విశేషంగా జరిపించారు. సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు ఉయదేవేరులతో కలసి మలయప్పస్వామి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



## రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

### జనసేన బత్తుల మహారక్తదాన శిబిరం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, గండేపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి... ప్రాణదాతలు కావాలని జనసేన పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు పిలుపునిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం బూరుపూడి నాగసాయి పంక్షన్ హాల్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని రాజానగరం, సీతానగరం, కోరుకొండ మండలాల నుండి జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరానికి సంజీవని బ్లడ్‌బ్యాంక్, ధన్వంతరి, సత్య సూర్య బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తదానం చేసి డోనర్స్ నుండి బ్లడ్‌ని సేకరించారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లా డారు. రక్త హీనతతోనూ, ప్రమాదాలకు గురైన సకాలంలో వారి గ్రూపు రక్తం సమకూర్చుకోలేక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి వారి కోసం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్తాన్ని అందుబాటులో ఉన్న బ్లడ్ బ్యాంకులకు ఇస్తున్నామన్నారు. జనసేన కార్యకర్తలకు, రక్తహీనతతో బాధపడే వారికి, అత్యవసర సమయాల్లో ఎప్పుడైనా రక్తం అవసరమైతే జనసైనికులకు అందించేలా ఈ బ్లడ్ బ్యాంకుకు ఇస్తున్నామన్నారు. గత ఏడాది నిర్వహించిన రక్తదాన శిబిరం కంటే ఈ ఏడాది మెగా రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు అధిక సంఖ్యలో జనసైనికులు, వీర మహిళలు తరలివచ్చారని, వారందరికీ పేరున బత్తు ల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. రక్తం అందించిన వారికి సర్టిఫికేట్లు, ఫ్రూట్స్ అందించారు.

# రైల్వే అప్రెంటిస్‌లకు శాపమైన కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్

## సమన్వయ లోపంతో తీవ్రంగా నష్టపోతున్న రైల్వే శాఖ, అప్రెంటీస్‌లు

## ఎన్‌పిఎస్ రద్దు ఉద్యమం తీవ్రతరం

## నవంబర్ 21, 22లలో సమ్మె బ్యాలెట్..

## అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య జాతీయ కోశాధికారి శంకర్‌రావు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28, ప్రభాతవార్త:** కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్, రైల్వే మంత్రిత్వ శాఖలో మధ్య నెలకొన్న అనిశ్చిత పరిస్థితి, ఏర్పడిన సమన్వయలోపాల కారణంగా రైల్వే యాజమాన్యంతోపాటు, యాక్టు అప్రెంటీస్‌కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు క్రమబద్ధీకరణకు నోచుకోక పోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని అఃల భారత రైల్వేకార్మిక సమాఖ్య జాతీయ కోశాధికారి సిహెచ్.శంకర్ రావు అన్నారు. స్థానిక రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ ఏఐఆర్‌పిడబ్ల్యూఎఫ్ డివిజనల్ కార్యదర్శి మస్తాన్ వలిలతో కలసి మీడియాతో మాట్లాడుతూ.. రైల్వేమంత్రిత్వ శాఖలో ఈ ఏడాది జులై 01 నాటికి దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2.61 లక్షల పోస్టులలో రైల్వే యాజమాన్యంలో అప్రెంటీస్‌ను కోర్సు శిక్షణ ముగించుకున్న అభ్యర్థులకు క్రమబద్ధీకరణకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైల్వే బోర్డు 2004 జూన్ 21 న జారీ చేసిన ఆదేశాల మేరకు తక్షణం రైల్వేలో క్రమబద్ధీకరించి రైల్వే వర్క్ షాపులు, డీజిల్, విద్యుత్ లోకో షెడ్డులలో, ఉత్పత్తి కర్మాగారాల్లో నియమించుకుని వారి వారి వృత్తి నైపుణ్యాని , సేవలను సద్వినియోగం చేసుకోవడంతోపాటు వారికి జీవనోపాధి కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలుచేస్తున్న జాతీయ పెన్షన్ పథకం కంటే పాత పెన్షన్ పథకం పెన్షన్ దారుడికి ప్రయోజనం చేకూరుతుందని చెబుతూ.. హిమాచల్ ప్రదేశ్‌లోని ఓ పదవి విరమణ చెందిన ఉద్యోగికి నూతన పెన్షన్ విధానం ప్రకారం నెలకు రూ.1,770ల పెన్షన్ వచ్చేదని, ఆ రాష్ట్రంలో పాత పెన్షన్ పునరుద్దరణ జరిగిన తర్వాతప్రస్తుతం అదే ఉద్యోగికి రూ.27,500లు బేసిక్ పెన్షన్ వస్తుందన్నారు. అలాగే మరో ఉద్యోగికి రూ.2,719ల పెన్షన్ వస్తుండగా, ప్రస్తుతం రూ.29,200ల బేసిక్ పెన్షన్ వహిస్తుండగా వీరికి నిబంధనలు మెరకు అదనంగా కరువు మాత్రం లభిస్తుందన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ పథకం పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 10న, న్యూ ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో దేశం నలుమూలల నుంచి భరీ స్థాయిలో తరలివచ్చిన కేంద్ర ఆయా రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగులు, కార్మిక సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేశాయని తెలిపారు. ఈ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేసేందుకు అఃల భారత రైల్వే కార్మిక సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి శివగపాల్ మిశ్రా, కో-కన్వీనర్ మర్రి రాఘవయ్యల నేతృత్వంలో జాయింట్ ఫోరం ఫర్ రెస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ పేరిట ప్రత్యేకంగా ఫోరూంను ఏర్పాటు చేశామన్నారు. కార్మికచట్టాల నిబంధనల మేరకు సమ్మెకు ముందుగా యజమానికి సమ్మె నోటీసు ఇవ్వాల్సి ఉన్నందున నవంబర్ 21, 22 తేదీల్లో సమ్మెపై కార్మికుల అభిప్రాయం తెలుసుకునేందుకు సమ్మె బ్యాలెట్‌ను నిర్వహించ తలపెట్టామని, మెజారిటీ కార్మికుల అభిప్రాయం మేరకు కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వ సిబ్బంది సమ్మెకు సమాయత్తం అవుతున్నారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను విశాఖపట్నం నుంచి తిరుపతి, బెంగుళూరు, చెన్నై, నాగ్‌పూర్ పట్టణాల వరకు విస్తరించాలని సూచించారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ప్రస్తుతం నిలిచిపోయిన కారుణ్య నియామకాల ప్రక్రియను, కొత్తగా వచ్చిన డిఆర్ఎం మనీష్ అగర్వాల్ మానవతా దృక్పథంతో, సానుకూలంగా స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని కోరారు. రైల్వే సిబ్బంది సౌకర్యార్థం తిరుపతి రైల్వే స్టేషన్‌లో రైల్వే కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలన్నారు. సమావేశంలో డివిజనల్ కోశాధికారి నివాస్ శర్మ, డీజిల్ షెడ్ బ్రాంచి చైర్మన్ సుధాకర్, మజ్దూర్ యూనియన్ కార్యాలయం ఇన్‌చార్జ్ పరదేశీ విజయకుమార్, వెటరన్ కార్మిక నాయకుడు అబ్రహాం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎఐఆర్ఎఫ్ జాతీయ కోశాధికారి శంకర్‌రావు

వార్త


అన్నప్రాసాలు కాదు,
అన్న వస్త్రాలు ముఖ్యం.

-శ్రీశ్రీ

# జాడలేని వర్షాలు,కష్టాల్లో కర్షకులు

అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ప్రకృతి అన్నదాతలపై పగ బట్టి వ్యవహరిస్తున్నది. ఈసారి కూడాకరవు రక్కసి తెలుగు రాష్ట్రాల్లో కొలువుతీరే పరిస్థితులు కన్పిస్తున్నాయి. తొలకరిలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు విత్తిన మెట్టపంటలు ఆ తర్వాత ఒక్కసారిగా కుంభవృష్టి కురియడంతో చాలా పంటలు దెబ్బతిన్నాయి. జులైలో ప్రతాపం చూపెట్టిన వరుణదేవుడు ఆగస్టులో పూర్తిగా కన్పించకుండాపోయేసరికి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మబ్బులు చూసి ముంతలో నీరు పారబోసుకున్నట్లుగా తయారైందని రైతులు వాపోతున్నారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా, లక్షలాది కోట్ల రూపాయలు పేదల అభ్యున్నతికి, సంక్షేమానికి వెచ్చిస్తున్నా ఆ ఫలాలు ఇంకా చేరవలసిన వారికి చేరడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి రైతులను నష్టాల ఊబి నుండి బయటపడేసేందుకు వెచ్చిస్తున్న వేలాది కోట్ల రూపాయల ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో, ఎవరిలో ఉన్నదో, సామాన్యులకు అర్థం కావడం లేదు.వ్యవసాయరంగం నానాటికీ నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరోపక్క తోటిమనిషి చేస్తున్న దగా,దోపిడీతో దేశవ్యాప్తంగా రైతులు కుదేలైపోతున్నారు. ఈ ఆలస్యంగానైనా వర్షాలు కురియడంతో వానాకాలం పంటలకు ఇబ్బంది ఉండదని రైతులు ఎంతో ఆనందించారు. రెట్టింపు ఉత్సాహంతో సాగుకు నడుంకట్టారు. జులైలో ఒక్కసారిగా ఊహించిన దానికంటే కుంభవృష్టి కురవడం కొన్ని ప్రాంతాల్లో వాగులు, వంకలతోపాటు నదులు పొంగిపొర్లడంతో పంటలకు కొంత దెబ్బతగిలింది. తెలుగురాష్ట్రాల్లో లక్షలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది.ఆ ఆటుపోట్లను తట్టుకొని పంటలను కొంతమేరకు కాపాడుకున్నా, మరికొన్ని ప్రాంతాల్లో మళ్లీ విత్తనాలు విత్తినా ఆగస్టులో గతంలో ఎన్నడూ లేని విధంగా వరుణదేవుడు ముఖం చాటేయడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. గత శతాబ్దకాలంలో తొలిసారిగా ఆగస్టులో తెలుగు రాష్ట్రాల్లో సాధారణ సగటు వర్షపాతంతో పోలిస్తే ముప్పైఐదు శాతానికి మించి లోటు ఏర్పడినట్లు అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. గతంలో 1899 ఆగస్టు నెలలో జాతీయ స్థాయిలో అత్యధిక లోటు నలభైశాతం కాగా, ఈయేడాది మరోసారి అదే పరిస్థితి పునరావృతం అయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. వాస్తవంగా చూసినా నైరుతీరుతుపవనాలు ఈయేడాది ఆలస్యంగా దేశంలోకి ప్రవేశించడంతో జూన్ నెలలో కూడా వర్షపాతం లోటు నమోదైనా జులైలో అధికవర్షాలు కురవడంతో రైతులు ఊపిరిపీల్చుకున్నారు. కానీ ఆగస్టులో పరిస్థితి మరింత వికటించింది. వర్షాల జాడే లేకుండాపోయింది. ఆగస్టులో సాధారణ వర్షపాతం217.4 మిల్లీమీటర్లు కాగా ఈ యేడాది 170 మిల్లీమీటర్లు చేరుకొనే అవకాశం కన్పించడం లేదు. దీంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆకాశంవైపు వానల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎందుకో ఏమోకానీ విత్తే దగ్గర నుంచి విక్రయించే దాకా రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. జులైలో కురిసిన వర్షాలు రైతులను అతలాకుతలం చేస్తే ఆగస్టులో కన్పించని వర్షాలతో ముఖ్యంగా మెట్టపంటలు భారీగా దెబ్బతిన్నాయి.అటు ప్రకృతి, ఇటు తోటిమనిషి చేస్తున్న దగాతో రైతులు కోలుకోలేకపోతున్నారు. అలాని పాలకులు వ్యవసాయానికి ఏమి చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు రైతుసంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, లక్షలాది కోట్లు వెచ్చిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం అయితే మరో అడుగు ముందుకువేసి వ్యవసాయానికి అగ్రపీఠం వేసిందనే చెప్పొచ్చు.గతంలో ఎన్నడూలేని విధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు లాంటి పథకాలను ప్రవేశపెట్టింది. వాస్తవంగా ఇది రైతులకు కొంతలోకొంత ఊరటనిస్తున్నది.రైతులకు చేయూతనిచ్చేందుకు ఎన్నో పథకాలు ఆయా రాష్ట్రాలు ప్రవేశపెడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పుకుంటూనేఉన్నది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఐదేళ్ల క్రితం ప్రకటించారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా కన్పిస్తున్నాయి. రెట్టింపు సంగతి దేవుడెరుగు. ధరలు పెంచడంతో పెట్టుబడి పెరిగిపోయింది. ఎన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితులు ఏమాత్రం ఆశాజనకంగా లేవు. రోజురోజుకు రైతు కుంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు? పాలకులు ఇస్తున్న సబ్సిడీలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి అపార నష్టం కలిగినప్పుడు ప్రభుత్వాలు ఇస్తున్న సహాయసహకారాలు ఏమేరకు రైతులకు అందుతున్నాయి? తదితర విషయాల జోలికి వెళ్తున్నట్లు కన్పించడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రైతులకు రుణసదుపాయం కల్పించడంలో అన్ని వ్యవస్థలు విఫలమవుతున్నాయి. చేసిన అప్పులు, వడ్డీలు చెల్లించలేక నానా ఇబ్బందులు పడుతున్నారని గతంలో కేంద్ర వ్యవసాయశాఖ నిర్వహించిన సామాజిక, ఆర్థిక అధ్యయనాల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూసాయి. ఈసారి పరిస్థితులు మరింత వికటించనున్నట్లు సంకేతాలు కన్పిస్తున్నాయి. దేశంలో ప్రస్తుత పరిస్థితులను బట్టి దాదాపు 289 జిల్లాల్లో కరవు ఛాయలు అలుముకున్నాయని అధికార వర్గాలే అంచనావేస్తున్నాయి. ఈ పరిస్థితులను అధిగమించి,అన్నదాతలను ఆదుకొనేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

ప్రాచీన మూఢవిశ్వాసాలను అంటిపెట్టుకోక, నవ్య సత్యాల కోసం సంసిద్ధుడవై ఉండు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### దుష్టులతో ప్రమాదం

**ఉప్పుకప్పురంబు** ఒక్క పోలిక ఉండు అని వేమన చక్కని పోలికతో పద్యం చెప్పారు. మంచివారు, దుష్టులు చూడటానికి ఒక్క మాదిరిగానే ఉంటారు. అయితే దుష్టుడెవరో, మంచివాడెవరో తెలుసుకోవడం మాత్రం కష్టం. ఎందుకంటే దుష్టులకు మనవల్ల సహాయం కలసివచ్చినప్పుడు వినయవిధేయతలను ప్రదర్శిస్తూ కాళ్లవేళ్ల పడతారు. వాళ్ల అవసరం తీరిన వెంటనే నిటారుగా నిలిచి అహంభావాన్ని వెల్లడిస్తారు. చేసిన ఉపకారాన్ని విస్మరిస్తారు.సహాయం చేసిన వారిపట్ల కృతజ్ఞత చూపకపోగా, అపకారం చేయడానికి కూడా వెనుకాడరు. కావున ఇతరులకు సహాయం చేసేటప్పుడు తొలుత వారి స్వభావాన్ని బాగాపరిశీలించి సహాయం చేయాలి. లేకుంటే పాముకు పాలు పోసి, దాని విషాన్ని పెంచినట్లు అవుతుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### తెలుగు వెలుగు

**యేటా** కేంద్ర ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మక పురస్కారమయిన జాతీయ అవార్డు ఈసారి మొట్టమొదటిసారిగా రెండ కెలకు చేరుకోవడం తెలుగువారికెంతో గర్వకారణం. నిజానికి పాన్ ఇండియా మూవీస్ ఎదుగుదలకు టాలీవుడ్ పాత్ర ఎంతో కీలకం అంటే అతిశయోక్తికాదు. ఈ 69వ నేషనల్ పురస్కారం ఉత్తమ నటుడు ఐకాన్‌స్టార్ అల్లుఅర్జున్‌కి రావడం ప్రతి గుండె పరవశిస్తుంది. ఇన్నాళ్ల అందని ద్రాక్షగా వున్న ఉత్తమ నటుడు వెలితికి చరమగీతం పాడారు.భారతదేశం ప్రకటించిన జాతీయ అవార్డులు పొందిన అందరికీ ప్రత్యేక అభినందనలు.

-ఆర్. వెంకటేష్ చరణ్, బెంగళూరు

### ఆకలి, పేదరికంలేని దేశం సాధ్యమేనా?

**అన్నదాతల** ఆత్మహత్యలు,విద్యార్థుల ఆత్మహత్యలుఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఏ దినపత్రికన చూసినా వారిద్దరి బలవన్మరణాలు లేని రోజు కనిపించడంలేదు. అయినా పాలకులకు చిత్తశుద్ధితో ఆత్మహత్యలను అరికట్టే ప్రణాళిక లేదు. ఎంత సేపూమళ్లీ అధికారంలోకి ఎలా వస్తామనే యావ తప్ప మేము ఎంత మంది అన్నార్థుల బాధలు తీర్చామన్న ధ్యాస లేకుండా ఎన్నికల్లో కోట్ల రూపాయలు వృధాగా ఖర్చు చేస్తున్నారు. అడిగే నాధులెవ్వరు లేరు. ఎన్నికలే ఒక వ్యాపారం అయినవి. కావున పెట్టిన ఖర్చులకు పదింతలు దండుకోవడానికి నానా యాతన పడుతున్నారు తప్ప సామాన్యుల ఉన్నతికి ప్రణాళికల గురించి ఇసుమంత కూడా ఆలోచించడం లేదు. కొత్త తరం నవ్యనూతన ప్రజాపక్ష రాజకీయాలకు నాంది పలకాలి. రాజనీతిజ్ఞులే రాజ్యమేలాలి.

-గడీల సుధాకర్‌రెడ్డి, హైదరాబాద్

### ధరలు సక్రమంగా ముద్రించాలి

**నేడు** కొందరు ఉత్పత్తిదారులు తమ సరుకును మార్కెట్‌లోకి విడుదల చేసే ముందు వాటి ప్యాకింగులపై ధరలు, గడువు తేదీలను సక్రమంగా ముద్రించడం లేదు.ముఖ్యమైన ఈ సమాచారాన్ని కొందరు కావాలనే చీమ తలకాయ అంత సూక్ష్మరూపంలో కళ్లకు కనిపించని విధంగా ముద్రిస్తూ తెలియని విషయాలను మాత్రం తాటికాయ సైజులో ముద్రిస్తారు. మరికొందరు ధరల కాలమ్ వదిలిపెట్టి, వెనుకవైపు చూడమంటారు. అక్కడ ఎమ్బాసింగ్ పద్ధతిలో అదే రంగులో కలిసిపోయే విధంగా ముద్రిస్తారు. దీని వలన ఒక్కోసారి కొనుగోలు దారులు సరిగా చూసుకోకుండా, స్థానిక విక్రేతల నుండి పాత స్టాకును తీసుకోవటమో, వాటికి అధిక ధరలు చెల్లించటమో జరుగుతుంది.కనుక ప్రభుత్వం వాటి ధరలు, సరుకు గడువు తేదీలను వినియోగదారులకు కనిపించే కనీస సైజులో ముద్రించాలి..

-టి. సాంబశివరావు, నరసరావుపేట

### అభ్యర్థుల సెలక్షన్లు?

**తెలంగాణ** రాష్ట్రంలో త్వరలో 119 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం దాదాపుగా ప్రతి నియోజకవర్గంలో నుండి జాతీయ స్థాయి రాజకీయ పార్టీలు, రాష్ట్రస్థాయి ప్రాంతీయ పార్టీలు అన్ని విధాలుగా ఆర్థిక, సామాజిక,రాజకీయ కోణంలో క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థుల ఎంపిక కోసం సిద్ధం అవుతున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు ఆయా నియోజకవర్గాల్లోకార్యకర్తలసలహాలు,సూచనలు, అనుభవాలను ఆలోచించి, అభ్యర్థుల ఎంపిక కోసం సిద్ధం అయ్యాయి. రాష్ట్రంలో ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ అధ్యక్షులు 119 అసెంబ్లీ స్థానాలలో దాదాపుగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు, కొత్తవారితో కలిపి 105 నుండి 115 మంది పేర్లు ప్రకటించడం జరిగింది. పార్టీ ప్రకటించిన అభ్యర్థులు ప్రచారం కోసం కూడా సిద్ధం అవుతున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### బెల్టు షాపులు?

**రాష్ట్రంలో** ప్రతి గ్రామంలో మరీ ముఖ్యంగా మండల కేంద్రాల్లో బెల్టుషాపుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఈ మధ్యనే ప్రతి వైన్‌షాపులకు రెండు లక్షల రూపాయలను టెండర్ వేసి పొందడం జరిగింది. బెల్ట్‌షాపుల వలన వైన్స్ షాపులు గిరాకీ తగ్గుతుంది. బెల్టు షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి ఎక్కడ బెల్టుషాపులు తెరవకుండా ఉండే విధంగా ఎక్సైజ్ శాఖ పర్యవేక్షణ చేసి బెల్ట్‌షాపులను రద్దు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన తెలుగు భాషను మనమే రక్షించుకోవాలి

**అంతర్జాతీయ భాషగా ఉద్యోగావకాశాలకు వీలుగా మారిన ఆంగ్లభాషను నేర్చుకుంటూనే తెలుగు ప్రాభవాన్ని కొనసాగించాలి. బెంగాలీ, తమిళ, మరాఠీ, మలయాళ భాషలు తమ అస్థిత్వాన్ని కొనసాగిస్తున్నాయి. ఎన్ని మార్పులొచ్చినా, ఆంగ్ల ఆధిక్యత కొనసాగుతున్నా ఈ భాషలు తమ ఉనికిని, వైభవాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నాయి. ఆంగ్లమే శరణ్యమని, ఆంగ్లబోధనతో ఇతర భాషలకు చెదలు పట్టించిన మెకాలే విధానాన్ని వంటబట్టించుకుని, మన మాతృభాష తెలుగును విస్మరించడం మనం కూర్చున్నకొమ్మను మనమే నరుక్కోవడం వంటిది. ఇకనైనా మేల్కొనాలి. తెలుగు ఘనతను చాటిచెప్పాలి. తెలుగు వైభవాన్ని పునరావృతం చేయాలి.**



సుంకవల్లి సత్తిరాజు

స్పష్టమైన, అర్థవంతమైన సులభమైన భావ ప్రకటనల మూలం 'భాష'. భాషలకు లిపి ప్రాణం. భాషకు అక్షరం ఆధారం. లిపి లేని భాషలు నోటి మాటలకే పరిమితం. ఇవి కేవలం కొద్ది శాతం మందికి మాత్రమే పరిమితం. భాషలకు లిపి తోడైతే విస్తృతమైన ప్రాచుర్యం పొందగలవు. మన ఆచార వ్యవహారాలు, మన సంస్కృతీ సాంప్రదాయాలు బాహ్యప్రపంచానికి తెలియాలంటే మన భావాలను, ఆలోచనలను, గత చరిత్రను గ్రంథస్తం చేయాలి. గ్రంథాల రూపంలో నిక్షిప్తం కాబడ్డ అక్షరాల సముదాయం జ్ఞానంలా రూపాంతరం చెంది, పాఠకులకు దగ్గరై, మన చరిత్ర వివిధ మాధ్యమాల ద్వారా ప్రపంచానికి చేరువవుతుంది. అందుకే భాషలు మన చరిత్రకు ప్రతీకలు. ప్రపంచంలో ఏడువేలకుపైగా భాషలున్నాయి. ప్రపంచంలో రమారమి బిలియన్నర మంది ప్రజలు ఆంగ్లం మాట్లాడతారు. మాండరిన్ చైనీస్‌ను సుమారు బిలియన్ మంది ప్రజలు మాట్లాడతారు. స్పానిష్‌ను 548 మిలియన్ల మంది, ఫ్రెంచ్‌ను సుమారు 270 మిలియన్ల మందికిపైగా మాట్లాడతారు. బెంగాలీ, రష్యన్, పోర్చుగల్ వంటి భాషలు తర్వాత స్థానంలో ఉన్నాయి. మరాఠీ భాషను 9.9 కోట్ల మంది, తెలుగు భాషను 9.5 కోట్ల మందికి పైగా ప్రజలు మాట్లాడతారు. సుమారు 200 దేశాల్లో కోట్లాది మంది ప్రజలు వేలాది భాషలు మాట్లాడతారు.100 కోట్ల మందికి పైగా మాట్లాడే మాండరిన్ భాష సింగపూర్, చైనా దేశాల అధికార భాష. భారతదేశంలో అత్యధికులు మాట్లాడే భాషగా, జాతీయ భాషగా హిందీ పరిగణించబడుతున్నది. మన పొరుగు దేశాల్లో కూడా హిందీ మాట్లాడేవారున్నారు. స్పానిష్ భాషను ప్రపంచంలో 20 దేశాల్లో 50 కోట్ల మందికిపైగా ప్రజలు మాట్లాడతారు. ప్రపంచంలో మాండరిన్ చైనీస్, స్పానిష్, ఇంగ్లీష్, హిందీ, పోర్చుగీసు, బెంగాలీ, రష్యన్, జపనీస్ వంటి భాషలను అత్యధికంగా మాట్లాడుతున్నట్టు తాజా గణాంకాలు సూచిస్తున్నాయి. దేవభాషగా పిలవబడుతున్న సంస్కృతి ప్రపంచంలో ఒక పురాతన భాష. సంస్కృతం మాట్లాడేవారి సంఖ్య 25వేల కంటే తక్కువ. ఇది భారత జనాభాలో కేవలం ఒక శాతం మాత్రమే. కర్ణాటకలోని మత్తూరు గ్రామంలో ఈనాటికీ అందరూ సంస్కృతం మాట్లాడతారు. మత్తూరు గ్రామం భారతదేశంలో సంస్కృతం మాట్లాడే ఏకైక గ్రామంగా పేరొందింది.భాషల చరిత్రను క్లుప్తంగా వివరించడం సాధ్యంకాదు. మన ఆలోచనలను ఇతరులకు వ్యక్తపరచడానికి వినియోగించే ఒక అర్థవంతమైన మాధ్యమం భాష. భారత దేశంలో మనుగడలో ఉన్న సుమారు 200 భాషలను రెండు విధాలుగా వర్గీకరించడం జరిగింది. ఆర్యభాషలు, ద్రవిడ భాషలు. ఉత్తరభారతదేశంలోని భాషలను ఆర్యభాషలుగా, దక్షిణ భారత దేశంలోని భాషలను ద్రవిడ భాషలుగా పిలుస్తారు. భాషలకు లిపి కనిపెట్టిన తర్వాత వాటి ప్రాధాన్యత పెరిగింది. భావ వ్యక్తీకరణకు సైగలు, వివిధ రకాల సంకేతాలు వినియోగపడేవి. అయితే వీటి వలన ఏర్పడిన అసౌకర్యాన్ని అధిగమించడానికి వివిధ రకాల భాషలు వాడుకలోకి వచ్చి, వాటికి లిపి కనిపెట్టడం జరిగింది. ప్రపంచంలో ఎన్నోభాషలున్నాయి. వీటిలో కొన్ని మాత్రమే ప్రాచుర్యం పొందాయి. మన భారతదేశం విభిన్న భాషలకు నిలయం. భాషావైవిధ్యం గల భారతీయ సమాజంలో కొన్ని రాష్ట్రాల్లోని భాషలు వాటికున్న ప్రాచీన చారిత్రక నేపథ్యం ఆధారంగా ప్రాచీన హోదా సంపాదించాయి. అందులో తెలుగు భాష ఒకటి. తెలుగు భాషకు ప్రాచీన హోదా దక్కడంలో ఆలస్యమైనా తుదకు ఆమైలురాయిని కూడా అధిగమించి, అనుకున్న లక్ష్యం సాధించడంలో సఫలీకృతమైనది. తెలుగు ప్రజలు వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ వేర్వేరు యాసల్లో భాషను వినియోగిస్తున్నప్పటికీ, భావాన్ని వ్యక్తీకరిస్తున్నప్పటికీ వారంతా తెలుగు భాష మాట్లాడే ప్రజలే. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒక్కటే. తెలుగు భాషకున్న వైభవం చరిత్ర చాటి చెబుతున్నది. త్రిలింగ అనే పదం నుంచి 'తెలుగు' ఏర్పడిందని పరిశోధకుల అంచనా. కొన్ని ప్రాచీన




గ్రంథాల్లో తెలుగు పదాలు ఉన్నట్లు అంచనా. క్రీస్తుశకం ఆరవ శతాబ్దం నుండే తెలుగు మనుగడలో ఉందని కొందరు, 11 వ శతాబ్దంలో తెలుగు ముద్రితమైనదని మరికొందరు తెలుగు భాష 2400 సంవత్సరాల కిందటే అస్థిత్వంలో ఉందని ఇంకొందరు చెబుతారు. ఏదిఏమైనప్పటికీ తెలుగుభాషకు అత్యంత ప్రాచీన చరిత్ర, వైభవం ఉన్నమాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అధికార భాషగా చెలామణి అవుతూ, హిందీ, బెంగాలీ వంటి భాషల సరసన ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో మాట్లాడే భాషగా తెలుగు భాష వాసికెక్కింది. యానాంలోకూడా తెలుగు అధికార భాషగా ఉంది. ఇతర రాష్ట్రాల్లో కూడా అల్పసంఖ్యాక భాషగా తెలుగు తన ఉనికిని చాటుతున్నది. విద్య,ఉపాధి అవకాశాలకోసం ఇరు తెలుగు రాష్ట్రాల నుండి అనేక మంది యువత వలసబాట పట్టడంతో అమెరికాలో తెలుగుభాష విస్తృతంగా, వేగంగా వ్యాప్తి చెందుతున్నది. ఇతర దేశాల్లోని తెలుగువారు తెలుగును గౌరవిస్తుంటే, తెలుగునేలపై తెలుగు అపహాస్యానికి గురవుతున్నది. తెలుగు మాట్లాడటం నేరమన్న భావన ప్రబలడం హాస్యాస్పదం. తెలుగుభాష పరిరక్షణ ప్రతి తెలుగువాడి బాధ్యత. తెలుగుదనాన్ని ఆస్వాదించకుండా కేవలం ఆంగ్లాన్ని నెత్తినెట్టుకొని ఆరాధించడం భావదారిద్య్రం అనక తప్పదు.భారతదేశం గుర్తించిన ఆరు ప్రాచీన భాషల్లో తెలుగు కూడా ఒకటి. కన్నడ, ఒడియా, మలయాళం, సంస్కృతం వంటి భాషలతోపాటు తెలుగు అత్యంత ప్రాచీన భాషగా గుర్తించబడింది. ఇప్పటికే ప్రపంచంలో వేలాది భాషలు అంతరించిపోయాయి. భారతదేశంలో కూడా పలు భాషలు అంతరించడానికి సిద్ధంగా ఉన్నాయి. రాబోవు కొద్దికాలంలో మన దేశంలో హిందీ, మలయాళం, తమిళం, బెంగాలీ వంటి కొద్ది భాషలు మాత్రమే మిగులుతాయి. తెలుగు భాష కేవలం మాట్లాడుకోవడానికే తప్ప మరేఇతర అవసరాలకు పనికిరాకుండా పోవడానికి మనం మన భాషపట్ల ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే కారణమవుతున్న సంగతిని విస్మరించరాదు. మనదేశంలోనే కాకుండా ప్రపంచంలోని పలుదేశాల్లో మాతృభాషలు అంతరించిపోతున్నాయి. తెలుగు భాష గ్రాంథిక భాషా ప్రకంపనలతో చిన్నాభిన్నమైపోతుందనే ఆవేదనతో గతంలోనే పలువురు భాషాభిమానులు వ్యావహారిక భాషా వ్యాప్తికి విశేష కృషి చేశారు.అటువంటి వారిలో ముఖ్యుడు బహుభాషా కోవిదుడు, వక్త, విద్యావేత్త,ఉపాధ్యాయులు,సంఘసంస్కర్త, వ్యావహారిక భాషోద్యమానికి మూలస్తంభమైన గిడుగు వేంకట రామ్మూర్తి. తెలుగుభాష చాలా ప్రాచీనమైనదైనప్పటికీ తెలుగులో పురాణైతిహాసాలు, పాఠ్యాంశాలు గ్రాంథిక భాషలో లిఖించడం వలన అవి సామాన్య జనవాహినికి చదవడానికి కష్టసాధ్యంగా ఉండేవి. కవివర్యులకు, రచయితలకు మాత్రమే గ్రాంథిక భాష సౌలభ్యంగా ఉండేది. ఇలాంటి అర్థం కాని సంస్కృత పదాలతో, పద్యాలతో కొరకరాని కొయ్యగా మారి తెలుగు జనాలకు దూరమవుతున్న తెలుగును సామాన్యులకు, విద్యార్థులకు అర్థవంతమైన పద్ధతిలో వ్యావహారిక శైలిలో రూపొందించి, తెలుగుభాషను తెలుగు హృదయాలకు చేరువ చేయాలన్న తపనతో విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి తెలుగు భాషాభిమానాలకు అత్యంత ప్రీతిపాత్రుడు. గిడుగు వేంకట రామ్మూర్తి తెలుగుభాషకు చేసిన అనితర సాధ్యమైన,అనిర్వచనీయమైన సేవలకుగుర్తింపుగా ఆయన జయంతి ఆగస్టు 29వ తేదీని 'తెలుగుభాషాదినోత్సవం'గా జరుపుకోవడం గిడుగు వారికి చంద్రునికో నూలుపోగులా మనమిచ్చే చిరుసత్కారం. తెలుగు కోసం, తెలుగు భాషా వికాసం కోసం పరితపించిన భాషాప్రియుల ఆవేదనను నేటి యువత అర్థం చేసుకోవాలి. తెలుగుదనంలోని గొప్పదనాన్ని తెలుసుకోవాలి. అష్టావధాన, శతావధాన, సహస్రావధాన ప్రక్రియలు ఇతర భాషల్లో కానరాని విశిష్టతలు. ఇవి పండిత, పామరులను రంజింప చేసే అద్భుతమైన తెలుగుభాషా ప్రక్రియలు. ఇంతటి మహత్తరమైన తెలుగుభాషా శిఖరం పరభాషా వ్యామోహంతో శిథిలమై, కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. తెలుగుభాష పట్ల చూపుతున్న నిర్లక్ష్యం, నిర్లిప్తత తెలుగుజాతి వారసత్వ సంపదను క్షీణింపచేస్తున్నది. ఆంగ్లభాషను అభ్యసించడంలో తప్పులేదు. అంతర్జాతీయ భాషగా ఉద్యోగావకాశాలకు వీలుగా మారిన ఆంగ్లభాషను నేర్చుకుంటూనే తెలుగు ప్రాభవాన్ని కొనసాగించాలి. బెంగాలీ, తమిళ, మరాఠీ, మలయాళ భాషలు తమ అస్థిత్వాన్ని కొనసాగిస్తున్నాయి. ఎన్ని మార్పులొచ్చినా, ఆంగ్ల ఆధిక్యత కొనసాగుతున్నా ఈ భాషలు తమ ఉనికిని, వైభవాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తున్నాయి. ఆంగ్లమే శరణ్యమని, ఆంగ్లబోధనతో ఇతర భాషలకు చెదలు పట్టించిన మెకాలే విధానాన్ని వంట బట్టించుకుని, మన మాతృభాష తెలుగును విస్మరించడం మనం కూర్చున్నకొమ్మను మనమే నరుక్కోవడం వంటిది. ఇకనైనా మేల్కొనాలి. తెలుగు ఘనతను చాటిచెప్పాలి. తెలుగు వైభవాన్ని పునరావృతం చేయాలి. ●

# అపహాస్యం అవుతున్న ఉత్తరకొరియా

కనుమ ఎల్లారెడ్డి

ఇటీవల కాలంలో ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహం ప్రయోగం చేస్తుండటం, అవి విఫలం కావడం తెలిసిందే. ఈ ప్రయోగాలు ఎందుకు చేస్తుంది అంటే కేవలం దక్షిణ కొరియాను భయభ్రాంతులను చేయడానికి ఈ నిఘా ఉపగ్రహాల ప్రయోగం జరిగి ఉండొచ్చు.ఉత్తర కొరియా ఈ విధంగా భయానికి గురిచేయడానికి కారణం అమెరికా, జపాన్, దక్షిణ కొరియా మొదలగుదేశాలు వాషింగ్టన్‌లో సమావేశం కావడం ఉత్తర కొరియా జీర్ణించుకోలేకపోతున్నది అనే విషయం స్పష్టం. ఈ దేశాలకు అమెరికా అండ ఉండటం కూడా ఉత్తర కొరియా మండిపడుతోంది. అందు నిమిత్తమే తన బలాన్ని చూపించుకోవాలనే మిషతో ఉపగ్రహాల ప్రయోగం చేస్తుందనేది స్పష్టం. ఈ నిఘా ఉపగ్రహాల వలన దక్షిణ కొరియాను ఇబ్బందులపాలుచేయడమే. ముఖ్యంగా అమెరికా, జపాన్, దేశాలు ఉత్తర కొరియా చేసే ప్రయోగాలను అంతగా లెక్కపెట్టవు. ఉత్తర కొరియా చేస్తున్న నిఘా ప్రయోగాలు ఐక్యరాజ్యసమితి తీర్మానాలను ఉల్లంఘిస్తోందని జపాన్ ప్రధాని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని అమెరికా కూడా ఖండించింది. ఉత్తర కొరియా అనవసరంగా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతుందని దేశాల మధ్య ఏవైనా సమస్యలు ఉంటే స్నేహపూర్వకంగా, దౌత్యమార్గాల్లో చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించింది. వాషింగ్టన్‌లో సమావేశం నిర్వహిస్తున్న తరుణంలోనే ఉత్తర కొరియా నిఘా ప్రయోగం చేయడం దాని స్వభావాన్ని తెలుపుతోంది. ఇది భయపెట్టే సంఘటన తప్పా మరేమికాదని ఆయా దేశాలు వ్యాఖ్యానించాయి. ఉత్తర కొరియా మొదటి ప్రయోగం విఫలమైన తరుణంలో,రెండోసారి కూడా విఫలమైంది.ఈ విషయం ఉత్తర కొరియా అంతరిక్ష కేంద్రం వెల్లడి చేసింది. రాబోయే అక్టోబర్ మాసంలో మూడవసారి ప్రయోగానికి సంసిద్ధమైనట్లు భోగట్ట. ఇలావరుస విఫల ప్రయోగాలతో ఉత్తర కొరియా రాకెట్లు విఫలం కావడం ఆ దేశానికే అంతుపట్టడం లేదు. సహజంగా శత్రుదేశమైనదక్షిణ కొరియా, ఉత్తర కొరియా పట్ల తీవ్ర నిరసన తెలియచేసింది. ఆ దేశ నిరసన వల్లే మా ప్రయోగాలు క్షీణించాయని ఉత్తరకొరియా భావిస్తోంది. నిఘా ఉపగ్రహం గతవారం విఫలమైంది. ఉత్తర కొరియా చేపట్టిన రాకెట్లు సాంకేతిక లోపం కారణంగా విఫలమైందని ఆ దేశ కె.సి.ఎన్.ఏ వార్తా సంస్థ తెలియచేసింది. ఉత్తర కొరియా చేపడుతున్న అణు,రాకెట్ ప్రయోగాలు జపాన్ కాని, అమెరికాను కాని, దక్షిణ కొరియాను కానీ ఏమి చేయలేవని ఆ దేశం తన ప్రాబల్యం, బలం చూపాలనే ధోరణి కనిపిస్తుందనేది స్పష్టంగా తెలుస్తోంది. ఎంత చేసినా ఉత్తర కొరియా, దక్షిణ కొరియాపై దాడి చేయాలని ఆ దేశాన్ని అస్థిరపరచాలని అక్కడ అభివృద్ధి జరగకూడదని తలంపుతోనే ఉంది. దక్షిణ కొరియాకు అండగా అమెరికా ఉండటం, మరోవైపు జపాన్ సైతం అండగా ఉండటంతో ఉత్తర కొరియా వెనక్కి తగ్గినట్లు కనిపిస్తూనే, తమ బలం అపారమని నిఘా ఉపగ్రహాల ప్రయోగం చేస్తుందనేది తెలుస్తోంది. ఏతావాత ఉత్తర కొరియా ఆసియా ఖండంలో తన ప్రాబల్యం చూపాలనే ధోరణిలో కనపడుతోంది. ఈ దిశలోనే అటు చైనాకు దగ్గర కావడం, ఇటు రష్యాకు స్నేహ హస్తం అందించడం చేస్తోంది.రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వలన ఎంతో నష్టం జరిగింది, జరుగుతున్నది. ఇది అన్ని దేశాలకు తెలిసిన సత్యం. ఇది చూసి కూడా దేశాలపై ఉపగ్రహ, అణుప్రయోగాలు చేయడం ఉత్తరకొరియాకు తగదు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో మూడోదేశం తలదూరిస్తే మాత్రం పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయి. ఏరికోరి యుద్ధం తెచ్చుకోవడం, అణుప్రయోగాలు చేయడం, ఉత్తర కొరియాకు తగదు. ఈ దిశలో ఉత్తర కొరియా చేపట్టిన ప్రయోగాలు విఫలమైనవి. కనుక ఏ ప్రమాదం లేదు.ఒకవేళ అవి విజయవంతం అయి ఉంటే ఉత్తర కొరియాకు అడ్డూఅదుపు ఉండేదికాదు. అది పేట్రేగిపోయి ఉండొచ్చు.నిఘా ఉపగ్రహం విఫలం అయినందుకు ఉత్తర కొరియా తగిన కారణాలు అన్వేషిస్తుంది. ఏమైనా ఉత్తర కొరియా నిఘా ప్రయోగాలు విఫలం కావడం విశ్వంలో అది అపహాస్యం లేదా అభాసుపాలు కావడం జరుగుతోంది. ఇంతటితో ఉత్తర కొరియా ప్రయోగాలు ఆపితే సరిలేకపోతే పరిస్థితులు భయానకంగా ఉంటాయి. ఉత్తర కొరియా ఇక ముందు ఇటువంటివి చేయకుండా ఏదైనా సమస్య ఉంటే దేశాల మధ్య సఖ్యతతో పరిష్కరించుకోవాలని, అణుప్రయోగాలు, ఉపగ్రహ నిఘాలు దాదాపు నిలుపుదల చేస్తుందని ఆశిద్దాం. ●

# పాఠశాలల్లో క్రీడలకు కొరవడుతున్న ప్రాధాన్యత

అంకం నరేష్

ఆకుపచ్చ మైదానాల నుంచి చిన్నారులను మెడబట్టి మార్కుల మాయాలోకంలోకి గుంజుకుపోతున్న సమకాలీన భారతంలో క్రీడలకు పూర్తిగా మంగళం పాడేసిన పాఠశాలలెన్నో ఉన్నాయి. వారానికి కనీసం రెండు పిరియడ్లు చిన్నారులకు వ్యాయామ విద్య నేర్పించాలన్న నిబంధన అత్యధిక బడుల్లో ఆచరణకు నోచుకోవడం లేదు. బట్టీ చదువులతో ర్యాంకులు తెచ్చుకునే తాపత్రయంలో ప్రైవేట్ విద్యాసంస్థలు పిల్లలను శారీరకంగా, మానసికంగా బలిష్టంగా తీర్చిదిద్దే వ్యాయామ విద్యకు కాలనిర్ణయపట్టికలో చోటు కల్పించడం లేదు. విద్యార్థులకు క్రీడలను ప్రాథమిక హక్కుగా గుర్తించాలంటూ 2018లో సుప్రీంకోర్టులో వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యం నేటికీ కార్యరూపం దాల్చలేదు. అలాగే దశాబ్దం క్రితం జాతీయ వ్యాయామ విద్య వినోద ప్రణాళిక రూపుదిద్దుకున్నా అది దస్త్రాల్లోనే మిగిలిపోతున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతి రోజున ప్రతి యేడాది క్రీడల దినోత్సవం జరుపుకుంటున్నాం. అన్నింట్లో గెలవడం ఆనందకరమే కానీ ఓటమి నుంచి నేర్చుకోవడం అంతకంటే అవసరం అన్న ఆయన స్ఫూర్తి మాటలు క్రీడాకారులందరికీ ఆచరణీయం. వ్యాయామ విద్యతో భావితరాన్ని బలోపేతం చేయాలని 1948లో తారాచంద్ కమిటీ సృష్టీకరించింది. తదానంతరం కుంజ్రు, సిడి దేశముఖ కమిటీలు దీన్ని సమర్థించాయి. ఆటలకు దూరమవుతున్న బాల్యం పోనుపోను మానసికంగా శారీరకంగా దుర్బలమవుతున్నది. ముఖ్యంగా ప్రభుత్వ బడుల్లో ఆటస్థలాలు, క్రీడా పరికరాలు, శిక్షకులు లేక కునారిల్లుతున్నాయి. అడ్డూఅదుపు లేకుండా సాగుతున్న పట్టణీకరణ పాఠశాల క్రీడా మైదానాలను మింగేస్తున్నది. దేశంలోని దాదాపుగా 40 శాతం పాఠశాలల్లో ఆటస్థలమే లేదు. పాఠశాల స్థాయిలో క్రీడలకు మార్కులు లేకపోవడం వల్ల వాటి పట్ల తల్లిదండ్రులు గాని విద్యార్థులు గాని ఆసక్తి చూపడం లేదు. శిక్షణ ఇచ్చే వ్యాయామ ఉపాధ్యాయుల కొరత వేధిస్తుంది. చాలా రాష్ట్రాల్లో ఐదో తరగతిలోపు ప్రాథమిక పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు లేవు. చాలా ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కావడం లేదు. కొన్ని రాష్ట్రాలలో క్రీడాభివృద్ధి సంస్థలు, ఆయా క్రీడా సంఘాలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారడం వల్ల ఆట గురించి ఏమాత్రం అవగాహన లేనివారు బంధుప్రీతి, పక్షపాతంతో దేశంలోని క్రీడలను పాతాళంలోకి తొక్కియ్యడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. 2019లో ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని



ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో వ్యాయామం, క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించింది. మూడేళ్లు గడిచినా ఆ ఉద్యమ స్ఫూర్తిని రాష్ట్రాలు అందిపుచ్చుకోలేదు. విద్యార్థులకు క్రీడలను ప్రాథమిక హక్కుగా గుర్తించాలంటూ న్యాయవాద విద్యార్థి క్రీడ పరిశోధకుడు కనిష్క పాండే 2018లో సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యందాఖలు చేశారు. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం సీనియర్ న్యాయవాది అయిన గోపాల్‌శంకర్ నారాయణను కోర్టు సహాయకుడిగా నియమించింది. ఆయన విద్యా, క్రీడలు తదితర రంగాల ప్రముఖులతో చర్చించి రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలతో సమగ్ర నివేదికను రూపొందించారు. కేవలం క్రీడలు అనే పదానికి పరిమితం చేయకుండా మొత్తంగా వ్యాయామ విద్యనే ప్రాథమిక హక్కుగా గుర్తించాలని ఎక్కువ మంది అభిప్రాయపడినట్లు తన నివేదికలో వివరించారు. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు ఆటలు తప్పనిసరి చేయాలని, ప్రతిపాఠశాలలో క్రీడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, క్రీడలను ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో రోజుకు 90నిమిషాల పాటు పిల్లలతో తప్పనిసరిగా ఆటలాడించాలని వ్యాయామ అక్షరాస్యత వృద్ధికి జాతీయస్థాయిలో ప్రత్యేక కార్యక్రమానికి రూపకల్పన తదితర సిఫార్సులతో ఈయన తన నివేదికను సమర్పించారు. అలాగే వ్యాయామ విద్యను విద్యావిధానంలో భాగంగా మార్చేందుకు నేషనల్ ఫిజికల్ లిటరేసి మిషన్‌ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. కానీ నేటివరకు అతని సిఫార్సులను అమలు కావడం లేదు. చదువులంటే కేవలం పుస్తకాలతో కుస్తీపట్టడంకాదు.బాలలసంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరుచును.ఆటలు ఆడటం ద్వారా బృంద స్ఫూర్తి, సహనం, చురుకుదనం,ఏకాగ్రత, పోరాటపటిమ, క్రమశిక్షణ, కొత్తగా లోచించడం వంటి లక్షణాలను పెంపొందించును. మన ప్రాచీన విద్యావిధానంలో వ్యాయామ,యుద్ధవిద్యలకుప్రముఖ స్థానం ఉండేది.విలువిద్య, వేట, కత్తిసాము, గుర్రపుస్వారి,వంటివి బాల్యం నుంచే పాఠాల్లో భాగమయ్యేవి. యోగ నేర్చుకోవడం విద్యార్థుల ప్రణాళికలో ఉండేది. ఫలితంగా పిల్లల్లో శరీరక దారుఢ్యంతోపాటు మానసిక దృఢత్వం అలవాడేవి. ప్రస్తుత విద్యావిధానంలో అవన్నీ భాగంకావాలి. నూతనంగా తయారు చేస్తున్న జాతీయ పాఠ్యప్రణాళిక చట్రంలో క్రీడలకు చోటు కల్పించి పక్కాగా అమలయ్యేలా చూడాలి. గోపాల్ శంకర్ నారాయణ నివేదిక సూచనలను దేశమంతటా అమలుపరచాలి. తెలంగాణలోని పాఠశాలల్లో వ్యాయామ విద్యను తప్పనిసరి చేస్తామన్న రాష్ట్రప్రభుత్వం ఆ దిశగా నూతన క్రీడావిధానాన్ని రూపొందించి అమలుపరచాలి. రోజుకుకనీసం గంటవ్యాయామం చిన్నారులకు చాలామేలు చేస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తున్నది. ఆ మేరకు పాఠశాలల్లో క్రీడా వసతుల కల్పన, పీఈటీల నియామకం జరగాలి. ●



విజయవాడ వార్త





# పిల్లల భవిష్యత్ మార్చనున్న 'జగనన్న విద్యాదీవెన'

అమరావతి, ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి: నేటితరం మరో 80 ఏళ్లపాటు ఆత్మవిశ్వాసంతో ప్రపంచంతో పోటీపడాలంటే వారి ప్రయాణాన్ని, వారి జీవిత ప్రమాణాన్ని ఈ రెండింటినీ మార్చే శక్తి ఒక్క విద్యకు మాత్రమే

- -విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాట
- -ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి సంబంధించి 9,32,235 మంది విద్యార్థులకు లబ్ధి
- -8,44,336 తల్లుల ఖాతాల్లో రూ.680.44 కోట్లు జమ
- -విద్యాదీవెన, వసతి దీవెన కింద రూ.15,600 కోట్ల ఆర్థికసాయం
- -విద్యాసంస్థల్లో వసతులు, బోధన బాగాలేకుంటే 1902కు ఫోన్ చేయండి

**-నగరి బహిరంగ సభలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి**

ఉందని సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అననఅనరు. ప్రతి పేదకుటుంబం భవిష్యత్ బాగుండాలనే సంకల్పంతో నాలుగేళ్లపాలనలోఅనేక కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ప్రతి పిల్లాడిని చెయ్యిపట్టుకుని పెద్ద చదువులు చదివించి, తద్వారా ఆ కుటుంబాలు పేదరికం నుంచి బయటకు రావాలని అడుగులు వేస్తున్నామని సిఎం జగన్ చెప్పారు. జగనన్న విద్యాదీవెనతో వందశాతం ఫీజురీయింబర్స్‌మెంట్ అందిస్తూ 9,32,235 మంది పిల్లలకు మంచి చేస్తూ నేరుగా బటన్‌నొక్కి 8,44,336 మంది పిల్లల తల్లుల ఖాతాల్లోకి రూ.680 కోట్లన నేరుగా జమచేస్తున్నామని సిఎం తెలిపారు. నగరిలో అమలు చేస్తున్న ఈ కార్యక్రమంతో విద్యాదీవెన పథకం ద్వారానే 26,98,728 మంది పిల్లలకు మంచి జరిగిస్తూ 24,53,389 మంది పిల్లల తల్లుల ఖాతాల్లోకి కేవలం ఈ ఒక్క పథకం ద్వారానే రూ.11,317 కోట్లను జమచేశామని



తెలిపారు. సోమవారం నగరిలోఏర్పాటు చేసిన బహిరంగసభలో సిఎం జగన్ మాట్లాడారు. నాలుగు సంవత్సవ కాలంలో ప్రతి ఐటిఐ విద్యార్థికి రూ.10వేల చొప్పున పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థికి రూ.15వేల చొప్పు, డిగ్రీ, మెడిసిన్, ఇంజనీరింగ్ తదితర కోర్సులు చదువుతున్న పిల్లలకు రూ.20వేలచొప్పున ఏడాదికి రెండు దఫాల్లో ఆ పిల్లల తల్లుల ఖాతాల్లో జమచేస్తున్నామని అన్నారు. జగనన్న వసతి దీవెన పథకంతో ఈ నాలుగేళ్ల కాలంలో రూ.4,275 కోట్లు ఆ పిల్లల పెద్ద చదువులకోసం వారి తల్లుల ఖాతాల్లో జమచేశామన్నారు.

పూర్తి వివరాలు మెయిన్‌లో

## అర్జీల పరిష్కారంలో ప్రజలు సంతృప్తి చెందేలా కృషి: జిల్లా కలెక్టర్

మచిలీపట్నం, ఆగస్టు28, ప్రభాతవార్త: స్పందన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా అధికారులను ఆదేశించారు. ఆయన సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమంలో భాగంగా సంయుక్త కలెక్టర్ డా.



అపరాజిత సింగ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ కిషోర్లతో కలిసి పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి ప్రజలు వివిధ ప్రాంతాల నుండి వ్యయప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని, వారు అందించే అర్జీలను అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూసేకరణ, జగనన్న పాల వెల్లువ, గృహ నిర్మాణం, ఉపాధిహామి, ప్రాధన్యతా భవనాల నిర్మాణం, జగనన్నకు చెబుదాం, తదితర అంశాలపై క్రమం తప్పకుండా సమీక్షిస్తున్నారని, వాటికి సంబంధించిన ప్రగతి నివేదికలు ప్రతి బుధవారం అందచేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమానికి జిల్లా కలెక్టరేట్ వి.సి హాల్ నుండి పలు శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కృష్ణాజిల్లా వ్యాప్తంగా 30,602 మంది విద్యార్థినీ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ కాబడిన రూ.25.35 కోట్ల మెగాచెక్కును జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జడ్‌పి ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, సోషల్ వెల్ఫేర్ డిడి షేక్ షాహిద్‌బాబు, బిసి కార్పొరేషన్ ఈఇ శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ షంసున్నీసా బేగంలు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అందచేశారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్‌ఇబి సూపరింటెండెంట్



మచిలీపట్నం, ఆగస్టు28, ప్రభాతవార్త:: కృష్ణాజిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరోకు నూతనంగా బదిలీపై వచ్చిన అడిషనల్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ జి.పాండు రంగారావు సోమవారం జిల్లా ఎస్పీ పి.జాషువాను జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఏలూరు నుండి బదిలీపై కృష్ణాజిల్లాకు వచ్చిన పాండురంగారావుకి ఎస్పీ అభినందనలు తెలియచేసి, అక్రమ ఇసుక రవాణా, నాటుసారా తయారీపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి, నాటుసారారహిత జిల్లాగా కృష్ణాజిల్లాను రూపుదిద్దడంలో కృషి చేయాలని సూచించారు.

## గని ఆత్కూరులో తెదేపా 'ఇసుక సత్యాగ్రహం'



కంచికచర్ల, ఆగస్టు28, ప్రభాతవార్త: కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామంలో సోమవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం ఇసుక సత్యాగ్రహం కార్యక్రమంలో భాగంగా విజయవాడ ఈస్ట్ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, టిడిపి నేతల బృందంతో కలిసి గని ఆత్కూరు ఇసుక రీచ్ సందర్శనకు తరలివెళ్లిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రిచ్‌కు వెళ్లకుండా అడ్డుకున్న పోలీస్ యంత్రాంగం కొంతసేపు ఉద్రిక్త వాతావరణం కొనసాగింది.ప్రభుత్వం వెంటనే స్పందించి ఇసుక రవాణాలను ఎక్కడికక్కడ ఉక్కుపాదంతో అణచి వేయాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

# వసూల్ రాజాలుగా బుక్ కీపర్లు!

వీరులపాడు, ఆగస్టు28, ప్రభాతవార్త: మండలంలోని డ్వాక్రా గ్రూపులను సమన్వయపరిచే కొంతమంది బుక్‌కీపర్‌లు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారారనే విమర్శలువస్తున్నాయి. డ్వాక్రా సంఘాలు నుండి డబ్బులు వసూలు చేసుకునేందుకు ఒక్కొక్క పథకానికి ఒక్కో రేటు నిర్ణయించి కొంతమంది బుక్ కీపర్లు వసూళ్లకు తెగబడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బ్యాంకుల నుండి డ్వాక్రా సంఘాలకు రుణాలు మంజూరు చేసే విషయంలో ఒక్కో గ్రూపు నుండి ఐదు వేల నుండి 10,000 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. మహిళలు స్వయం ఉపాది చేసుకోవాల నుకునే వ్యాపారాలకు ప్రభుత్వం చేయూతగా పలు పథకాల పేర్లతో అతి తక్కువ నామమాత్రపు వడ్డీకి డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇస్తుంటాయి. ఈ రుణాల మంజూరు విషయంలో కొంతమంది బుక్‌కీపర్లు మామూళ్ల కోసం జలగల్లా పీడిస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోయినా, ఎవరికైనా చెపి ్వనా ప్రభుత్వం నుండి వచ్చే పలు సబ్సిడీలు పథకాలు రాకుండా చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పలు గ్రామాల డ్వాక్రా మహిళలు ఆరోపిస్తున్నారు. మూడు సంవత్సరాలకొకసారి బుక్ కీపర్లను బదిలీ చేయవలసి ఉన్నా, ఉన్నచోట కాసుల వర్షం కురుస్తుండడంతో రాజకీయ పలుకుబడి ఉపయోగించి పది సంవత్సరాలకు పైగా ఒకేప్రాంతంలో బుక్ కీపర్లుగా కొనసాగుతున్నారని అంటున్నారు.

**-డ్వాక్రా గ్రూపులపై మామూళ్ల కోసం ఒత్తిడి..**
**-సమస్యలను వివరిస్తే విచారించి చర్యలు తీసుకుంటాం: ఎపిఎం వివరణ**

దీనిపై ఎపిఎం యెహోషువాను వివరణ కోరగా.. సిసిలు గాని, బుక్ కీపర్లు గాని ఎవరైనా డ్వాక్రా గ్రూపుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు వెంటనే వెలుగు కార్యాలయంలో తనను నేరుగా సంప్రదించి తన దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఒకేచోట బుక్‌కీపర్లుగా విధులు చేస్తున్న వారి విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

### ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా
# అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం



విజయవాడ కార్పొరేషన్ ఆగస్టు 28, ప్రభాతవార్త: విజయవాడ పిడబ్ల్యుడి గ్రౌండ్స్‌లో సుమారు రూ.400 కోట్లతో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతి వనం పనులు ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిదు ్దతున్నామని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన స్వరాజ్య మైదానంలో నిర్మాణంలో

**: విఎంసి కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

ఉన్న డాక్టర్ బాబా సాహెచ్ అంబేద్కర్ విగ్రహ స్మృతి వనం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మృతివనం పనులు పూర్తి కావచ్చాయని నవంబరు 26న విగ్రహాన్ని ప్రారంభించడానికి పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రపంచ సందర్శకులకు సైతం వేదికవనున్న ఈ విగ్రహ స్మృతివనం పనులను సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూ పలు సూచనలు చేస్తున్నారన్నారు. డిజిటల్ మ్యూజియం,మినీ థియేటర్ నిర్మాణపు పనులు పూర్తిగావచ్చాయని లైటింగ్, గ్రానైట్,పాత్‌వే,వాటర్ ఫౌంటైన్,వెహికల్ పార్కింగ్,ఎలక్ట్రిసిటీ పనులు,ల్యాండ్ స్కేపింగ్,గ్రీనరీ సుందరీకరణ తదితర పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించామన్నారు. నిర్మాణ పనులను రానున్న రెండు నెలల్లో పూర్తి చేసి ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ విగ్రహ పరిశీలనలో ప్రాజెక్ట్ మేనేజర్లు కె.కృష్ణమోహన్,జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా హజరత్ ఖాదర్‌వలీ బాబా ఉరుసు



ఎ కొండూరు, ఆగస్టు28, ప్రభాతవార్త:విజయనగరంలో వేంచేసివున్న హుజూర్ హజరత్ షహెన్‌షా బాబా హజరత్ ఖాదర్ ఔలియా (ర.అ) హాఫెర్లీ (అర్థ సంవత్సరం) ఉర్సు మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని నీఖీబుల్ ఔలియా అలుపెరుగని అన్నదాత హజరత్ అతావుల్లా బాబా వారి దివ్య ఆశీస్సులతో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్, బాబె ఎ బాగ్దాద్ షరీఫ్ పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ విజయనగరం దర్గా అండ్ దర్బార్‌కు అతావుల్లా బాబా బొగ్దాది బాబా వారి భక్తులతో వెళ్లి దర్గాలో చాదర్‌ను పట్టించి ఉర్సును అత్యంత భక్తిశ్రద్ధలతో విజయనగరం దర్గా అండ్ దర్బార్ పీఠాధిపతి డాక్టర్ ఎండి ఖలీల్ బాబుతో కలిసి ఘనంగా నిర్వహించారు.

## 'ఇసుక దోపిడీతో కార్మికులు, ప్రజల కష్టాలు'



ఎ కొండూరు,ఆగస్టు28, ప్రభాతవార్త: ఎపి స్టేట్‌లో అధికార వైసిపి ఇసుక దోపిడికి పాల్పడుతుందని దీనివల్ల వివిధ రకాల కార్మికులు పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం ఇసుక డంపింగ్ స్టాక్ పాయింట్ వద్ద మాజీ మంత్రి మైలవరం మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమామహేశ్వరరావు, తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ శావల దేవదత్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సోమవారం నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. సిఐ, ఎస్సై రంగప్రవేశం చేసి టిడిపి శ్రేణులను అడ్డుకోవడంతో వీరిద్దరి మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకోవడంతో మాజీ మంత్రి ఉమా, దేవదత్ శ్రేణులు కార్యకర్తలు పోలీసుల జులుం నశించాలి. వైసిపి ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశ్యారు. పోలీసులు మాజీ మంత్రి ఉమా, దేవదత్ పలువురిని అరెస్ట్ చేసి అనంతరం విడుదల చేశారు. ఈ ఇసుక దోపిడీపై ఈ నెల 28, 29, 30 తేదీల్లో టిడిపి ఆధ్వర్యంలో నిరసన ఆందోళన జరుగుతుందని పార్టీశ్రేణులు తెలిపారు.

## లంచం తీసుకుంటూ ఏసిబికి పట్టుబడిన అధికారులు



మచిలీపట్నం, ఆగస్టు28, ప్రభాతవార్త: రూ.90 వేలు లంచం తీసుకుంటూ యాంటీ కరప్షన్ బ్యూరో అధికారులకు పట్టుబడిన పిపి జరబాల విజయలక్ష్మి, ఎక్సైజ్ కానిస్టేబుల్ బాలకృష్ణలు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భార్యాభర్తలు రాజీపడిన 498.ఎ కేసుకు సంబంధించి విచారణ చేయడానికి గానూ పిపి విజయలక్ష్మి ఆ భార్యాభర్తలను రూ.1 లక్ష అడుగగా.. వారు సోమవారం రూ.90 వేలు ఇస్తున్న సమయంలో ఏసిబి వారు ఆకస్మాత్తుగా తనిఖీ చేపట్టడంతో సాక్షాలతో సహా నిందితులు దొరకడంతో ఏసిబి అధికారులు కేసు నమోదు చేశారు.

## ఫిర్యాదులకు సంతృప్తికర పరిష్కారం

విజయవాడ కార్పొరేషన్,ఆగస్టు 28,ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు సంతృప్తికర పరిష్కారాలనందించాలని,సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ రూంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన కార్యక్రమంలో ఆయన 21 ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. సోమవారం అందుకున్న



ఫిర్యాదుల్లో పట్టణ ప్రణాళిక-7,ఇంజనీరింగ్-5,ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి)-6,పబ్లిక్ హెల్త్-2,ఎస్టేట్ విభాగం-1 అర్జీలను స్వీకరించారు. సర్కిల్-3 కార్యాలయంలో పట్టణ ప్రణాళికా విభాగం-1,ఇంజనీరింగ్-2,అర్జీలను జోనల్ కమీషనర్లు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,సిటీ ప్లానర్ జివిజిఎస్‌వి ప్రసాద్,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) డి.వెంకటలక్షి ,అకౌంట్స్ ఆఫీసర్ సింహమూర్తి,బయోలజిస్ట్ సూర్యనాయక్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర్,మేనేజర్ బి.శ్రీనివాసరావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విగ్రహాలను సముచిత స్థానంలో ప్రతిష్టిస్తాం

నందిగామ, ఆగస్టు28, ప్రభాతవార్త: నందిగామ గాంధీ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ త్వరలోనే గాంధీ సెంటర్ అభివృద్ధిపనులు చేపడతామని అన్నారు. గాంధీ సెంటర్‌లో తొలగించిన విగ్రహాలను సముచిత స్థానంలో ప్రతిష్టిస్తాం.. విగ్రహాల ఏర్పాటుతో



నందిగామ సెంటర్ ఐకానిక్‌లా రూపుదిద్దుకుంటుందన్నారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులకెక్కిన గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తాం. మా హయాంలో నందిగామ నూతన రూపును సంతరించుకోవడం సంతోషంగా ఉంది. పట్టణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్నామని, రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే నందిగామ నవ నందిగామగా మారుతుంది. గత 30 ఏళ్ల నుండి నందిగామ గాంధీ సెంటర్ అభివృద్ధి చెందలేదు. పట్టణంలో ట్రాఫిక్ కష్టాలను తొలగించాలన్నదే మా ప్రధాన ఉద్దేశ ం. స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**
రీజనల్ ఆఫీసు, విజయవాడ

**బంగారు నగలు వేలము ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు ఆభరణములు తనఖా పై బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు తెలియపరచిన దర్శిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ ప్రకటన ఖర్చు ఖాతాదారుడు భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (RBI నిబంధనలు) బ్యాంకు నిబంధనల ప్రకారం (KYC) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు **తేది: 14-09-2023, మ॥3.00 గం॥లకు వేలం జరుగు సమయమునకు ఒక గంట ముందుగా** పేరు నమోదు చేసుకొనవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి సంపూర్ణ అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకీ పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

| వ. నెం | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు | ఎన్‌పిఏ/ఓవర్ డ్యూ తేది | బకాయి మొత్తం (రూ.లలో) | బంగారం బరువు (గ్రా.లలో) |
|---|---|---|---|---|---|
| **వేలం తేది & సమయం: 14.09.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: గన్నవరం బ్రాంచ్, గన్నవరం, ఫోన్: 08676-253435** | | | | | |
| 1 | 60360600004770 | మాకుల విష్ణువర్ధనరావు | 10-04-2023 | 2,58,684/-+వడ్డీ | 80.6 |
| 2 | 60360600004771 | మాకుల విష్ణువర్ధనరావు | 10-04-2023 | 1,77,864/-+వడ్డీ | 55.6 |
| **వేలం తేది & సమయం: 14.09.2023, మ॥ 3 గం॥లకు, వేలం జరుగు ప్రదేశం: జగ్గయ్యపేట బ్రాంచ్, జగ్గయ్యపేట, ఎన్‌టిఆర్ జిల్లా., ఫోన్: 08654-226671** | | | | | |
| 1 | 45170600013575 | నందిగం రోజారాణి | 10-05-2023 | 1,03,496/-+వడ్డీ | 31 |
| 2 | 45170600012903 | కోట నవీన్ | 03-06-2023 | 32,967/-+వడ్డీ | 10.4 |
| 3 | 45170600013632 | హనుమాన్ కుమార్ పండలనేని | 05-06-2023 | 66,845/-+వడ్డీ | 23.7 |
| 4 | 45170600013630 | హనుమాన్ కుమార్ పండలనేని | 05-06-2023 | 37,474/-+వడ్డీ | 16.6 |

తేది: 28-08-2023 సం/- బ్రాంచ్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ బరోడా

## బుర్రిపాలెంలో ప్రారంభమైన భవిష్యత్ గ్యారెంటీ ప్రచారం

**తెనాలి, ఆగస్టు 28, ప్రభాత వార్త :** నాటి ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయని, భవిష్యత్తుకు గ్యారెంటీ కోసం మరలా చంద్రబాబు నాయకత్వాన్ని బలపర్చడమే సరైన మార్గమని చంద్రబాబు ప్రభుత్వం ద్వారా రానున్న రోజుల్లో వనగూరే ప్రయోజనాలను ప్రజలు అర్థం చేసుకోవాలని కరపత్రాలతో బుర్రిపాలెం గ్రామంలో భవిష్యత్ గ్యారెంటీ ప్రచార సోమవారం ప్రారంభించారు. మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేస్తూ, ఇటీవల మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టో సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు నాయకత్వంలో పలువురు పార్టీ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పేదంటి పెళ్ళి కూతురికి ఆలపాటి పెళ్ళి కానుక ఓ అద్భుతం


**తెనాలి, ఆగస్టు 28, ప్రభాత వార్త :** పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా నియోజకవర్గంలో పేద వర్గాలకు చెందిన కుటుంబాల్లో జరిగే పెళ్లిలకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అందించే పెళ్లి కానుక ఆ కుటుంబాలకు ఒక అద్భుత అవకాశమని 14వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి దొప్పలపూడి శ్యామ్ అన్నారు. సోమవారం 14వ వార్డు వాస్తవ్యులు కొండపర్తి సూర్యప్రకాశరావు కుమార్తె స్వాతి వివాహ సందర్భాన్ని పురస్కరించుకుని పెళ్లి కుమార్తెకు ఆలపాటి రాజా పెళ్లి కానుకగా పంపిన తాళిబొట్టును స్థానిక పార్టీ నాయకులు చీర, సారెతో పెళ్లి కుమార్తెకు అందజేశారు. ఈ సందర్భంగా 14వ వార్డు పార్టీ ఇన్‌ఛార్జి శ్యామ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జూన్ నెల నుండి తెనాలి నియోజకవర్గంలో తెలుగింటి ఆడపడుచులకు మంగళ ప్రదానం పేదంటి పెళ్లి కుమార్తెలకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అందించే పెళ్లి కానుక నియోజకవర్గంలో చర్చనీయాంశమైందన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా పేదంటి పెళ్లి కుమార్తెలకు ఆ సామాజిక వర్గ సాంప్రదాయ ప్రకారం ఉంగరం లేదా మంగళసూత్రం అందించడం నియోజకవర్గంలో ఒక శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ దివి అనిత, రాము, సత్యం, పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఇసుక..మట్టి..బుసక అక్రమ దోపిడీ ఆపకపోతే అడ్డుకుంటాం


### మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర, అగష్టు 28 ప్రభాతవార్త:** ఇసుక..మట్టి..బుసక అక్రమ దోపిడీ ఆపకపోతే అడ్డుకుంటామని మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇసుకరీచ్‌ల పరిశీలన పిలుపు మేరకు రాజేంద్రప్రసాద్.టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలసి సోమవారం నందివెలుగు నుండి హనుమాన్‌పాలెం ఇసుకరీచ్‌ల వరకు బారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.దారి మధ్యలో కొల్లిపర సమీపంలో ఏర్పాటు చేసిన ఇసుక డంపింగ్ యార్డును...వల్లభాపురం డంపింగ్ యార్డును పరిశీలించి నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ అక్రమ ఇసుక తవ్వకాలు ఆపాలని గతంలోనే ప్రభుత్వాన్ని డిమాండ్ చేసామన్నారు.ప్రభుత్వం ఇప్పటి వరకు అక్రమ తవ్వకాలపై లెక్కలు చూపాలన్నారు.రాష్ట్రంలో 56 నియోజకవర్గాలలో 470 ఇసుకరీచ్‌లు ఏర్పాటు చేసిందన్నారు.వాటి ద్వారా డంపింగ్ యార్డులను ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాలకు ఇసుకను తరలిస్తుందన్నారు.ఇసుక ధరలు పెంచి సామాన్యుడు..పేదలపై భారం మోపారన్నారు.ఇసుక మాఫియా ద్వారా వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా లక్షల కోట్లు దోచుకుందన్నారు.అక్రమ ఇసుక..బుసక,మట్టి రవాణాను టీడీపీ ఆద్వర్యంలో అడ్డుకుంటామన్నారు.పేదలు ఇళ్ళ నిర్మాణాలకు మెరక వేయాలనే వంకతో బుసకకు అనుమతులు తీసుకుని అర్ధరాత్రి సమయాలలో ఇసుకను తవ్వకాలు చేసి దోచుకోవటం పరిపాటిగా మారిందన్నారు.అక్రమ తవ్వకాలు ఆపకపోతే నిత్యం అడ్డుకుంటామని రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,ఆళ్ళ వీరారెడ్డి,కొల్లి కోటిరెడ్డి,కొల్లి శివరామిరెడ్డి,మొవ్వా రాజా,పాలడుగు సుబ్బారావు,దాసరి నర్సయ్య,తాతా ఆంజనేయులు,పాలడుగు జోగేంద్ర,ఆళ్ళ సురేష్‌రెడ్డి,ఉప్పల రమేష్‌రెడ్డి,బొమ్ము శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వడ్లమూడిలో ఘనంగా డివిసి హాస్పిటల్ 5 వ వార్షికోత్సవం

**పొన్నూరు,అగష్టు 28 ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం వడ్లమూడిలో డివిసి హాస్పిటల్,రీసెర్చ్ సెంటర్ 5 వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ మోకాలి రీప్లేస్మెంట్ స్పెషలిస్టు,డాక్టర్ గూడూరు జగదీస్,ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ రవిబాబు,ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజ హాజరయ్యారు.వార్షికోత్సవ సభకు దూళిపాళ్ళ నరేంద్రకుమార్ అద్యక్షత వహించారు.డివిసి హాస్పిటల్స్ సిఓఓ డాక్టర్ కరణం నవీన్ ఆసుపత్రి వార్షిక నివేదికను ఆవిష్కరించడంతో వేడుక ప్రారంభమయింది.సిఓఓ నివేదికలో డివిసి హాస్పిటల్ ఐదు సంవత్సరాల ప్రయాణాన్ని అందిస్తున్న విస్తృత సేవల గురించి ఆసుపత్రి యొక్క సమగ్ర నివేదికను అందించారు.ప్రముఖ ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ రవిబాబు,డాక్టర్ శైలజ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇంత గొప్ప ఆసుపత్రిని చూసి ఆశ్చర్యపోయానని,గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి ఇంత గొప్ప సేవలు అందిస్తున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని వారు ప్రసంసించారు.ఆసుపత్రి నిర్వహణ తీరును మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి తెలిపారు.మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ డివిసి హాస్పిటల్‌తో తనకున్న అనుబంధాన్ని వివరించారు.5 సంవత్సరాల ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.2020లో ప్రపంచాన్ని కుదిపేసిన కోవిడ్ మహమ్మారి నుంచి పేషంట్లను కాపాడటంలో వైద్యులు చూపిన చొరవ మరువలేనిదని,కోవిడ్ సమయంలో విధులు నిర్వహించిన ప్రతిఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.విడిసి ట్రస్ట్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## స్పందన కార్యక్రమంలో మండల అధికారులు

**మేడికొండూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మేడికొండూరు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు సమస్యలతో కార్యాలయానికి తరలి వచ్చారు. సోమవారం మండలంలోని వివిధ శాఖాధికారులు అందరూ తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వీడియో సమావేశానికి హాజరవుతారని, మండలంలోని ప్రతి ఒక్క అధికారి సోమవారం అందుబాటులో ఉంటారని తెలిసి ప్రజలయొక్క సమస్యలతో కార్యాలయానికి వచ్చి అర్జీల రూపంలో అధికారులకు తమగోడు తెలుపుకున్నారు.వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేశారు.కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి కుంచం ప్రభాకర్‌రావు,ఈఓపిఆర్డి రవికుమార్,డిప్యూటీ తహసీల్దార్ కుంభా శ్రీనివాసరావు,వివిశ శాఖాధికారులు పాల్గొన్నారు.



## 31న జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు

**గుంటూరు స్పోర్ట్స్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదిన బి.ఆర్.స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ జట్టు ఎంపికలు జరుగుతాయని సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ తెలిపారు.అండర్–14,16,18,20,23బాలబాలికల విభాగంలో ఎంపికలు జరుగుతాయని తెలిపారు.ఈ ఎంపికల్లో నుంచి జిల్లా అథ్లెటిక్స్ జట్టును ఎంపిక చేసి సెప్టెంబర్ 21నుంచి 23వరకు ఏలూరులో జరిగే ఎపి స్టేట్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.అసక్తిగల క్రీడాకారులు 31వ తేది ఉదయం 9గంటలకు బి.ఆర్.స్టేడియంలో ఆధార్‌కార్డు,వయస్సు ధృవీకరణ పత్రంతో రిపోర్టు చేయాలని ఆయన కోరారు.


# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన

**రేపల్లె, ఆగస్టు 28, ప్రభాతవార్త :** గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల లో విశేష స్పందన లభిస్తుందని రాజ్యసభ సభ్యులు బాపట్ల జిల్లా వైసిపి అధ్యక్షులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని నగరం మండలం దూలిపూడి, నిజాపట్నం మండలం కల్లిపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లేందుకు అర్ధం, పర్ధం లేని మాటలన్ని మాట్లాడుతున్నారని ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిల్లో లేరన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు వయస్సు మీద పడటంతో పదవీలేక అభద్రత భావానికి లోనై ప్రజలను తప్పుద్రోవ పట్టించేందుకు బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారంటి అంటూ ప్రజలను మభ్యం పెట్టేందుకు సెప్టెంబర్ 1 నుండి ప్రజలలోకి వెళ్తామని ప్రకటనలు చేస్తున్నారని బాబుకే షూరిటి లేదు.... ప్రజలకు ఏం గ్యారంటీ ఇస్తారని ఆయన ప్రశ్నించారు. బాబు హయాంలో ఇసుక మాఫియా దోపిడి చెలరేగిందని ఇసుక మాఫియాను కట్టడి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు కనిపిస్తున్నాయన్నారు. ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశ పెట్టి ప్రతి పేద విద్యార్థి ఇంగ్లీషు మీడియం చదువుకునేలా కార్పొరేట్ విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. విద్యాదీవెన పథకం ద్వారా విద్యార్థులకు పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్ అందచేస్తున్న ప్రభుత్వం వైయస్ఆర్ ప్రభుత్వమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఓ మహిళ ముందుకొచ్చి తనకు జగనన్న ప్రభుత్వంలో వివిధ పథకాల ద్వారా రూ.4.70లక్షలు లబ్ధి చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలశ్రీకృష్ణయ్య, జెడ్పిటిసి మెంబర్ నర్రా సుబ్బయ్య, మోపిదేవి వెంకటహరినాద్‌బాబు, ప్రసాదవాసుదేవ, తుంగల శ్రీనివాసరావు, పెద్దపల్లి జాన్‌హనుక్, షేక్.సుభాని, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ అమరవీరులకు ఘన నివాళి

**రేపల్లె, ఆగస్టు 28, ప్రభాతవార్త :** విద్యుత్ ఉద్యమంలో 2000 సంవత్సరంలో పోలీసు కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలకు విద్యుత్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి సిపియం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం సిపియం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ 1991 నూతన ఆర్థిక సంస్కరణలు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసే దానిలో భాగంగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం సుమారు 1000 కోట్ల మేర విద్యుత్ చార్జీల భారాలు ప్రజలమీద పడేవిధంగా పెంచినప్పుడు వామపక్ష పార్టీలు మూడు నెలల పాటు అనేక రూపాల్లో పోరాటాలు నిర్వహించి చివరకు 2000 సంవత్సరం ఆగస్టు 28వ తేదీ ఛలో హైదరాబాద్ నిర్వహిస్తే అప్పటి ప్రభుత్వం నిర్వహించిన పోలీసు కాల్పుల్లో వందలాది మంది గాయాలపాలయ్యారన్నారు. రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలు ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని నేటికి 23 సంవత్సరాలు పూర్తయిందన్నారు. విద్యుత్ అమరవీరుల పోరాటాలు వృదా కావని వారి పోరాట ఫలితం రాష్ట్రంలో ఏడేళ్ళు పాటు విద్యుత్ చార్జీలు పెంచలేదని ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం సర్దుబాటు చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ఎప్పుడు పడితే అప్పుడు చార్జీలు పెంచుతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు పెంచాలని, సంస్కరణలు అమలు చేయాలని, నూతన విద్యుత్ పాలసీని ముందుకు తీసుకొచ్చారన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ పాలసీపై సిపియం పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు కె.ఆశీర్వాదం, లక్ష్మణ్‌రావు, ధర్మరాజు, శ్రీనివాసరావు, సిహెచ్ అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.



## మాలల అభ్యున్నతికి మాల ఐక్యసేవా సమితి కృషి

### -వ్యవస్థాపక అధ్యక్షుడు బండ్లమూడి స్టాలిన్‌బాబు

**గుంటూరు విద్య, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మాలల అభివృద్ధి అభ్యున్నతికి మాల ఐక్య సేవా సమితి కృషిచేస్తుందని మాల ఐక్య సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్‌బాబు పేర్కొన్నారు.సోమవారం గుంటూరు డాక్టర్ అంబేద్కర్ భవన్‌లో మాల ఐక్య సేవా సమితి ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు,కర్రా హనోక్ బెంజిమన్,విప్పర్ల భాస్కర్ పాల్గొని ప్రసంగిస్తూ ఈ రాష్ట్రంలో రోజు రోజుకు మాలల ఐక్యత లేకపోవడం వల్ల అధికార పార్టీ నాయకులు,అగ్రవర్ణ నాయకులు దాడులు చేయడం పరిపాటిగా మారిపోయిందని ఈ రాష్ట్రంలో మాలలు ఐక్యతగా ఉన్నప్పుడే మాల మీద దాడులు ఆగుతాయని ఆ దిశగా మాలలు అందరూ రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో మాలల మీద జరుగుతున్న అరాచకాలపై మాటకు మాట,దెబ్బకు దెబ్బ దాడులకు ప్రతి దాడులు చేస్తూ ప్రతిఘటిస్తేనే దాడులు ఆగుతాయని ఆదిశగా పనిచేసేందుకు మాల ఐక్యసేవా సమితి ముందుకు సాగుతుందన్నారు.దాడులు జరిగినప్పుడు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదుచేస్తున్నారే తప్ప వారికి సరైన న్యాయం జరగటం లేదని రాజకీయ నాయకులు వారి స్వార్థ రాజకీయాల కోసం ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ బాధితులకు అన్యాయం జరుగుతున్న సందర్భంలో మాల ఐక్య సేవా సమితి తరుపున ఈ నిర్ణయం తీసుకున్నట్లు బండ్లమూడి స్టాలిన్‌బాబు తెలిపారు.అనంతరం బండ్లమూడి స్టాలిన్‌బాబు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తన్నీరు ప్రసన్నకుమారి,ఉద్యోగుల విభాగం అధ్యక్షులుగా మేళం సునీల్ ప్రకాష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అక్కల వీరప్రసాద్,రాష్ట్ర కార్యదర్శి గోన మరిమయ్య,యువజన విభాగం అధ్యక్షులుగా నూకతోటి ఆనంద్,ముఖ్య సలహాదారునిగా డేవిడ్ విలియమ్స్,సలహాదారుగా చిన్నం డేవిడ్,జిల్లా అధ్యక్షులుగా గుడిపూడి బాబు,జిల్లా ఉపాధ్యక్షులుగా మంచాల భాగ్యరాజ్,జిల్లా కార్యదర్శిగా గుమ్మడి చిన్న,మహిళా జిల్లా కార్యదర్శిగా ఆదిలక్ష్మి,నగర అధ్యక్షులుగా గజ్జి అరవింద్ బాబును ప్రకటించారు.రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి జిల్లా కమిటీలను ఏర్పాటుచేసి మాలల అభివృద్ధి అభ్యున్నతికి అవసరమైన భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు బండ్లమూడి స్టాలిన్ బాబు తెలియజేశారు.కార్యక్రమంలో మహిళలు,యువకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**గుంటూరు క్రైమ్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫిజ్ స్వయంగా తెలుసుకొని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాది దారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్టపరిధిలో ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని స్పందన పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు.స్పందన కార్యక్రమంలో ఎక్కువగా ఆస్తి వివాదాలు,కుటుంబ కలహాలు,అదనపు కట్నం కోసం భర్త/అత్తారింటి వేదింపులు,ఉద్యోగ మోసాలు,భూవివాదాలు,ఆర్థిక మోసాలు,సైబర్ నేరాలు,సంబంధిత సమస్యలతో ఎస్పీ కార్యాలయానికి వచ్చారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్‌తోపాటు క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్,దిశ సిఐ బెల్లం శ్రీనివాసరావు,ఎస్పీ సిసి శ్రీనివాసరావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏపి శాపంలా ఇసుకదందా

### రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇసుక దందా


**బాపట్ల ఆగస్టు28,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత ఇసుక దందాలతో అ పార్టీ నాయకులు కోట్లు గడిస్తూ ప్రకృతిని సర్వనాశనం చేస్తున్నారని బాపట్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిదిలోని కొత్తపాలెంగ్రామంలో కో అపరేటీవ్ సోసైటీ భూముల్లో ఇసుక అక్రమ దందా జరుగుతున్న ప్రాంతాన్ని సోమవారం ఆయన పరిశీలించి అక్కడ జరుగు తున్న దందా గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నీటి వనరులు ఎక్కువగా ఉన్నాయి అందువలన పేద రైతులు కూరగాయలు,ఆకు కూరలు పండించుకొవడం కోసం కో అపరేటీవ్ సొసైటీ భూములు ఇవ్వడం జరిగిందన్నారు. కాని బాపట్ల వైసిపి నాయకులు రైతులు వద్ద నుంచి అక్రమంగా భూములు లాక్కొని ఇసుక వ్యాపారం చేయడం దారుణమన్నారు. ప్రకృతి వనరుల దోపిడి జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు డబ్బు మత్తులో జోగుతూ అధికార పార్టీకి ఊడిగం చేస్తున్నారని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దందా మీద తెలుగుదేశం పార్టీ పోరాటం కొనసాగిస్తామన్నారు. అవసరమైతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌కి వెళ్లి అయినా అపుతామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ లో భవన నిర్మాణాలకు ఇసుక ఉచితంగా అందిస్తే ఈ ప్రభుత్వంలో అందినకాడకి దోచుకుంటు నిర్మాణ రంగం మీద పెనుభారం మోపారన్నారు. తక్షణమే ప్రభుత్వ స్పందించి రాష్ట్రంలో జరుగుతున్న ఇసుక దందా ను అపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జి.శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, కె.సాంబమూర్తి,రాజు,కావూరి శ్రీనివాసరెడ్డి,ఇనగంటి గాంధీ,గుడిపల్లి సాంబశివరావు,ఫరీద్ మస్తాన్,కొల్లూరి వెంకటరావు,మందపాటి అంద్రేయ,పరిశా రమేష్‌గౌడ్, సూరగాని శేఖర్,బొడ్డు గోవింద్,అమృతరాజు,కుంచాల సుబ్రమణ్యం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు


### స్పందనలో 47 పిర్యాదులు

**బాపట్ల ఆగస్టు28,ప్రభాతవార్త :** ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ అధ్వర్యంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్పందన కార్యక్రమంలో మొత్తం 47 మంది తమ సమస్యలతోకూడిన అర్జీలను అందించారు.ఈ స్పందనలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చేసిన మోసాల గురించి,కుటుంబ కలహాలు,ఆస్తీ తగాదాలు,భూవివాధాలు,ఆర్ధికపరమైన అంశాలు,ఇతర సమస్యలతో కూడిన ఆర్జీలు పిర్యాదు దారులు అందించారు.పిర్యాదుదారులనుంచి అర్జీలను ఎస్పీ వకుల్ జిందాల్ స్వయంగా స్వీకరించి పిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.,ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ కొంతమంది స్వార్ధ పరులు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశ చూపి వారి నుంచి లక్షల్లో నగదు వసూలు చేసి మోసం చేస్తున్నారన్నారు. వారి మాయమాటలు నమ్మి ఎంతో మంది యువత మోసపోతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఉద్యోగాల నియామకాలు జరుగుతాయన్నారు. దళారులు చెప్పె మాయ మాటలు నమ్మి మోసపోవద్దని యువతకు,నిరుద్యోగులకు సూచించారు.ఎవరైనా మీ వద్దకు వచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు అడుగుతూ ఉంటే వారి గురించిన సమాచారాన్ని సంబందిత పోలీస్‌స్టేషన్‌లో గాని 100,112లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్,స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ మాలకొండయ్య,ఇతర పోలీస్ అధికారులుపాల్గొన్నారు.



## జగనన్న ప్రభుత్వంలో డొంకరోడ్లకు మోక్షం

**మేడికొండూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** జగనన్న ప్రభుత్వంలో డొంకరోడ్లకు మోక్షం కలిగిందని మేడికొండూరు మండల జెడ్పిటీసి సభ్యులు కందుల సిద్దయ్య అన్నారు.మండల కేంద్రమైన మేడికొండూరు వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జగనన్న ప్రభుత్వంలో మండల పరిధిలోని డోకిపర్రు,మంగళగిరి పాడు గ్రామాల్లో డొంకరోడ్లకు మోక్షం కలిగిందని రూ.19లక్షలతో డోకిపర్రు నుంచి విసదల అడ్డరోడ్డు వరకు డొంకరోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు.అదేవిధంగా గత 49సంవత్సరాల నుంచి కైలాసగిరి కొండ మార్గానికి తారురోడ్డు మోక్షం కలగలేదని,జిల్లా పరిషత్ నిధుల తోటి రూ.11లక్షల వ్యయంతో తారురోడ్డు నిర్మాణం జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెరహేనీ క్రిస్టినా ఆధ్వర్యంలో నిర్మించడం జరిగిందన్నారు.అదేవిధంగా మంగళగిరిపాడులో గ్రామ పంచాయితీ నిధులతో డొంకరోడ్లకు శంకుస్థాపన చేసి వాటి పనులను నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో మండలంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నాయని ప్రజలందరూ వైసీపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు.కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాజీ పలువురు మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.




## తాగునీటిని సాగునీటిగా మళ్ళిస్తున్న గ్రామ సర్పంచ్

### -మామూళ్ళ మత్తులో పట్టించుకోని అధికారులు

**మేడికొండూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మండల పరిధిలోని భీమినేనివారి పాలెం గ్రామ సమీపంలో జగనన్న కాలనీ లేఔట్‌ల వద్ద తాగునీటి అవసరాల కోసం రెవెన్యూ భూముల్లో చెరువులను తవ్వారు.ఆ నీటిని జగనన్న కాలనీతోపాటు భీమినేని వారిపాలెం గ్రామ ప్రజల తాగునీటికి వాడాల్సి ఉందని గ్రామస్థులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వర్షాభావ పరిస్థితులతో చెరువు సమీప ప్రాంత రైతులు ఆ తాగునీటిని వ్యవసాయ అవసరాలకు మోటార్ల ద్వారా మళ్ళిస్తున్నారు.సోమవారం ఓ రైతు మోటార్ల ద్వారా ఈ చెరువు నీటిని తరలించి మిరప మొక్కలు నాటారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శికి ఫోన్ల ద్వారా సమాచారం ఇచ్చినా పట్టించుకునే వారే కరువయ్యారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు.గ్రామంలో భూగర్భ జలాలు లేనందున తాగునీటి అవసరాల కోసం చెరువులపై ఆధారపడాల్సి ఉంది.గతంలో ఉన్న చెరువుకు అనుసంధానంగా జగనన్న కాలనీ సమీపంలో ప్రభుత్వ చొరవతో చెరువులు ఏర్పాటు చేయడంతో గ్రామంలో తాగునీటి ఎద్దడి ఉండదని గ్రామస్తులు ఆనందపడ్డారు.ఇటీవల తాగునీటి అవసరాల కోసం సాగర్ జలాలు విడుదల చేసిన సమయంలో ఈ చెరువులను గ్రామస్తులు నింపారు.ప్రస్తుతం ఆ నీటిని గ్రామ సర్పంచ్ వ్యవసాయ పొలాలకు మిరప నాట్లకు మళ్ళించడంతో గ్రామస్తుల ఆవేదన వ్యక్తంచేశారు.ఒకరికి ఆదర్శంగా నిలవాల్సిన గ్రామ సర్పంచ్ తాగునీటిని వ్యవసాయ అవసరాలకు మళ్ళించడంతో సమీప ప్రాంత పొలాల రైతులు సైతం చెరువులపై మోటార్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు.గ్రామస్తులు ఈ తాగు నీటిని వ్యవసాయ అవసరాలకు మళ్ళించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలిసిందిగా కోరుతున్నారు.

**--ఎంపిడివో వివరణ...**తాగునీటిని సాగునీటికి మళ్ళింపు విషయంపై మేడికొండూరు మండలాభివృద్ధి అధికారి కుంచం ప్రభాకర్‌ను వివరణ కోరగా ఆయన ఈవిధంగా స్పందించారు.భీమినేని వారి పాలెం గ్రామపంచాయితీ నిర్వహణ సరిగా లేదని ఆయన తెలిపారు.నీటి మళ్ళింపు విషయం తమ దృష్టికి రాలేదని గ్రామస్థులు ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఎంపిడివో తెలిపారు.



## 30న అవగాహన...లో పెనుగొండకు అభినందన

**గుంటూరు కల్చరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన అభ్యుదయ రచయితల సంఘం జాతీయ మహాసభలో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన పెనుగొండ లక్ష్మీనారాయణకు అవగాహన సంస్థ అభినందన కార్యక్రమం ఏర్పాటుచేసింది.ఆగస్టు 30వ తేది సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో అభినందన కార్యక్రమానికి అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు,ప్రముఖ కథా రచయితల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు, వల్లూరి శివప్రసాద్ అధ్యక్షత వహిస్తారన్నారు.అభ్యుదయ వాదులు,కవులు,సాహితీవేత్తలు అందరూ పాల్గొన వలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నారు.

# పుస్తక పఠనంతో జ్ఞానం పెంపొందించుకోవాలి

### తహశీల్దార్ వెంకటేశ్వర్లునయాక్



**దాచేపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త:** పుస్తక పఠనంతో జ్ఞానం పెంపొందించుకోవాలని స్థానిక తహశీల్దార బాణావత్ వెంకటేశ్వర్లునాయక్ అన్నారు. స్థానిక గ్రంధాలయానికి రూ.8వేల రెండువందల పద్నాలుగు రూపాయల విలువచేసే 40 పుస్తకాలను సోమవారం బహుకరించార. ఈ సందర్బంగా వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ పుస్తక జ్ఞనంతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రతి ఒక్కరూ గ్రంధాలయాలలోని పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యాక్రమంలో లైబ్రరియన్ శివపార్వతి, తహాశీల్దార కార్యలయ సిబ్బంది మెహిద్దీన్ పాల్గోన్నారు.

# హిందు దేవాలయాల్లో అన్యమతస్తుల నియమకం పట్ల నిరసన



**దాచేపల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త:** బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరీ పిలువు మేరకు పలనాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు ఆదేశానుసారం హిందూ దేవాలయాల పాలక మండళ్ళలో అన్య మతస్తుల నియామాకాన్ని నిరసిస్తూ సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టనట్లు గురజాల నియోజకవర్గ బిజేపి కన్వీనర్ అంబటి నవకుమార్ సోమవారం తెలిపారు. పట్టనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ హిందూ మతం ధర్మం పై జరిగే కుట్రను హిందువులంతా ఐక్యంగా తిప్పి కొట్టవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యాక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వరరావు, మహిళా మోర్చా నాయకురాలు ఉల్లి రమాదేవి, తదితర బిజేపి నేతలు పాల్గోన్నారు.

# రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో ఆదివారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రముఖ మెడికల్ వ్యాపారి, కోటప్పకొండ ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఛైర్మన్ ప్రవల్లిక సత్యం ఆర్థిక సహాయంతో ఈ సేవా కార్యక్రమం జరిగిందని ట్రస్ట్ ఛైర్మన్ పూనూరి కృష్ణకుమారి తెలిపారు. వృద్ధాశ్రమంలో వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరమైన బీరువాను అందజేసిన ప్రవల్లిక సత్యంకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, పల్లకి కృష్ణసౌజన్య, కావ్య తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో 29,30 వార్డులలో రూ.45 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** పట్టణంలోని 29,30 వార్డులలో సోమవారం రూ.45 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైయినేజీ, వాటర్ లైన్లు, పలు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శ్రీకారం చుట్టారు. ఆయా పనులకు శంఖుస్థాపన నిర్వహించారు. కోట సెంటర్‌లోని హిందూ, సింధూ అపార్ట్‌మెంట్ వద్ద, ఏనుగుల బజార్, మహాలక్ష్మి చెట్టు, ఆవులసత్రం వెనుక బజార్‌లలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో రోడ్లు, డ్రైన్లు, వాటర్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు వార్డుల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించే విధంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ్మోహన్‌రావు, వివిధశాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# తెలుగుభాష వారోత్సవాలు

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుభాష వారోత్సవాలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి 160వ జయంతిని పురస్కరించుకొని వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అన్ని భాషలలో కెల్లా తెలుగుభాష ప్రాచీనమైనదని, మాతృభాష తల్లితో సమానమన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఈడి కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ కుందా భాస్కరరావు హాజరౌతారన్నారు. కళాశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, బిఏ ఆనార్స్, బికాం ఆనార్స్, బిఎస్సీ ఆనార్స్, బిఎస్సీ హానర్స్ (జువాలజీ) విభాగాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరదలచిన విద్యార్థులు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తాం

### భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, ఆగస్టు 28 ప్రభాతవార్తః** దేవాలయాల అభివృద్ధి ఎప్పుడూ కృషి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నరమాలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీగంగమ్మ తల్లి దేవాలయానికి భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లడుతూ నియోజకవర్గంలోని దేవాల యాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. శ్రీగంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఆధ్యాత్మికత వలన గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని, సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నదే తమ ఉద్ధేశ్యమన్నారు. పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే పీఆర్కేకు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి, బుర్రి రామగురవయ్య, రామడుగు సైదారావు, తిరుపతిరావు, కిరణ్, సీతారామయ్య పాల్గొన్నారు.



# సిపిఐ బస్సు యాత్రకు ఘన స్వాగతం

**కారంపూడి, ఆగస్టు 28 ప్రభాతవార్తః**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా సీపీఐ ఆధ్వర్యాన చేపట్టిన బస్సు యాత్రను మండల సీపీఐ నేతలు సోమవారం ఘన స్వాగతం పలికారు.



బస్సు యాత్ర జిల్లాలోని సాతులూరు వద్దకు రావడంతో పార్టీ నేతలు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కార్యదర్శి షేక్ సైదా, చిన కోటిరెడ్డి, శ్రీనివాసరావు, సూరె హనుమంతురావు, ఏకే నాగమణి, మణిదీప్, చెన్నయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల, మాచర్ల, చిలకలూరిపేట, నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# జిల్లా అంధత్వ నివారణ పక్షోత్సవాల గోడ పత్రికల ఆవిష్కరణ



**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో జిల్లా అంధత్వ నివారణ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 38వ నేత్రదాన పక్షోత్సవాల గోడ పత్రికలను సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి డాక్టర్ జి.పాల్, చంద్రశేఖర్, డాక్టర్ ఎల్.సురేష్, డాక్టర్ హేమశ్రీ, రామకృష్ణ, మురళీకృష్ణ, శిరీష, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వతేదీ వరకు నేత్ర దానంపై జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలియజేశారు. నేత్రదానం ఎవరికి అవసరం, ఎవరికి చేయవచ్చు, నేత్రదానానికి ఎవరి కళ్ళు పనికిరావు తదితర అంశాలను ఈ సందర్భంగా వివరించారు. వ్యక్తి మరణం తర్వాత కళ్ళు దానం చేయడం గొప్ప కార్యక్రమమని ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వ్యక్తి మరణం తర్వాత ఒక కుటుంబానికి ప్రేరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో మన దేవాలయం - మన హక్కు



**నరసరావుపేట టౌన్, ఆగస్టు 28 ప్రభాతవార్త :** బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో మన దేవాలయం - మన హక్కు అనే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణతో పాటు కాకుమాను కోటేశ్వరరావు, వి.వెంకటేశ్వర రావు, కృపారావు, కామినేని హనుమంత రావు, అమ్మ జిలానీ, ప్రసాద్, సత్యనారా యణ తదితరులు పాల్గొని మాట్లాడారు. హిందూ దేవాలయాల పాలకమండలిలో అన్య మతస్థులను, వివిధ కేసుల్లోని నిందితులను నియమించడాన్ని బిజెపి వ్యతిరేకిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో హిందువుల మనోభావాలు దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రాలుగా దేవాలయాలను మార్చడం సరికాదన్నారు. హిందువులు ఉద్యమించి ఇటువంటి నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# ఆధ్యాత్మిక సేవా స్రవంతి వార్షికోత్సవం

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక సేవా స్రవంతి ప్రథమ వార్షికోత్సవాన్ని పట్టణంలోని శృంగేరి శంకరమఠంలో నిర్వహించారు. ప్రవచకులు మల్లాది కైలాసనాథ్ సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కార్యక్రమం జరిగింది. తోట వెంకటదీప్తిశ్రేయ, జ్ఞాన సరస్వతీ భరతనాట్య ప్రదర్శన జరిగింది. అదే విధంగా పేద ప్రతిభ కలిగిన విద్యార్థులకు జెల్లి శ్రీనివాసరావు - చౌడేశ్వరిలు రూ.10 వేలు, నాగసరపు గురుస్వామి బ్రదర్స్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ప్రముఖులు మద్ది రామబ్రహ్మానందరావు, శ్రీనివాసరావు, వెంకటరత్నం, కొండారెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# రాకేష్‌కు సాహిత్య సేవా పురస్కారం



**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఏలూరులో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగుభాష దినోత్సవ వేడుక లలో పల్నాడు జిల్లాకు చెందిన గూండాల రాకేష్‌కు సాహితీ సేవా పురస్కారం అందిం చారు. అకాడమీ రాష్ట్ర ఛైర్మన్ శ్రీలక్ష్మి పురస్కారాన్ని అందించారు. జాతీయ శతదిక కవి సమ్మేళనంలో తెలుగుభాష గొప్పతనంపై కవితాగానం చేసిన రాకేష్‌కు పురస్కారం లభించింది. మాతృభాష, సాహిత్యం, కళ, సంస్కృతి, సాంప్రదాయాల అభివృద్ధికి కవిత్వం ద్వారా రాకేష్ కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

# ఐగ్రో పాఠశాలను సందర్శించిన శాస్త్రవేత్తలు

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** పట్టణంలోని అంతర్జాతీయ ఐగ్రో పాఠశాలను శాస్త్రవేత్తలు శ్రీవిద్య, దివ్య తదితరులు సోమవారం సందర్శించారు. వివరాలను పాఠశాల ఛైర్మన్ పల్లబోతుల వెంకట్



తెలియజేశారు. అమెరికాలో మైనేని శ్రీవిద్య ఫార్మాసూటికల్స్‌లో సైంటిస్ట్‌గా కొనసాగుతున్నారని తెలిపారు. అదే విధంగా ఇస్రో బెంగుళూరులో మైనేని దివ్య శాటిలైట్ సెంటర్‌లో శాస్త్రవేత్తగా సేవలందిస్తున్నట్లు తెలియజేశారు. ఐగ్రో అంతర్జాతీయ పాఠశాలను సందర్శించడంతో పాటు అక్కడి విద్యార్థినీ విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడటం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడారు. క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో ఏదైనా సాధించవచ్చునన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు, లక్ష్యాలను పెట్టుకొని పూర్తి ఏకాగ్రతతో ముందుకు వెళ్తే కొద్ది ఆలస్యమైనా తప్పకుండా విజయం వస్తుందని శాస్త్రవేత్తలు మైనేని శ్రీవిద్య, మైనేని దివ్యలు తెలిపారు. ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో గ్రామీణ ప్రాంతానికి చెందిన శ్రీవిద్య, దివ్యలు అత్యున్నత స్థానాలకు ఎదగడం చాలా సంతోషంగా ఉందన్నారు. వారు మరిన్ని విజయాలు సాధించాలని ఈ సందర్భంగా ఛైర్మన్ పల్లబోతుల వెంకట్ ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు శాస్త్రవేత్తలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శేషసాయి, చంద్రబాబు, మైనేని చలమయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయంలో వేడుకలు



**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో సోమవారం సిఎం జగనన్న - భారతమ్మ దంపతుల పెళ్ళి రోజు వేడుకలను నిర్వహించారు. 27వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దంపతులకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్, ఆయన సతీమణి భారతీ ముందుకు వెళ్తున్నారని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ఆదర్శ దంపతులుగా వారు నిండు నూరేళ్ళు మంచి ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగంపై శిక్షణ



**ఈపూరు, ఆగస్టు28, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఈపూరు రైతు భరోసా కేంద్రం నందు సిబ్బందికి పంట కోత ప్రయోగంపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి ఆర్. రామారావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా మండల గణాధికారి నాగ శ్రీనివాసరావు పంట కోత ప్రయోగం, దాని ప్రాముఖ్యత తెలియజేశారు. రైతుల పంట నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**వినుకొండ, ఆగస్టు28, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా సెబ్ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు వినుకొండ సెబ్ అధికారులు నిర్వహించిన దాడిలో మండలంలోని చీకటీగలపాలెం గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కె. వెంకటేశ్వర్లు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అతని వద్ద ఉన్న 30 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు సెబ్ ఇన్స్‌పెక్టర్ విజయభాస్కరరావు తెలిపారు.

# జగనన్న పాల వెల్లువ రుణమేళా కార్యక్రమం



**నూజెండ్ల, ఆగస్టు28, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో టి. వీరభద్రాచారి అధ్యక్షతన జగనన్న పాల వెల్లువ రుణమేళా కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా పశుసంవర్ధక శాఖ సంచాలకులు పయ్యావుల శ్రీనివాస్‌మూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ డెయిరీకి పాలు పోయడం ద్వారా అధిక లాభాలు ఉంటాయని అవగాహన కల్పించారు. మహిళా పాడి రైతులకు జీడిసిసి ద్వారా రూ. 1,60,000 నగదు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి రవికుమార్, రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, పంచాయితీ కార్యదర్శులు, పాల వెల్లువ రూట్ సూపర్‌వైజర్లు, యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు రుణమేళా కార్యక్రమం



**ఈపూరు, ఆగస్టు28, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఈపూరు ఎంపిడివో కార్యాలయంలో పాడి రైతులకు రుణమేళా కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాడి రైతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. జగనన్న పాల వెల్లువ డెయిరీకి పాలు పోయడం ద్వారా అధిక లాభాలు ఉంటాయని అవగాహన కల్పించారు. ఇన్‌పుట్ రాష్ట్రో కింద కలిగి ఉన్న పశువులకు జీడిసిసి ద్వారా రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# సత్తెనపల్లి బిజెపి అధ్యక్షులుగా శంకరరావు

**సత్తెనపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులుగా కందకట్ల శంకరరావు నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు లోకం సుధాకర్‌బాబు సమక్షంలో శంకరరావు పట్టణ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేశారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శంకరరావు అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి గాజుల వెంకయ్యనాయుడు, పునుగుండ్ల రవిశంకర్, గుమ్మడి కోటేశ్వరరావు, కట్టా శంకరరావు, అంబటి నవీన్‌కుమార్, గంటా విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘానికి జనసేన మద్దతు

**సత్తెనపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** భవన నిర్మాణ కార్మిక సంఘానికి జనసేనపార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నేత బొర్రా వెంకట అప్పారావు అన్నారు. జిల్లా వ్యాప్తంగా కార్మికశాఖ నుండి రూ.7 కోట్లకు పైగా భవన నిర్మాణ కార్మికులకు బకాయిలు రావాల్సి ఉందని అందులో ఒక్క సత్తెనపల్లి కార్మిక కార్యాలయ పరిధిలో 153 క్లైమ్‌లకు గాను రూ.47 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి తప్పుడు ఇసుక విధానంతో భవన నిర్మాణ కార్మికులను దెబ్బతీశార న్నారు. జనసేన పార్టీతోనే కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం ప్రగతిబాటలో పయనిస్తారన్నారు. బొర్రాను కలిసిన కార్మిక సంఘ నాయకులలో అవ్వారు ప్రసాదరావు, తోట ఆంజనే యులు ఉన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగేశ్వరరావు, సుమన్, కేశవ, పుష్పలత ఉన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి ఫర్నీచర్ అందజేత

**సత్తెనపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో రూ.25 వేల విలువ గల వైద్య ఫర్నీచర్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్య పరికరాలను మిత్రులు చందు నరసింహారావు సహకారంతో అందజేశామన్నారు. ఎగ్జామినేషన్ టేబుల్, స్టాండ్ అందజేశామని, టేబుల్‌ను రాజుపాలెం విఆర్ఓ అయిన చందు నరసింహారావు అందజేశారని తెలియజేశారు. హాస్పటల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆసుపత్రికి అవసరమైన మౌళిక వసతులను కల్పించడంలో డైరెక్టర్ రామకృష్ణ ఎప్పుడు ముందుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 30న నిజ శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

**అమరావతి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** అమరావతిలోని శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిజ శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా ఈ నెల 30వతేదీ బుధవారం శ్రీ బాల చాముండేశ్వరి అమ్మవారికి గాజుల అలంకారము వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వేమూరి గోపి సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణవేని నదీ తీరాన వెలసిన శ్రీ బాల చాముండేశ్వరి సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో కృష్ణవేణి నదీ తీరమున ప్రతిష్ఠించిన కృష్ణవేణి అమ్మవారికి ఉదయం 9 గంటలకు విశేష పూజలు, కృష్ణవేణి నదీమాతకు సారె సమర్పణ, విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులందరూ కార్యక్రమంలో పాల్గొని తిలకించి శ్రీ స్వామివారి, అమ్మవార్ల కృపాకటాక్షములు పొందవలసిందిగా కోరారు.

# టిడిపిలో భారీ చేరిక

**సత్తెనపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీలో భారీ చేరికలు ప్రారంభమయ్యాయి. సోమవారం నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, విశ్రాంత ఉద్యోగులు పార్టీలో చేరారు. సోమవారం నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో వారందరూ టిడిపి కండువా కప్పుకున్నారు. కన్నా లక్ష్మీనారాయణ వారందరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా పార్టీలోకి పెద్ద ఎత్తున మేధావులు, విద్యావేత్తలు చేరుతున్నారన్నారు. అధికారపార్టీ వైకాపా రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలను భరించలేకే ఎంతో మంది స్వచ్ఛంధంగా టిడిపికి మద్దతు పలుకుతున్నారని చెప్పారు. కష్టపడిన వారికి టిడిపిలో అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు.

# అధికారులకు తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీసులు

**అమరావతి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు కరువైపోయిందని ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రభుత్వం ఒక వైపు పోలీస్ వ్యవస్థ, మరో వైపు అనగా తొక్కుతున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఇష్టారాజ్యంగా ఇసుకను దోచుకుని అధికారపార్టీ నేతలు సొమ్ము చేసుకుంటే పోలీస్ వ్యవస్థ వారికి అండదండలు అందిస్తుందని శ్రీధర్ అన్నారు. ఇసుక రీచ్‌లను పరిశీలించేందుకు వెళ్తున్న కొమ్మాలపాటి శ్రీధర్ని అడుగడుగునా పోలీసులు అడ్డుకుంటున్నారని మొదట తన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారని, అక్కడ నుండి తప్పించుకొని బయలుదేరిన కొమ్మాలపాటిని అమరావతిలో పోలీసులు అడ్డగించారని ఆయన అన్నారు. రోడ్డుపై బైఠాయించి తన నేతలతో నిరసన తెలియజేశారు. మైనింగ్ అధికారులు నిద్రపోతున్నారా...పోలీస్ అధికారులకు పట్టదా అని అన్నారు. పోలీసులు టిడిపి నేతల మధ్య వాగ్వివాదం జరిగింది. అనంతరం నిరసన చేస్తున్నా మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ని అమరావతి సిఐ బ్రహ్మం అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టిడిపి నేతలు తండోపతండాలుగా స్టేషన్ ఎదుట బైఠాయించడంతో శ్రీధర్‌ను వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దళపతి విజయ్ తనయుడు జానన్ సంజయ్ విజయ్ దర్శకుడిగా

ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్, స్టార్ హీరోలు, దర్శకులతోపాటు యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ వరుస సినిమాలను రూపొందిస్తోంది.. డిఫరెంట్ సినిమాలను అందించాలనుకునే యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేయటంలో సుభాస్కరన్ ఎపుడు ముందుంటారు.. ఈ క్రమంలో లైకా ప్రొడక్షన్స్ సంస్థ కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జానన్ సంజయ్ విజయ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ కొత్త సినిమాను చేయబోతున్నట్టు అధికారిక ప్రకటన



చేసింది.. ఈసందర్భంగా లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ మాట్లాడుతూ సరికొత్త ఆలోచనలతో ఉన్న యంగ్ టాలెంటెడ్ పర్సన్స్, ఎపుడూ గేమ్ చేంజర్స్‌గా ఉంటారని తమ సంస్థ నమ్ముతుందన్నారు.. మా బ్యానర్‌లో నెక్ట్స్ ప్రాజెక్టును జాసన్ సంజయ్ విజయ్ డైరెక్టు చేయబోతున్నారనే విషయాన్ని తెలియజేయటానికి సంతోషంగా ఉందన్నారు. తను చెప్పిన యూనిక్ పాయింట్ నచ్చిందన్నారు. అలాగే సంజయ్ లండన్‌లోని స్క్రీన్ రైటింగ్‌లో బిఎ హానర్స్ పూర్తిచేశారన్నారు. అలాగే టొరంటోలో ఫిల్మ్‌స్కూల్‌లో ఫిల్మ్ ప్రొడక్షన్ డిప్లొమో ను కంప్లీట్ చేశారన్నారు. తను మా టీంకు స్క్రిప్ట్ వివరించినపుడు మాకెంతో సంతృప్తికరంగా ఉందనానరు. తనకు సినిమా నిర్మాణంపై పూర్తి అవగాహన ఉందన్నారు.ప్రతిఫిల్మ్ మేకర్‌కు ఇది ఉండాల్సిన లక్షణం అన్నారు. జాసన్ సంజయ్ విజయ్ మాట్లాడుతూ, లైకా ప్రొడక్షన్స్ వంటి అగ్రనిర్మాణ సంస్థలో నేడు తొలిసినిమా చేయనుండటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కొత్త టాలెంట్ ఉన్నఫిల్మ్ మేకర్స్ ఎంకేజ్ చేసే ఓ కేంద్రంగా ఈనిర్మాణ సంస్థ ఉందన్నారు. నా స్క్రిప్టు వీరికి నచ్చటం ఎంతో సంతోషాన్ని కల్గించే విషయం అన్నారు. ప్రముఖ స్టార్స్, సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేయబోతున్నారని తెలిపారు. ఇంత మంచి అవకాశం ఇచ్చిన సుభాస్కరన్ గారికి థాంక్స్ అన్నారు.

# నారా రోహిత్ 'ప్రతినిధి-2'

హీరో నారా రోహిత్ పొలిటికల్ థ్రిల్లర్ 'ప్రతినిధి 2' గ్రాండ్‌గా కమ్‌బ్యాక్ ఇస్తున్నారు.. వానర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మూర్తి దేవగుప్తపు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రంఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింది. సక్సెస్ ఫుల్ పొలిటికల్ థ్రిల్లర్ ప్రతినిధి సిరీస్ నుంచి రెండో ఫ్రాంచైజీగా వస్తోంది. సోమవారం ఈచిత్రం షూటింగ్ హైదరాబాద్‌లోప్రారంభమైంది.. హీరో నారా రోహిత్




పై కీలక సన్నివేశాలన చిత్రీకరిస్తున్నారు. ప్రతినిధి2 కోసం బిగ్ స్పాన్ ఉన్న కథను ఎంచుకున్నారు నారా రోహిత్.. ఈసినిమా ఫస్ట్‌లుక్ సినిమాపై చాలా క్యూరియాసిటీ పెంచింది.. కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీతోట, కొండకళ్ల రాజేందర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం వచ్చేఏడాది జనవరి25న రిపబ్లిక్‌డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'తిరగబడరసామీ' టీజర్ రిలీజ్

యంగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం తిరగబడరసామీ... సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇదివరకు విడుదలచేసిన ఈసినిమా ఫస్ట్‌లుక్ పాజిటివ్ బజ్‌ను క్రియేట్ చేసింది.. సోమవారంస్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు ఈచిత్రం టీజర్‌ను లాంచ్ చేశారు.. హీరో రాజ్‌తరుణ్ ఇందులో వైలెన్స్‌కు వ్యతిరేకంగా ఉండే అమాయకమైన కుర్రాడు పాత్రలో కన్పించనున్నారు. అయితే అతను ప్రేమించే అమ్మాయికి వైలెన్స్ అంటే ఇష్టం.. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. వీరిద్దరూ బాలకృష్ణ అభిమానులే..పరిస్థితులు అతని ట్రాక్ మార్చటానికి, హింసాత్మక మార్గాన్ని తీసుకోవాలని ప్రేరేపిస్తాయి.. దర్శకుడు



అన్నివర్గాలప్రేక్షకులన ఆకట్టుకునే కథను ఎంచుకున్నారు.. అందమైనప్రేమకథతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్, యాక్షన్స్, ఫన్ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి.. హీరోయిన్‌గా నటించిన మాల్వీ మల్హోత్రా అందంగా కన్పించిది.. తనుకొన్ని స్టంట్స్ కూడ చేసింది. మకరంద్ దేశ్‌పాండే విలన్ పాత్రలో కన్పించటం ఆసక్తికరం.. మన్నారా చోప్రా కీలకపాత్రలో నటించింది. జెబి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. టీజర్ లాంచ్‌లో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు మాట్లాడారు. టీజర్‌ను చూస్తుంటే ఫుల్‌మాస్ సినిమాగా అన్పిస్తోందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో హీరో రాజ్‌తరుణ్, ఎఎస్ రవికుమార్ చౌదరి, నిర్మాత మల్కాపురం శివకుమార్, మన్నారా చోప్రా, బెక్కం వేణుగోపాల్, దర్శకుడు సముద్ర, తాగుబోతు రమేష్ తదితరులు మాట్లాడారు.

# ఈ బర్త్‌డే నాకెంతో స్పెషల్: విశాల్

టాలీవుడ్, కోలీవుడన ప్రేక్షకుల హృదయాల్లో తనదైన స్థానం దక్కించుకున్న హీరో విశాల్..మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆయన త్వరలోనే 'మార్క్ ఆంటోని ' అనే చిత్రంతో సందడిచేయబోతున్నారు.. ఈసందర్భంగా ఆయన రాబోతున్న తన కొత్త సినిమా గురించి సంగతులను ప్రత్యేకంగా ప్రస్తావించారు.. ఈ బర్త్‌డే నాకెంతో స్పెషల్ అని అన్నారు. ఎందుకంటే రానున్న సెప్టెంబర్ 15న మార్క్ ఆంటోని అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నానని అన్నారు. ఇప్పటి వరకు నేనెన్నో వైవిధ్యమైన పాత్రలు,సినిమాల్లో నటించానని, ఆడియెన్స్



నన్ను ఎప్పటికీ ఆదరిస్తూనే వచ్చారన్నారు. వారు అందించిన ఆదరాభిమానాలతోనే నేను ఈ స్థాయికి వచ్చానన్నారు. నాపై ఇంత అభిమానం చూపిస్తున్న ప్రేక్షకులకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. మార్క్ అంటోని విషయానికొస్తే.. నా కెరీర్‌లో ఇదెంతో ముఖ్యమైన సినిమా అన్నారు. పీరియాడిక్ మూవీ అని తెలిపారు. ఇందులో రెండు విభిన్నమైన పాత్రల్లో నటించానని అన్నారు. జివి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ సినిమాలో ఉంటాయన్నారు. తప్పకుండా ఆడియెన్స్‌కు ఓ డిఫరెంట్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను మార్క్‌అంటోని మూవీఇస్తుందన్నారు.




లేటెస్ట్ ఫొటోషూట్: శ్రీలీల

# 'రాక్షస కావ్యం' విలన్స్ అంథెమ్

నవీన్న బేతిగంటి, అన్వేష్ మైఖేల్,పవన్ రమేష్, దయానంద్ రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం రాక్షస కావ్యం.. ఈ చిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్ , పింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్లలో దాముహెడ్డి,శింగనమల కల్యాణి నిర్మిస్తున్నారు. నవీన్‌రెడ్డి వసుంధర దేవి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఉమేష్ చిక్కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తు న్నారు.. ఈచిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొంది స్తున్నారు. సోమవారం ఈసినిమా నుంచి విలన్స అంథెమ్‌ను రిలీజ్ చేశారు.. కాసర్ల శ్యామ్ సాహిత్యాన్ని అందించిన ఈ ప్రమోషనల్ సాంగ్‌కు ఆర్ఆర్ ధ్రువన్ ట్యూన్ కంపోజ్ చేశారు.. ముగ్గురు టాప్ సింగర్స్ రాహుల్ సిప్లిగంజ్, రామ్ మిర్యాల, మంగ్లీ ఈ పాటను పాడారు.



మనుషుల వ్యక్తిత్వాలను ప్రశ్నిస్తూ అర్థవంతమైన లిరిక్స్‌తో సాగుతుంది.. విలన్స్ గురించి ప్రత్యేకంగా ఈ పాటను డిజైన్ చేయటం విశేషం. మైథా లజీని నేటి సామాజిక పరిస్థితులను అన్వయించి తెరకెక్కించిన ఒక కొత్త తరహా సినిమాగా రాక్షస రాజ్యం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్వరలో ఈసినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్‌చేయనున్నారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' నూపుర్ సనన్ ఫస్ట్‌లుక్

ఇటీవల గ్లింప్స్ విడుదలైన తర్వాత ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం టైగర్ నాగేశ్వరారవు.. బజ్ మరింతగా పెరిగింది.. మాస్ మహారాజా రవితేజ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వర రావు. వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం టైగర్ దండయాత్ర అనే టీజర్ వైరల్‌గా మారింది.. వరుసగా పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్స్ ది కశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 చిత్రాలను రూపొందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన నూపుర్ సనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సోమవారం ఈ చిత్రం



నుంచి నూపుర్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. రైలు విండో సీట్లో కూర్చున్న నూపుర్ తన లవర్‌ను కలుసుకోవటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు ఫస్ట్‌లుక్‌లో కన్పిస్తోంది.. ఈఫొటో చాలా బ్యూటిఫుల్‌గా ఉంది.. టాలీవుడ్ నటి కృతిసనన్ చెల్లెలు నుపుర్ సనన్ అన్న సంగతి తెలిసిందే.. ఈ చిత్రంలో గాయత్రి భరద్వాజ్ మరో హీరోయిన్. రవితేజ కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కిం చిన చిత్రమిది.. కథకు యూనివర్సల్ అప్పీల్ ఉన్నందున మేకర్స్ దీన్ని పాన్‌ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.. దసరా కానుకగా ఈచిత్రాన్ని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నారు.

# లెజెండ్‌తో తెరపై నా మొదటి పెర్ఫామెన్స్

## మెగాస్టార్‌కు యువహీరో తేజసజ్జ కృతజ్ఞతలు

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 25ఏళ్లు పూర్తిచేసుకున్న మెగాస్టార్ చిరంజీవి బ్లాక్‌బస్టర్ 'చూడాలని ఉంది' మేకర్స్‌కు యువ హీరో తేజ సజ్జ కృతజ్ఞతలు తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి హీరోగా గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్‌బస్టర్ మూవీ చూడాలని ఉంది. మూవీ. .అశ్వనీ దత్ నిర్మించారు. ఈసినిమా బాక్సాఫీసువద్ద రికార్డులు సృష్టించింది.. ఈచిత్రంతోనే బాలనటుడిగా ప్రవేశించిన హీరో తేజ సజ్జ ఈసినిమా విడుదలైన నేటితో 25ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈసందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు గుణశేఖర్, నిర్మాతకు కృతజ్ఞతలు తెలుపుతూ తేజసజ్జ ఓ ప్రకటన చేశారు. 25ఏళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున, ఏమి జరుగుతుందనే



అవగాహన లేకుండా పరిశ్రమలో అడుగుపెట్టాను. నా జీవితం మారిపోయింది.. ఎంతో దయకలిగిన లెజెండ్‌తో తెరపై నా మొదటి పెర్ఫామెన్స్ మొదలైంది.. ఇపుడు హనుమాన్ కోసం ఎదురుచూస్తున్నాను. ఇదంతా కలలా అన్పి స్తోంది.. ఈ కల మీ అందరివలనే జీవం పోసుకుంది.. మీరంతా నా కుటుంబం.. ఈ రోజు నేను ఈస్థాయిలో ఉండటానికి కారణం మీ ప్రేమ, ఆదరణ..' అంటూ పేర్కొన్నారు.

# 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి'

తన్వీక అండ్ మోక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారాగణం రవితేజ నున్న హీరోగా, నేహ జురెల్ హీరోయిన్‌గా రూపొందుతున్నచిత్రం రాజుగారి అమ్మాయి– నాయుడు గారి అబ్బాయి'.. సత్యరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి రామిశెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు నిర్మాతలు.. యువప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్నారు.. ఈచిత్రం నుంచి యువత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐలవ్‌యు ..లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈపాట



మధురమైన సంగీతం, చక్కటి సాహిత్యంతో హృదయాలను ఆకర్షిస్తోంది.. రెహమాన్ రచించిన ఈచిత్ర గీతాన్ని యాజిన్‌నిజర్, నూతన్ మోహన్ ఆలపించారు. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి సంగీతం అందించారు.. హీరోహీరోయిన్లపై చిత్రీకరించిన ఈ సాంగ్ యువతరం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అంతేకాకుండా ఈచిత్రం ఈ తరం సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతి నిస్తుందని మేకర్స్ తెలిపారు. టీజర్ ఈచిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. త్వరలో ట్రైలర్ విడుదల కానుంది..అతిత్వరలో ఈచిత్రం ప్రేక్షకులకు వచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# తైవాన్ అధ్యక్ష రేసులో ఫాక్స్‌కాన్ వ్యవస్థాపకుడు



తైపీ, ఆగస్టు 28: తైవాన్‌లో వచ్చే యేడాది అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ప్రముఖ బిలియనీర్, ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఫాక్స్‌కాన్ వ్యవస్థాపకుడు టెర్రీ గౌ అధ్యక్ష పదవి కోసం బరిలోకి దిగుతున్నారు. ఈ ఎన్నికల్లో తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన ప్రస్తుత అధికార డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీపై విమర్శలు గుప్పించారు.

'అధికార పార్టీ విధానాలు తైవాన్‌ను చైనాతో యుద్ధం ముప్పులోకి నెట్టేశాయి' అని దుయ్య బట్టారు. కాగా కొన్నేళ్లుగా అధ్యక్ష పదవి కోసం కలలుకంటున్న టెర్రీ గౌ, 2019 ఫాక్స్‌కాన్ చీఫ్ బాధ్యతల నుంచి దిగిపోయారు. అదే యేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రతిపక్ష కువోమింగ్‌తాంగ్ పార్టీలో చేరారు. అయితే ఆ పార్టీ తరపున అభ్యర్థిగా నామినేట్ కాకపోవడంతో అప్పుడు తన ప్రయత్నాలను విరమించుకున్నారు. ఆ యేడాది జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ అభ్యర్థి అయిన త్సాయి ఇంగ్ వెన్ అధ్యక్షురాలిగా విజయం సాధించారు.

తాజాగా మరోసారి కువోమింగ్‌తాంగ్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసేందుకు ముందు కొచ్చారు. అయితే ఈ సారి కూడా టెర్రీ గౌను కాకుండా న్యూ తైపీ సిటీ మేయర్ హు యు ఇయ్‌ను ఎంపిక చేస్తూ ఈ యేడాది మే నెలలో ప్రకటన చేసింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన టెర్రీ గత మూడు నెలలుగా ప్రజల మద్దతు కూడగట్టుకునేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టారు.

ఈక్రమంలోనే అధ్యక్ష ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు సోమవారం ప్రకటించారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ ఆపిల్‌కు ఫాక్స్‌కాన్ ప్రధాన ముడిసరుకు సరఫరాదారుగా ఉంది. చైనాలో ఈ కంపెనీకి అనేక ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇక తైవాన్‌ను చైనా తమ భూభాగంగానే పేర్కొంటున్న విషయం విదితమే. ఇక్కడి ప్రధాన ప్రతిపక్షమైన కువోయింగ్‌తాంగ్ పార్టీకి చైనాతో మంచి అనుబంధం ఉంది. మరోవైపు శాశ్వత స్వతంత్ర్య దేశంగా ప్రకటించుకునేందుకు ప్రయత్ని స్తున్న తైవాన్, 2024 జనవరిలో అధ్యక్ష ఎన్నికలకు సిద్ధమవుతోంది.

# అభివృద్ధి పథాన భారత్ ఆర్థిక వ్యవస్థ

## ఆ మూడు రంగాల్లోనే అధిక ఉపాధి అవకాశాలు

## రాష్ట్రీయ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ, ఆగస్టు 28: భారత ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిలో వృద్ధి బాటలో నడుస్తోందని, దాని వల్ల దేశంలోని నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రధాని మోడీ తెలిపారు. రాష్ట్రీయ రోజ్‌గార్ మేళాలో భాగంగా సోమవారం 51 వేల మంది యువతకు కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పత్రాలు అందజేసింది. ఈ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న ప్రధాని మోడీ.. భవిష్యత్‌లో ఆటో మొబైల్, ఫార్మా, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందాతాయని, వాటిలో ఎక్కువ మంది యువతకు ఉపాధి కల్పించేందుకు కేంద్రం కృషి చేస్తోందని తెలిపారు. ఈ దశాబ్దంలోనే దేశంలోని ప్రతి సామాన్యుడికి లబ్ధి చేకూరేలా.. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ప్రధాని మోడీ అన్నారు.

**అన్ని రంగాలు అభివృద్ధి చెందాలి..**

'ఆహారం నుంచి ఫార్మా వరకు, అంతరిక్షం నుంచి స్టార్టప్‌ల వరకు ప్రతి రంగం అభివృద్ధి చెందాలి. అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుతం దేశీయ ఫార్మా రంగం విలువ రూ. 4 లక్షల కోట్లుగా ఉంది. 2030 కల్లా ఇది రూ. 10 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. అలాగే, 2030 నాటికి దేశీయ పర్యాటక రంగం సైతం రూ. 20 లక్షల కోట్ల విలువతో 13 నుంచి 14 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తుందని కేంద్రం అంచనా వేసింది. అంటే, రాబోయే పదేళ్లలో ఫార్మా, పర్యాటక రంగాల్లోనే ఎంతో మంది యువతకు ఉద్యోగా వకాశాలు రాబోతున్నాయి. వీటితోపాటు ఆటో మొబైల్ రంగంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్థాయని ప్రధాని మోడీ వెల్లడించారు.



# అబయ డ్రెస్‌పై ఫ్రాన్స్ నిషేధం

## ప్రకటించిన ఫ్రాన్స్ విద్యా మంత్రి

ప్యారీస్, ఆగస్టు 28: స్కూళ్లలో అబయ డ్రెస్‌ను నిషేధించాలని ఫ్రాన్స్ ప్రభుత్వం నిర్ణయించింది. ముస్లిం అమ్మాయిలు ధరించే ఈ డ్రెస్ దేశ లౌకిక చట్టాలను ఉల్లంఘించేదిగా ఉందని విద్యాశాఖ మంత్రి గాబ్రియెల్ అటల్ పేర్కొన్నారు. ఇకపై స్కూళ్లలో అబయను ధరించడం కుదరదని ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబరు 4 నుంచి విద్యా సంస్థలు తెరచుకోనున్న నేపథ్యంలో జాతీయ స్థాయిలో స్కూళ్ల యాజమాన్యాలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఫ్రాన్స్ స్కూళ్లలో ఇస్లామిక్ హెడ్‌స్కాఫ్ ధరించడంపై ఎప్పటి నుంచో నిషేధం ఉంది. ఇప్పుడు అబయ డ్రెస్‌ను కూడా నిషేధించనుంది. ప్రభుత్వ నిర్ణ యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అబయ డ్రెస్ ధరించకుండా నిషేధించడమంటే పౌర హక్కులను ఉల్లంఘించడమేనన్న వాదనలు వినిపి స్తున్నాయి. ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. అయితే మంత్రి మాత్రం ఈ నిర్ణయాన్ని సమర్థించు కున్నారు. సెక్యులరిజం అంటే పాఠశాల ద్వారా విముక్తి పొందే స్వేచ్ఛ అని పేర్కొన్నారు. అంతే కానీ, తరగతి గదిలోని విద్యార్థులను చూసి వారి మతాన్ని గుర్తించడం కాదని తేల్చి చెప్పారు. కాగా అబయ డ్రెస్‌అనేది శరీరాన్ని కాలి వేళ్ల వరకు కనిపించకుండా ధరించే డ్రెస్. విద్యార్థులు తమ మతాన్ని ప్రదర్శించేలా ఎలాంటి దుస్తులు ధరించ కుండా మార్చి 2004లోనే ప్రభుత్వం నిషేధిం చింది. ఇందులో శిలువలు, యుదు కిప్పాస్‌లు, ఇస్లామిక్ హెడ్కస్కార్ఫ్‌లు ఉన్నాయి. దీంతో ముస్లిం అమ్మాయిలు ఇస్లామిక్ హెడ్‌స్కార్ఫ్‌లకు బదులుగా పొడవైన బ్యాగీ వస్త్రం (అబయ)ను ధరించడం మొదలుపెట్టారు. ఇప్పుడు దానిని కూడా నిషేధించనున్నట్లు ఫ్రాన్స్ ప్రకటించింది.

## మిత్రులు సహకరిస్తే యుద్ధ సమయంలోనే

# ఉక్రెయిన్‌లో ఎన్నికలు: జెలెన్‌స్కీ



కీవ్, ఆగస్టు 28: ఉక్రెయన్‌లో ఎన్నికల నిర్వహణపై ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పందిం చారు. పశ్చిమ దేశాల మిత్రులు సహకరిస్తే యుద్ధ సమయంలో కూడా ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇటీవల అమెరికా రిపబ్లికన్ పార్టీ నాయకుడు లిండ్సె గ్రాహం విలేకర్లతో మాట్లాడుతూ, 'జెలెన్‌స్కీ మీకు ఎన్ని ఆయుధాలు కావాలంటే అన్ని పంపిస్తాం. ఈ పోరాటం కొనసాగించండి. మీ ఓటమిని మేము తట్టుకోలేం.

కానీ మీకో విషయం చెప్పాలను కుంటున్నాను. ఉక్రెయిన్‌లో వచ్చే యేడాది ఎన్నికలు జరగడం మాకు అవసరం. యుద్ధ సమయంలో మీ దేశ ప్రజలు స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికల్లో పాల్గొనడాన్ని మేము చూడాలనుకొంటున్నాం' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మీడియా ప్రతి నిధి జెలెన్‌స్కీని ప్రశ్నించగా, మిత్ర దేశాలు ఖర్చును పంచుకొని, చట్ట సభ్యులు ఆమోదిస్తే యుద్ధ సమయంలో ప్రతిఒక్కరు ఎన్నికల్లో పాల్గొం టారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉక్రెయిన్‌లో మార్షల్ లా అమల్లో ఉండడంతో ఎన్నికలు నిర్వహణ సాధ్యం కావడంలేదు. ప్రస్తుత ప్రభుత్వం అక్టోబర్‌లో ఎన్నికలు నిర్వహించాలి. కానీ మార్షల్ చట్టం నవంబరు 15 వరకు అమల్లో ఉండడంతో ఈ ఎన్నికలు వచ్చే యేడాది మార్చి వరకు వాయిదా పడ్డాయి. తాజాగా జెలెన్‌స్కీ దానిపై మాట్లాడుతూ, 'మా చట్ట సభ సభ్యులంతా అంగీకరించినంత కాలం నాకు సంతోషమే. శాంతి సమయంలో ఎన్నికల నిర్వహణకు 135 మిలియన్ డాలర్లు ఖర్చు చేశాం. ఇప్పుడు ఎంతవుతుందో నాకు తెలియదు. అందుకే అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నాను. నేతు ఆయుధాల సొమ్మును తీసి ఎన్నికలకు ఖర్చు పెట్టలేను.

ఈ విషయం చట్టం నిర్దేశించింది. అంతేకాకుండా ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్ని కల పరిశీలకులను సరిహద్దుల్లోని గోతుల్లోకి పంపించి పరిశీలించే ఏర్పాట్లు చేద్దామని లిండ్సేకు చెప్పాను. పరిస్థితి ఇది..నేను ఎన్నికలకు సిద్ధమే' అని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు.



# అణు జలాల విడుదల..

# చైనా నుంచి బెదరింపులు!

టోక్యో, ఆగస్టు 28: జపాన్ అణు జలాలను పసిఫిక్ మహా సముద్రంలోకి విడుదల చేయడం మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలో తమకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ జపాన్ చీఫ్ కేబినెట్ సెక్రటరీ హిరోకాజు మట్సునో తెలిపారు. ఈ ఫోన్ కాల్స్ కచ్చితంగా చైనా నుంచే వస్తున్నాయని ఆరోపిం చారు. స్థానిక కథనం ప్రకారం, 2011లో ఫుకు షిమా అణు కేంద్రం సునామీ కారణంగా దెబ్బతిన్న నాటి నుంచి ఈ నీటిని భారీ ట్యాంకుల్లో నిల్వ చేశారు. కానీ ఇప్పుడు నిల్వకు చోటు సరిపోని పరిస్థితిని చేరుకొంది. ఇక్కడ మొత్తం 1.34 మిలియన్ టన్నుల అణు జలాలు ఉన్నాయి. వీటిల్లో ముందుగా 200 నుంచి 210 క్యూబిక్ మీటర్ల నీటిని శుద్ధి చేసి సముద్రంలోకి వదిలేసింది. ఏదైనా అసాదారణ ఫలితాలు కనిపిస్తే తక్షణమే నీటి విడుదలను నిలిపివేసి దర్యాప్తు చేపడతామని ఇటీవల టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో) వెల్లడించింది. వీటిని వివిధదశల్లో శుద్ధిచేసి రానున్న కొన్నేళ్లపాటు సముద్రంలోకి విడుదల చేయ నున్న విషయం విదితమే. అణు జలాల విడుదలపై చైనా, దక్షిణ కొరియా తదితర దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రస్తుతం చైనా నుంచి తమకు బెదిరింపు ఫోన్లు వస్తున్నాయని హిరోకాజు మట్సునో వెల్లడిం చారు. చైనా బెదిరింపులకు పాల్పడడం ఎంతో విచారకరమని అన్నారు. ఆయన చేసిన ఆరోపణ లపై చైనా విదేశాంగమంత్రిత్వ శాఖ స్పందించలేదు.



# విద్యార్థుల బలవన్మరణాలతో

# శిక్షణ కేంద్రాల్లో పరీక్షలు నిలిపివేత

## రాజస్థాన్ 'కోటా' యంత్రాంగం కీలక నిర్ణయం

జైపూర్, ఆగస్టు 28: పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్‌లోని కోటాలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. తాజాగా ఆదివారం మరో ఇద్దరు విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు నెలలపాటు కోటాలోని శిక్షణా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి టెస్టులు నిర్వహించకూడదని ఆదేశాలు జారీచేసింది. మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు సెప్టెంబరు, అక్టోబరులో విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. మరోవైపు విద్యార్థుల బలవన్మరణాలను ఆపేందుకు కోటాలోని వసతి గృహాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భవనాల చుట్టూ ఇనుప వలలు, గదుల లోపల స్ప్రింగ్ కాయిల్ ఫ్యాన్లు అమర్చుతున్నారు. జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి వసతి గృహాల యజమా నులు ఈ చర్యలు తీసుకొంటున్నారు. భవనాల పైఅంతస్తు నుంచి దూకినా గాయపడకుండా కింద ఆవరణ ల్లోనూ వలలు కడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం తాను కోచింగ్ తీసుకుంటున్న భవనం ఆరో అంతస్తు నుంచి మహారాష్ట్రకు చెందిన అవిష్కర్ శంభాజీ కస్లే (17) అనే విద్యార్థి దూకేయగా, సాయంత్రం బీహార్‌కు చెందిన ఆదర్శ్ రాజ్ (18) అనే మరో విద్యార్థి అద్దె గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. వీరి మృతితో ఈ యేడాది ఇప్పటివరకూ కోటాలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థుల సంఖ్య 22కు పెరిగింది. ఈ ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. గంటల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వచ్చే నెలలో రూ.70కి

# చేరనున్న ఉల్లి

## ధరల నియంత్రణకు 5 లక్షల టన్నుల బఫర్ స్టాక్‌కు కేంద్రం నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త : ఉల్లి ధరలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో సెప్టెంబరు నెలలో కిలో 70 రూపాయలకు చేరే అవకాశం ఉందని క్రెడిట్ రేటింగ్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (క్రిసిల్) అంచనా వేసేంది. దేశంలో ఉల్లిపండించే ప్రాంతాల్లో వర్షా భావ పరిస్థితుల కారణంగా పంటను తక్కువగా వేయడంకూడా ఒకకారణమని విశ్లేషించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం ఉల్లి ధరలను స్థిరీకరించే చర్యలకు ఉపక్రమించింది. ఉల్లి ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేసేదిశగాప్రత్యమ్నాయ ఏర్పాట్లుచేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే కేంద్రం ఉల్లి బఫర్ స్టాకు ఉంచు తోంది.

సుమారు 3లక్షల టన్నుల మేర ఉల్లి బఫర్ స్టాకు నిల్వలు అందుబాటులో ఉండేలా చూస్తోంది. వీటికితోడు తాజాగా అదనంగా మరో 2 లక్షల టన్నులు కొని నిల్వ చేయాలని నేషనల్ కోపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌సీసీఎఫ్ఐఎల్)ను ఆదేశించింది. దీంతో తక్షణం రంగలోకి దిగిన ఎన్‌సీసీఎఫ్ఐఎల్ ఉల్లి ధరల పెరుగుదల అదుపు లేనట్లయితే బఫర్ నిల్వలను మార్కెట్లోకి విడుదల చేయాలనే యోచిస్తోంది.

# ఒకే కాన్పులో నలుగురు శిశువులు



జైపూర్, ఆగస్టు 28: రాజస్థాన్‌లోని టోంక్‌లో ఒక గర్భిణి ఒకేసారి నలుగురు శిశువులకు జన్మని చ్చింది. ఈ ఉదంతం వజీర్‌పురా గ్రామంలో చోటుచేసుకుంది. ఆ మహిళ పెళ్లయిన నాలుగేళ్లకు గర్భం దాల్చింది. ఆమె ఒకే కాన్పులో ఏకంగా నలుగురు శిశువులకు జన్మనివ్వడంతో ఆ దంపతుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. గర్భిణికి చికిత్సనందించిన డాక్టర్ షాలినీ అగర్వాల్ మాట్లా డుతూ, ఆదివారం సాయంత్రం ఆ మహిళను ఆసుపత్రికి తీసుకువచ్చారని, అర్థరాత్రి దాటాక ఆమెకు పురిటి నొప్పులు వచ్చాయన్నారు. తర్వాత ఆమెకు డెలివరీ చేశామన్నారు. సోమవారం ఉదయం 5:51 నిముషాలకు తొలి శిశువు జన్మిం చిందని, తార్వత ఒక్కొక్కరుగా నాలుగు నిము షాల్లో ముగ్గరు శిశువులు జన్మించారని తెలిపారు. ఆ నలుగురు శిశువుల్లో ఇద్దరు మగశిశువులు, ఇద్దరు ఆడ శిశువులని, వారంతా ఆరోగ్యంగానే ఉన్నారని తెలిపారు. ఆ మహిళ గర్భం ధరించిన రెండవ నెలలోనే ఆమె కడుపులో నాలుగు పిండాలు ఉన్నట్లు గుర్తించామని డాక్టర్ షాలిని తెలిపారు. నాలుగవ నెలలో గర్భస్రావం అయ్యే పరిస్థితి ఉండడంతో ప్రత్యేక చికిత్స అందించా మన్నారు. దీంతో ఆమెకు గర్భం నిలిచిందని, ఇప్పుడు డెలివరీ చేయగలిగామని డాక్టర్ షాలిని తెలిపారు. మెడికల్ సైన్స్‌లో కవల పిల్లలు, ముగ్గరు పిల్లలు జన్మించడం అనేది జరుగు తుంటుంది. కానీ నలుగురు శిశువులు జన్మించడం అనేది అరుదుగా జరుగుతుంది. 10వేల ప్రసవాలలో ఒక గర్భిణి విషయంలోనే ఇలా జరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.



# హిజాబ్ ధరించకుంటే పార్క్‌లోకి నో ఎంట్రీ..

కాబుల్, ఆగస్టు 28: ఆఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్లు అధికారం కైవసం చేసుకున్న తర్వాత మహిళలపై కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. కొద్ది నెలల క్రితం మహిళలను మాధ్యమిక విద్యదతోపాటు, యూని వర్శిటీలో చదువులకు దూరం చేస్తూ ఆదేశాలు జారీచేశారు. ఆ తర్వాత దూర ప్రయాణాలు, బ్యూటీ సెలూన్లపై నిషేధం విధించారు. తాజాగా హిజాబ్ ధరించని మహిళలను బమియాన్‌లోని బంద్-ఇ-అమిర్ జాతీయ పార్కు సహా దేశంలోని ఇతర జాతీయ పార్కుల్లోకి అనుమతించకూడదని నిర్ణయించారు. ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తాలిబన్ ప్రభుత్వం వైస్ అండ్ వర్చ్యు మినిస్ట్రీ (ఇస్లామిక్ చట్టాల అమలు శాఖ) మంత్రి మహ్మద్ ఖలీద్ హనాఫీ సిబ్బందికి సూచిం చారు. హిజాబ్ సరిగా ధరించని మహిళలను జాతీయ పార్కులోకి అనుమతించకూడదని సిబ్బం దికి సూచించారు. అవసరమైతే వారిని అడ్డు కునేందుకు బలప్రయోగం చేయాలని ఆదేశించినట్లు తాలిబన్ అధికార ప్రతినిధి మహ్మద్ సాధిఖ్ అఖిఫ్ వెల్లడించారు. ఈ ఆదేశాలపై ఆఫ్ఘాన్‌లో మహిళల స్వేచ్ఛ కోసం పోరాడుతున్న హ్యూమన్ రైట్ వాచ్ సంస్థ ప్రతినిధి హీథర్ బార్ ఆందోళన వ్యక్తం చేశారు. 'తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత మహిళలను విద్య, ఉద్యోగం, క్రీడలు నుంచి దూరం చేశారకు. ఇప్పుడు ప్రకృతి, పార్కుల నుంచి దూరం చేయాలని భావిస్తున్నారు. ఇది ప్రణాళికా బద్ధంగా మహిళల స్వేచ్ఛను హరించ డమే' అని హీథర్ ఆరోపించారు.

## అక్రమ బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో పేలుడు ఘటనపై

# ఎన్ఐఎతో దర్యాప్తు చేయించాలి

**ఘటనకు బాధ్యత వహిస్తూ సిఎం మమతాబెనర్జీ రాజీనామా చేయాలి: బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి**

కోల్‌కతా, ఆగస్టు 28: పశ్చిమబెంగాల్‌లో ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో సంభవించిన పేలుడుకు సంబంధించి ఎన్ఐఎతో దర్యాప్తు చేయించాలని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత, బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి సోమవారం డిమాండ్ చేశారు. అక్రమంగా నిర్వహిస్తున్న ఈ టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు కారణంగా తొమ్మిదిమంది మృత్యువాత పడిన విషయం విదితమే. ఈ పేలుడు ఘటనకు సంబంధించి నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం అసెంబ్లీ నుంచి బిజెపి ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. తొమ్మిది మంది కార్మికుల మృతికి కారణమైన పేలుడు ఘటనపై ఘటనా స్థలం వద్ద ఉన్న సాక్ష్యాలను ధ్వంసం చేయకముందే తక్షణమే ప్రభుత్వం దర్యాప్తును ఎన్ఐఎకు అప్పగించాలని సువేందు అధికారి అన్నారు. అసెంబ్లీ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అక్రమంగా నిర్వహిస్తున్న టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై తాము కలకత్తా హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం కూడా దాఖలు చేశామని అన్నారు. పేలుడుపదార్థాల చట్టంలోని సెక్షన్లను ఆరోపణలకు వర్తింపజేయక పోతే ఈ కేసుపై దర్యాప్తును ఎన్ఐఎకు అప్పగించేందుకు కేంద్రం ప్రభుత్వం సుమోటోగా వ్యవహరించలేకపోతుందని అసెంబ్లీలో ప్రతిపక్ష నేత బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి అన్నారు. అసెంబ్లీలో ఈ పేలుడు ఘటనపై చర్చిం చాలని డిమాండ్ చేస్తూ వాయిదా తీర్మానం ఇవ్వాలని బిజెపి కోరినప్పటికీ స్పీకర్ బిమన్ బందోపాధ్యాయ అందుకు అంగీకరించలేదని, కేవలం పార్టీ ప్రకటన చేయడానికే స్పీకర్ అనుమతించారు.

బిజెపి సభ్యులు వాకౌట్ చేసేముందు ఈ పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు పది నిమి షాలపాటు నినాదాలు చేశారు. దాంతో బిజెపి చీఫ్‌విప్ మనోజ్‌టిగ్గా, శంకర్ ఘోష్‌సహా పార్టీ ఎమ్మెల్యేలంతా సభలో తీవ్రనిరసన వ్యక్తం చేశారు. అనంతరం సభాకార్యకలాపాల పత్రాలను చించేసి బిజెపి ఎమ్మెల్యేలంగా సభ నుంచి వాకౌట్ చేశారు. టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో పేలుడు జరిగి తొమ్మిది మంది మృత్యువాత పడినా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మౌనం దాల్చారని సువేందు అధికారి అన్నారు. ఈ పేలుడు ఘటనకు బాధ్యత వహిస్తూ సిఎం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో చోటు చేసుకున్న పేలుడు తీవ్రత చాలా తీవ్రమైనదని, పేలుడు దాటికి దాని చుట్టుపక్కల ఉన్న ఇళ్లకు చెందిన కాంక్రీట్ పైకప్పులు సైతం బాగా దెబ్బతి న్నాయని సువేందు అధికారి ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థాల వల్లనే ఇంత ఘోరమైన పేలుడు జరిగిందని ఆయన పేర్కొన్నారు. టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో సంభవించిన తీవ్రమైన పేలుడు కారణంగా సమీపంలోని నివాసాల్లో దాదాపు 50కి పైగా పాక్షికంగా కూలిపోయానని అన్నారు.

పేలుడు దాటికి మృతి చెందిన వారి శరీరభాగాలు సైతం అనేక భవనాల పైకప్పులపై కనిపించాయన్నారు. అయితే ఈ పేలుడు ఘటనలో అక్రమంగా టపాకాయలను తయారుచేస్తున్న ఫ్యాక్టరీ యజమాని, అతడి కుమారుడు కూడా మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటి వరకు ఒకరిని అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలో అక్రమంగా టపాకాయల తయారీ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు అందరికీ తెలిసిందేనని, అయినప్పటికీ స్థానిక పోలీసులు ఎటువంటి చర్య తీసుకోలేదని బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి అన్నారు. అయితే ఇటువంటిదే ఇగ్రాలో పేలుడు సంభవించినప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసి ఇటువంటి పునరావృతం కాకుండా చూస్తామని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ హామీ ఇచ్చారని బిజెపి ఎమ్మెల్యే సువేందు అధికారి పేర్కొన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకో వాల్సిన చర్యలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. గత మే నెలలో పుర్బా మేదినిపూర్ జిల్లా ఇగ్రాలో అక్రమంగా నిర్వహిస్తున్న టపాకాయల తయారీ ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి 12 మంది మృత్యువాత పడిన సంగతి విదితమే. ఈ పేలుడులో మరణించిన వారంతా టిఎస్‌సి పార్టీకి చెందిన వారేనని సువేందు అధికారి పేర్కొన్నారు.

## ఇజ్రాయెల్ ప్రతినిధితో మాట్లాడారని..

# లిబియా మంత్రిపై వేటు!

న్యూఢిల్లీ, ఆగస్టు 28: తాము గుర్తించని దేశానికి చెందిన ప్రతినిధితో మామూలుగా మాట్లాడినందుకే అరబ్ దేశానికి చెందిన ఓ మహిళా మంత్రి పదవిని కోల్పోయింది. అంతేకాకుండా దేశవ్యాప్తంగా అల్లర్లు కూడా చెలరేగాయి. ఈ ఘటన లిబియాలో చోటు చేసుకొంది. గత వారం లిబియా విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి నజ్లా అల్ మంగోష్ ఇజ్రాయెల్ మంత్రి ఎలి కొహెన్‌ను రోమ్‌లో అనధికారికంగా కలిశారు. ఆమె రోమ్ పర్యటనలో ఈ ఘటన జరిగింది. ప్రస్తుతానికి చాలా అరబ్ దేశాల మాదిరిగా లిబియా కూడా ఇజ్రాయెల్‌ను గుర్తించలేదు. ఈ మీటింగ్ అనంతరం ఇజ్రాయెల్ ఓప్రకటన విడుదల చేసింది. ఇరు పక్షాల సహకారం, మానవీయ అంశాల్లో ఇజ్రాయెల్ సాయం, వ్యవసాయం, నీటి నిర్వహణ వంటి అంశాలపై చర్చలు జరిగాయని వెల్లడిం చింది. దీంతోపాటు లిబియాలో యూదులకు సంబంధించిన సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడే అంశాన్నికూడా నజ్లా వద్ద బలంగా లేవనెత్తి నట్లు ఇజ్రాయెల్ మంత్రి వెల్లడించారు. ఈ సమా వేశం ఇటలీ విదేశాంగ మంత్రి సమక్షంలో జరి గింది. ఇజ్రాయెల్ ప్రకటనతో లిబియా రాజధాని ట్రిపోలీసహా పలునగరాల్లో ఆందోళనలు చెలరే గాయి. దీంతో పరిస్థితి అంచనా వేసిన లిబియా నేషనల్ యూనిటీ ప్రభుత్వ ప్రధాని అబ్దుల్ హమీద్ వెంటనే తన మంత్రి నజ్లాను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. మరో మంత్రిని ఆ శాఖకు అధిపతిగా నియమించారు. నజ్లాపై దర్యాప్తు ప్రారంభించామని వెల్లడించారు. ఈ ఘటన అనంతరం విదేశీ వ్యవహారాలశాఖ కూడా వివరణ ఇచ్చుకొంది. నజ్లా ఇజ్రాయెల్ మంత్రి లేదా ప్రతినిధులతో అధికారికంగా భేటీ కాలేదని పేర్కొంది. నేషనల్ యూనిటీ ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే పనిచేసినట్లు వెల్లడించింది. 'రోమ్‌లో జరిగింది ఓఅనధికారిక మీటింగ్ మాత్రమే. దానికి ఎటువంటి ముందస్తు ప్లానింగ్ లేదు. కేవలం అనుకోని సాధారణ మీటింగ్' అని నజ్లా కూడా వెల్లడించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. పార్లమెంట్ స్పీకర్ కార్యాలయం ఈ ఘటనపై స్పందించింది. విదేశీ వ్యవహారాల మంత్రి పెద్ద ద్రోహానికి పాల్పడ్డారని ఆరోపించింది.

## తూ..తూ మంత్రం సర్వే ట్రైనింగ్‌తోనే గ్రేడ్-2 విఆర్వోల ఎగ్జామ్స్

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతువార్త :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రంలో ఆదివారం విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం మూడు ప్రాంతాల్లో నిర్వహించిన గ్రేడ్-2 విఆర్వోల సర్వే సప్లిమెంటరీ ఎగ్జామ్‌లో 1350 గ్రేడ్-2 విఆర్వోలు సర్వే ఎగ్జామ్‌లో పాల్గొన్నారు. 2020 సం॥లో విఆర్ఎ నుండి గ్రేడ్-2 విఆర్వోలుగా సుమారు 3795మంది కండిషనల్ అపాయింట్‌మెంట్‌గా ప్రభుత్వం నియమించడం జరిగింది. వీరందరూ ఒక సంవత్సరంలో సర్వే ట్రైనింగ్ ఎగ్జామ్ పాస్ కావాలని అలాగే సిపిటి ఎగ్జామ్ పాస్ కావాలని నిబంధనలు పెట్టడం జరిగింది. కానీ సర్వే సెటిల్‌మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ వారు వీరికి 2022 సంవత్సరం వరకు సర్వే ట్రైనింగ్ ఇవ్వడం గాని సర్వే ఎగ్జామ్ నిర్వహించలేదని మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం సిసిఎల్ఎ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సర్వే ట్రైనింగ్ ఇచ్చి సర్వే ఎగ్జామ్ నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. దానిలో భాగంగానే 2022 ఆగష్టు నుండి రాష్ట్ర వ్యాప్తంగా 4 బ్యాచ్‌లుగా సర్వే ట్రైనింగ్ నిర్వహించి నవంబర్ నెలలో సర్వే ఎగ్జామ్ నిర్వహించి, 2022 డిసెంబర్‌లో సర్వే రిజల్ట్స్ ప్రకటించడం జరిగింది.

గతంలో ఉన్న ప్రకారం పాస్‌మార్కులు 40 కాకుండా 50 మార్కులతో రిజల్ట్స్ ఇవ్వడం వల్ల 3531 మందికి 1800 మంది మాత్రమే సర్వేఎగ్జామ్ పాస్ కావడం జరిగిందని, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ వారిని కలిసి పాస్ మార్కులు 40గా నిర్ణయించి రివైజ్డ్ లిస్టు ఇవ్వాలని కోరినప్పటికి, కమీషనర్ వారు నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లగా అప్పట్లో సర్వే సెటిల్‌మెంట్ ల్యాండ్ రికార్డ్స్ ఇన్‌చార్జ్ కమీషనర్‌గా ఉన్న సిసిఎల్ఎ సెక్రటరీ ఇంతియాజ్ నిర్ణయంతో పాస్ మార్కులు 40గా రివైజ్డ్ లిస్టు ఇవ్వడంతో మరో 400 మంది సర్వే ఎగ్జామ్ పాసయ్యారు.

మిగలిన 1400 మందికి సర్వే సప్లిమెంటరీ ఎగ్జామ్ నిర్వహించాలని కమీషనర్ వారిని కోరినప్పటికి ఎగ్జామ్ నిర్వహించకపోవడంతో మరలా ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లగా సప్లిమెంటరీ ఎగ్జామ్ నిర్వహించాలని, కమీషనర్ వారికి ఆదేశాలివ్వడం జరిగింది. కమీషనర్ సెలవులో ఉన్నపుడు సర్వే ఎగ్జామ్ పాస్‌మార్కులు 40గా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో విఆర్వోలపై కావాలని కక్ష సాధింపుగా ఆదివారం జరిగిన గ్రేడ్-2 విఆర్వోలపై కక్ష సాధింపు చర్యగా ఎగ్జామ్ పేపర్ ఐఎఎస్‌లు కూడా రాయలేనంత కఠినంగా ఇవ్వడంతో, కేవలం 15 రోజులు తూ..తూ మంత్రంగా ఇచ్చిన సర్వే ట్రైనింగ్‌తో గ్రేడ్-2 విఆర్వోలు ఎగ్జామ్‌లో ఎలా పాస్ అవుతారు. విఆర్ఎ నుండి 90శాం మంది ప్రస్తుతం అర్బన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్నారు.

వీరికిసర్వే విషయంలో అవగాహన లేకపోవడంతో గతంలో నిర్వహించిన గ్రేడ్-1 విఆర్వోలు కూడా సర్వే ఎగ్జామ్‌లో చాలా మంది ఫెయిల్ అవడం జరిగింది. ఇప్పుడు ఆన్‌లైన్‌లో సర్వే ట్రైనింగ్ ఉదయం 7.30కి, సాయంత్రం 7.30కి ఇవ్వడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. ప్రస్తుతం నిబంధనలు మార్పు చేస్తూ గ్రేడ్-2 వారికి సర్వే ట్రైనింగ్ ఎగ్జామ్స్‌తో సంబంధం లేకుండా ప్రొబేషన్ డిక్లేర్ చేయాలి. అన్ని గ్రామాల్లో సర్వేయర్లు ఉన్నందున గ్రామ రెవెన్యూ అధికారులకు ట్రైనింగ్ తప్పనిసరి అనే నిబంధనలను పూర్తిగా తొలగించాలని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు డిమాండ్ చేశారు. అలాగే ప్రసుతం విఆర్‌వోలు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు గ్రేడ్-2 విఆర్వోల ప్రొబేషన్ విషయంలో జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి పరిష్కారానికి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# నియంత పాలనలో ఇసుక దందా.. బందిపోట్లను మించిన దోపిడీ

### ● టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్మో హనరెడ్డి వంటి నియంత పరిపాలనలో అవినీతి, అక్రమాలకు అడ్డు లేకుండా పోయిందని, బందిపోట్లను మించిన దోపిడీ కొనసాగుతోందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపుతో ఇసుక దందా, దోపిడి, మాఫియా నియంత్రించాలని డిమాండ్‌చేస్తూ ఇసుక దంపింగ్ స్టాక్ పాయింట్స్‌ను ముట్టడించేందుకు వెళ్తున్న రాజగోపాల్, టిడిపి నాయకులను పట్టణ పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఇందుకు పోలీసుశాఖ అనుమతి లేదని ఎస్ఐ బివి రామారావు సిబ్బందితో రాజగోపాల్ నివాసంలో నాయకులను నిలువరించారు. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ పోలీసులు అంటే సమాజంలో గౌరవభావం ఉండేదని, చిన్న పిల్లలను ఎవరిని అడిగినా పెద్దయ్యాక పోలీసును అవుతానని అనే వారని, నేడు జగన్ పరిపాలనలో పోలీసులు దొంగలకు కాపలాకాసే వారిగా మారిపోయారని ధ్వజమెత్తారు. చట్టాన్ని గౌరవించని పాలకులకు పోలీసులు సపోర్టు చేయటం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న వింత పరిణామమని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తే నేడు ఈప్రభుత్వం ట్రాక్టర్ ఇసుక రూ.5వేల వంతున అమ్మకాలు చేస్తూ తామేదో కార్మికుల సంక్షేమం కోరేవారిమి అంటూ అసత్య ప్రచారాలు చేసుకుంటుందన్నారు. సహజంగా మట్టి కొండలు, రాతి కొండలు ఉంటాయని, ఏపిలో మాత్రం ఇసుక కొండలు, ఇసుక దిబ్బలు ఉండటం ప్రత్యేకమన్నారు. తెలంగాణాకు అక్రమంగా ఇసుక రవాణాచేస్తున్నారని ఆరోపించారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రేమ్‌రాజ్ అనే వ్యక్తి ఇసుక విషయంలో జగన్‌కు కప్పంకట్టి తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యకు పాల్పడిన విషయం అందరికి తెలిసిందేనన్నారు. ప్రతి వైసిపి ఎంఎల్ఏకు ఇసుక వాటాలు వెళ్తున్నాయని ఆరోపించారు. ఈ నియంత ప్రభుత్వాన్ని గద్దె దించటం ఖాయమని హెచ్చరించారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, వడ్లమూడి రాంబాబు, జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్, తోట నాగేశ్వరరావు, ఆవుల రామారావు, పేరం సైదేశ్వరరావు, షేక్ సయ్యద్ అన్వర్, పొట్టపొంగు బాబూరావు, హుస్సేన్, అనుమాల వేద్రాది తదితరులు పాల్గొన్నారు.

**అనుమంచిపల్లి ఇసుక డంప్ వద్ద టిడిపి నిరసన**

జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి ఇసుక డంపింగ్ పాయింట్ వద్ద సోమవారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. టెండర్లు పిలువకుండా ఎన్‌జిటి విధించిన నిషేధాజ్ఞలను పాటించకుండా యధేచ్ఛగా ఇసుక అక్రమ మైనింగ్, ర్యాంపుల ఏర్పాటు చేస్తున్నారని, అధిక ధరలకు ఇసుక అమ్మతూ తెలంగాణాకు కూడా సరఫరా చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు కట్టా వెంకటనరసింహారావు, ఆచంట సునీత, అమ్మనబోయిన రాణి, గింజుపల్లి రమేష్, శ్రీనివాసరావు, యానాల గోపి, కళ్యాణం భాస్కరరావు, కాసినీడు బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు. నిరసన వ్యక్తంచేస్తున్న పార్టీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని చిల్లకల్లు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



జగ్గయ్యపేటలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులను గృహనిర్బంధం చేసిన పోలీసులు.

# రాష్ట్రవ్యాప్తంగా టిడిపి 'ఇసుక' మార్చ్

### 67 క్వారీలు గుర్తింపు, 44 ప్రధాన క్వారీల్లో 'ఇసుక సత్యాగ్రహం'
### ఉచిత ఇసుక విధానం తీసుకురావాలంటూ నేతల డిమాండ్



ఇసుక క్వారీల వద్ద బైఠాయించి నిరసన తెలుపుతున్న టిడిపి నేతలు

**అమరావతి, ఆగస్టు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇసుక అక్రమాలు జరుగుతున్నాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించాలని తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు డిమాండ్ చేసి 48 గంటలు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా తెదేపా శ్రేణులు ఆందోళన చేపట్టారు. మూడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు సోమవారం రాష్ట్రంలోని ఇసుక ర్యాంపుల వద్ద ప్లకార్డులు చేతపట్టి అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని అందుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కొండలను తలపించేలా ఉన్న ఇసుక గుట్ట (డంప్)లను పరిశీలించారు. ప్రకృతిని నాశనం చేస్తూ పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ ఇసుక తవ్వకాలు జరిపి వాటిని బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకోవటం తగదన్నారు.. అక్రమ క్వారీలకు సంబంధించిన ఆధారాలను మీడియాకు వెల్లడించారు. టెండర్లు పిలవకుండా, కొత్త ఏజన్సీలను ఎంపిక చేయకుండా, ఎన్‌జిటి విధించిన నిషేదాజ్ఞలను పట్టించుకోకుండా రాష్ట్రంలో జరుగుతునన ఇసుక అక్రమమైనింగ్, ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసుకుని అధిక ధరలకు ఇసుకను అమ్ముకుంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో ఉచితంగా ఇసుకను అందిస్తే విమర్శించిన జగన్‌రెడ్డి నేడు ఇసుక మొత్తాన్ని బొక్కేస్తున్నారని పేదలకు ఇసుక అందని ద్రాక్షలా తయారుచేశారంటూ మండిపడ్డారు.

అరెస్టులు, గృహనిర్బంధాలు:
ఆముదాల వలసలో కూన రవికుమార్, నరసన్నపేటలో బగ్గు రమణమూర్తి, మచిలీపట్నంలో కొనకళ్ల నారాయణ, పెడనలో కాగిత కృష్ణప్రసాద్, పెనమలూరులో బోడె ప్రసాద్, పామర్రులో వర్ల కుమార్ రాజా, అవనిగడ్డలో మండలి బుద్ధప్రసాద్, కల్యాణదుర్గంలో ఉమామహేశ్వర నాయుడు, కురుపాంలో తొయ్యక జగదీశ్వరి, వేమూరులో నక్కా ఆనంద్‌బాబు, గుంటూరు పశ్చిమలో కోవెలమూడి రవీంద్ర, కోవూరులో పోలవంరెడ్డి దినేష్‌రెడ్డి, జగ్గయ్యపేటలో శ్రీరాం తాతయ్య, నందిగామలో తంగిరాల సౌమ్య, విజయవాడ తూర్పులో గద్దె రామ్మోహన్‌లను కార్యక్రమానికి వెళుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. కాగా మైలవరంలో దేవినేని ఉమామహేశ్వరరావు, చిలకలూరిపేటలో ప్రత్తిపాటి పుల్లారావు, తాడికొండలో తెనాలి శ్రావణ్‌కుమార్, .పెదకూరపాడులో కొమ్మాలపాటి శ్రీధఱ్, తిరువూరులో శావల దేవదత్, కొవ్వూరులో గొర్రెల శ్రీధర్, కంఠమనేని రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరిలను ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్లకు తరలించారు. నెల్లూరు రూరల్‌లో కోటంరెరడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కావలి నియోజకవర్గంలో మాలేపాటి సుబ్బారాయుడు, నెల్లూరు సిటీలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తెనాలిలో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లను హౌస్ అరెస్టు చేశారు.

రాష్ట్రంలో ఎక్కడైనా ఇసుక తవ్వకాలు చేపట్టాలంటే ముందుగా గనులశాఖ, కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతులుఎ తీసుకుని, వాటిని పరిశీలించి కేంద్ర ఆధీనంలో ఉండే స్టేట్ లెవల్ ఎన్విరాన్‌మెంట్ ఇంపాక్ట్ అసైన్‌మెంట్ అథారిటీ (ఎస్ఐఎఎ) ఏడాదికి మాత్రమే అనుమతిస్తుందని, ఆ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లను మూడు జోన్లుగా విభజించి జెసి వపర్స్ అనే సంస్థకు గంపగుత్తగా కట్టబెట్టటం ద్వారా అక్రమాలకు పాల్పడ్డారని నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా 67క్వారీలను గుర్తించగా, 44 క్వారీల్లో ఇసుక సత్యాగ్రహం విజయంతంగా జరిగిందన్నారు. మిగిలిన ప్రాంతాల్లో పోలీసులు అడ్డుకున్నారని అన్నారు.



కుంకుమ ప్యాకెట్లు ప్యాకింగ్ మిషన్ దాతలతో చైర్మన్, బోర్డు సభ్యులు

# దుర్గమ్మకు బంగారు ముక్కుపుడక

### ఆలయ బంగారు పూతకు విరాళం
### ఉచిత కుంకుమ పంపిణీకి ప్యాకెట్ ప్యాకింగ్ మెషిన్

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం పలు అంశాలపై పాలక మండలి సభ్యుల సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో శివాలయానికి ఉత్తరం వైపు గ్రానైటు రాయితో నవగ్రహ మండపం, కొండ దిగువన అన్నదాన భవన నిర్మించుటకు తక్కువ టెండర్ పిలుపుకు ఆమోదం, కొండ దిగువన ప్రసాదం పోటు జి+4 భవనం నిర్మించుటకు తక్కువ టెండర్ పిలుపుకు ఆమోదం, లడ్డు పోటు కళాయిల నుంచి వచ్చే వేడిసెగ బయటకు పంపే ఎగ్జాస్ట్ చిమ్ని డక్ట్ సిస్టమ్ ఏర్పాటుకు రూ.5లక్షలు ఆమోదం, దసరాకు విద్యుత్ అలంకరణకు 60 లక్షలు ఆమోదం, తాడేపల్లి మండలం, కొలనుకొండ పట్టాభిరామ స్వామి దేవాలయానికి సర్వే నెం.70/6,8లో య.8.0ట్లు భూమిని శ్రీ విలాస విగ్రహ దశ హరే కృష్ణా మూమెంట్ ఇండియా వారికి కౌలు కాలం 5 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల వరకు పెంచుటకు ఆమోదం, సాధారణ చీరలు, పట్టు చీరలు మరియు జాకెట్ ముక్కలు మాత్రమే అప్పగించిన తేదీ నుండి రెండు సంవత్సరాల కాలపరిమితి 1కి రూ.5,00,00,000/- లకు హెచ్చుపాట ఆమోదం, దసరా నవరాత్రుల్లో తెప్పోత్సవం, వాటర్ విభాగం, జల్లు స్నానాలు భక్తుల సౌకర్యార్థం బస్సులు తదితర అంశాలపై చర్చించి ఆమోదం తెలియచేశారు.

**ఆలయ బంగారు పూతకు విరాళం**

హైదరాబాద్ వనస్థలిపురంకు చెందిన ఎమ్ఎస్ శ్రీనివాస్ బొబ్బిలి కుటుంబ సభ్యులతో సహ ఆలయం బంగారు తాపడం పనులకు విరాళము అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనంనాంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

**కుంకుమ ప్యాకింగ్ మెషీన్ విరాళం**

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ చైర్మన్ మరియు ప్రముఖ సినీ నిర్మాత టిజి విశ్వ ప్రసాద్, వందన దంపతులు భక్తులకు అమ్మవారి ప్రసాదంగా అందించే రూ.2లక్షల పైగా విలువ గల కుంకుమ ప్యాకెట్లను మరియు రూ.3లక్షల 60 వేల విలువ చేయు కుంకుమ ప్యాకెట్లను ప్యాకింగ్ చేయు యంత్రమును మరియు ముడిసరుకును వారి మిత్రులు ఎంవి సుధాకర్ ద్వారా ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. శ్రావణ పౌర్ణమి నుండి భక్తులకు కుంకుమ ప్రసాదం ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవోదర్భ ముళ్ల భ్రమరాంబ తెలిపారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనంనాంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

**దుర్గమ్మకు బంగారు ముక్కుపుడక విరాళం**

వసుధ ఇన్‌ఫ్రా హౌసింగ్ సంస్థ మధురానగర్ విజయవాడకు చెందిన ఈ.సుగుణ బాబు, గోపు కిషోర్, దుట్టారాంప్రసాద్'లు అమ్మవారికి అలంకారం నిమిత్తం 33.5 గ్రాముల బరువు గల నవరత్నాల ముక్కుపుడక సెట్‌ను ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనంనాంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

**అన్నదాన విరాళం**

ఆలయంలో నిత్యము నిర్వహించే అన్నదాన విరాళమునకు ముత్యాలంపాడు విజయవాడకు చెందిన దాత జిఎల్‌సిహెచ్ ఎస్‌విఎస్ ప్రసాద్, అనూరాధ కుటుంబ సభ్యులతో సహా రూ.1,00,116/-లు విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు.

## పురందేశ్వరి తీరు దారుణం.. ఇక ఆమె వెంట పడతా!

### ఎన్టీఆర్ నాణెం ఆవిష్కరణకు తనను ఆహ్వానించకపోవడంపై లక్ష్మీపార్వతి ఆవేదన



**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాత వార్తప్రతినిధి:** దివంగత నందమూరి తారకరామారావు పేరుపై రూ.100 స్మారక నాణం విడుదల కార్యక్రమంపై నందమూరు లక్ష్మీపార్వతి తీవ్రాగ్రహం వ్యక్తం చేసారు.ఇది కుటుంబ కార్యక్రమా!, ప్రభుత్వ కార్యక్రమా? అని ప్రశ్నిం చారు.తనను ఆహ్వానం అందించక పోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.ఇక నుంచి తన పోరాటం పురందేశ్వరిపైనేన న్నారు.సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్‌కు తీరని అన్యాయం చేసిన వారిలో చంద్రబాబు బయటకు కన్పిస్తే,అంతర్గతంగా కుట్ర రాజకీయం చేసిందంతా దగ్గుబాటి పురంద్రేశ్వరి అన్నారు.రాజకీయాల్లో రావాలన్న ఆమె ఆలోచనను అప్పట్లో ఎన్టీఆర్ అంగీకరించలేదన్నారు.ఎన్టీఆర్ పేరుతో రూ.100 నాణం విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారుర.తనకు ఆహ్వానం అందించకపోవడం,నన్ను పిలవక పోవడం తప్పు అన్నారు.ఇన్విటేషన్ చూస్తే ప్రైవేటు ఫంక్షన్‌కి రాష్ట్రపతిగా అతిధిగా వెళ్తున్నట్లు ఉందన్నాడు,ఎన్టీఆర్ భార్యగా తనను పిలవకపోవడం అనా య్యయమన్నారు.ఆయన ప్రాణాలు తీసిన వాళ్ళు వారసులుగా చలామణి అవుతున్నారన్నారు.భార్యగా నాణం అందుకోవడానికి అర్హత తనకే ఉందన్నారు.వీళ్ళకు లేదు,తండ్రికి వెన్నుపోటు పొడిచిన వ్యక్తులా కుటుంబ సభ్యులుగా చెలామణి అవుతారా? పురంద్రేశ్వరి ఎంతో దుర్మార్గురాలు, నా వల్ల మీకు జరిగిన నష్టం ఏమిటీ అన్నారు. ఎన్టీఆర్ కొడుకులు అమాయకులు, కూతుళ్ళు పురంద్రేశ్వరి,భవనేశ్వర్లులే దుర్మార్గులన్నారు. పురందేశ్వరి తన కట్టుకున్న భర్తను అత్యంత దారుణంగా మోసం చేసిన చంద్రబాబుతో కలిసి కుట్ర చేస్తోందన్నారు.పురంద్రేశ్వరి ఎంతో దుర్మార్గురాలు, ఇకపై ఆమె తిరిగే ప్రతి నియోజకవర్గంలో తాను తిరుగుతానన్నారు.ఒక్క సీటు కుడా ప్రచారం చేస్తానన్నారు.పురందేశ్వరి, చంద్రబాబుల కుట్రను ప్రజలకు వివరిస్తానన్నారు.వాళ్ళ పట్ల ఎన్టీఆర్ ఏమన్నారో ప్రజలకు వివరిస్తానన్నారు. ఎన్నాళ్ళు వీళ్ళ నుండి అవమానాలు పడుతూ ఉండాలన్నారు. పురంద్రేశ్వరికి నేను ఏమీ అడ్డం వచ్చానన్నారు. ఆయన కష్టాల్లో ఉంటే పురంద్రేశ్వరి వచ్చిందా? నన్నెందుకు చులకన చేస్తున్నారు.నన్ను చులకన చేస్తే ఎన్టీఆర్‌ను చేసినట్లే, ఎన్టీఆర్‌ను చంద్రబాబు బయటకు వెన్నుపోటుకు ఇంటర నల్‌గా పురంద్రేశ్వరి ప్రధాన కారకురాలు అన్నారు.పురంద్రేశ్వరిని ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వద్దు అన్నారని ఎన్టీఆర్‌పై కుట్ర చేసిందన్నారు.తండ్రిపై కోపంతో కాంగ్రెస్‌లోకి వెళ్ళింది. కేంద్రమంత్రిగా ఉండి అవినీతి చేసిందన్నారు.ఆఖరికి కాంగ్రెస్‌కు వెన్నుపోటు పొడిచిందన్నారు,.ఆమె అవినీతి కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచుతానన్నారు.

## అక్టోబర్ 10న రైల్వే సహకార సొసైటీ ఎన్నికలు

### సెప్టెంబర్ 1-12ల మధ్య నామినేషన్ల జారీ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సహకార సొసైటీ ఎన్నికలు అక్టోబర్ 10న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఎ.వెంకటరెడ్డి సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల నామినేషన్లను సెప్టెంబర్ 1 నుంచి 12 వరకు ఆఫీసు పనివేళల్లో సికింద్రాబాద లోని సొసైటీ కార్యాలయంలో జారీ చేస్తామని, భర్తీ చేసిన నామినేషన్లను సెప్టెంబర్ 08 నుంచి 12 తేదీల మధ్య సొసైటీ కార్యాలయంలో అందజేయాలని, సెప్టెంబర్ 12న, స్వీకరించిన నామినేషన్ల జాబితాను ప్రదర్శన, సెప్టెంబర్ 13 నుంచి 16 వరకు నామినేషన్ల పరిశీలన, సెప్టెంబర్ 16న, ఎన్నికల్లో పోటీకి అర్హులన అభ్యర్థుల నామినేషన్ల జాబితాను ప్రదర్శిస్తామని, సెప్టెంబర్ 19 నుంచి 23 వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది.

## ఎపిలో ఆన్‌లైన్ రమ్మీ నిషేధం వద్దన్న రాష్ట్రహైకోర్టుకు సుప్రీం కీలకాదేశాలు

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆన్‌లైన్ రమ్మీ నిషేదం వద్దని గతంలో ఆదేశించిన హైకోర్టుకు భారత అత్యున్నత న్యాయస్ధానం సుప్రీం కోర్టు కీలకాదేశాలు జారీ చేసింది.ఆన్‌లైన్ రమ్మీ నిషేదం వద్దన్న హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది.ఆన్‌లైన్ రమీ గేమా? అదృష్టమా అనే అంశంపై హైకోర్టు ఒక కమిటీ ఏర్పాటు చేసింది.



ప్రస్తుతం హైకోర్టు ఆదేశాలను మధ్యంతర ఉత్తర్వులుగానే పరిగణించాలని సుప్రీంకోర్టు తన ఆదేశాల్లో పేర్కొంది. కమిటీ నివేదిక తరువాతనే అన్ని విషమాలు పరిశీలించాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు ఆదేశించింది. మధ్యంతర ఉత్తర్వులు దీనిపై ప్రభావం చూపొద్దని ఆదేశించింది.ఈ అంశంపై కేంద్ర నిబంధనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోవాలని సు ప్రీం సూచించింది.హైకోర్టు తుది తీర్పు మూడు వారాల వరకు అమల్లోకి తీసుకుని రాకూడదని తెలిపింది.ఆన్‌లైన్ రమీ మ్ వలన పలువరి జీవితాలు ఛిద్రం కావడం,పలువురు రమ్మీలో ఆర్థికంగా దెబ్బతిని ఆత్మహత్యలకు పాల్పడ్డారు.ఆన్‌లైన్ రమ్మీ ప్రభావం ఆఖరి స్కూల్ పిల్లలపై తీవ్రంగా చూపింది.పలు ఘటనల నేపథ్యంలో ఏపీలో ఆన్‌లైన్ రమ్మీని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై రమ్మీ నిర్వాహకులు రాష్ట్ర హైకోర్టును ఆదేశించారు.హైకోర్టు ప్రభుత్వ ఉత్తర్వులను నిలిపివేసింది.దీంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.దీంతో ఈ కేసును పరిశీలించిన సుప్రీంకోర్టు హైకోర్టుకు కీలకాదేశాలు ఇచ్చింది.

# యధేచ్ఛగా తొలగింపు

≫ ఎన్నికల ప్రక్రియ సమగ్రతను రక్షించే స్వతంత్ర రాజ్యాంగ సంస్థగా ప్రజల హక్కులను కాపాడేందుకు ఇసిఐ తక్షణ చర్యలు తీసుకోవాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. సోమవారం రాష్ట్రంలో ఓటర్ల తొలగింపు,ఇష్టానుసారంగా మార్పులు జరిగాయంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేశారు. ఈమేరక లేఖ రాశారు.1950 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం ఎపిలో నిష్పక్షపాత ఎన్నికల నిర్వహరణకు ఇసిఐ చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే ప్రక్రియలో ఢిల్లీకి రావటం జరిగిందన్నారు. 45 ఏళ్లుగా రాజకీయంగా దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషిచేశామన్నారు. ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో వింత సమస్య, విచిత్ర మైన సమస్య ఏర్పడిందన్నారు. ఎపుడూ కూడ ఒక పార్టీ ఓట్లను తీసేసే ఆలోచన ఇంతవరకు చరిత్రలో ఎవరికీ రాలేదన్నారు. అలాంటిది ఓటర్లను తీసేసిన సందర్భంగా సాక్ష్యాధారాలతో సహ ఇప్పటికే చాలా సార్లు పోరాడామని అన్నారు. చాలా దారుణమైన కార్యక్రమాలు చేశారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నర సంవత్సరాలుగా చూస్తే నాలుగైదు ఎన్నికలు జరిగాయన్నారు. ఒకటి పార్లమెంట్ బైఎలక్షన్‌లో బోగస్ కార్డులను ముద్రించారని వాటిని మీడియా ఎదుట చూపించారు. బోగస్ ఎపిక్ కార్డులను ముద్రించారని ఎక్కడా కూడ నెంబరు కూడ లేకుండా ఇష్టానుసారంగా ప్రింట్ చేశారన్నారు. ఎక్కడికక్కడ ఓట్లేస్తే రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని వీటిని ఎస్టాబ్లిష్ చేసిన తర్వాత కూడ చర్యలు తీసుకోలేకపోయారన్నారు. ఎన్నికల కమిషన్ యాక్షన్‌కు ఇన్‌ష్యియేట్‌చేసినా రాష్ట్రప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోకుండా నిర్వీర్యం చేసే పరిస్థితికి వచ్చారన్నారు. దీనిపై తాము కోర్టుకు కూడ వెళ్లటం జరిగిందన్నారు. మరోకటి స్థానిక సంస్థల ఎన్నికల విషయానికొస్తే.. 80శాతం నయానోభయానో, బెదిరించి ఏకగ్రీవం చేసుకున్నారని అన్నారు. మరోవైపు నామినేషన్ వేయనీయకుండా చేయటానికి ఎన్నిప్రయత్నాలు చేయాలో అన్నీ చేసి, ఒకవేళ నామినేషన్ వేస్తే బెదిరించి, భయపెట్టి మళ్లా తీసుకెళ్లి విత్‌డ్రా చేయించారన్నారు. దీనికి పోలీసు వ్యవస్థ అదేమాదిరిగా రౌడీయిజం, అధికార వ్యవస్థ మొత్తం వీరికి సహకరించిందన్నారు. సాక్షాత్తూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నాకే రక్షణ లేదనే పరిస్థితికొచ్చారన్నారు. ఆ పరిస్థితులను వీళ్ల ఇష్టప్రకారం చేసేలా వచ్చారన్నారు. మొన్న గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గాల్లో మూడు చోట్ల ఎన్నికలు జరిగాయని, ఆ మూడు ఎన్నికల్లో డాక్యుమెంట్స్ లో డిగ్రీ సర్టిఫికెట్లును ఫోర్జరీ చేసిన దొంగ ఓట్లు వేయించే పరిస్థితికి వచ్చారన్నారు. వాటన్నింటినీ సాక్ష్యాధారాలతో చెప్పామని, ఆ మూడుఎన్నికల్లో మేమే గెలిచామన్నారు. వారు ఎన్ని తప్పుడు పనిచేసినా చివరికి ప్రజలకు నిర్ణయిస్తారన్నారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కూడ నిర్వీర్యం చేసే పద్ధతి పెట్టుకున్నారని అన్నారు. కార్యకర్తలు బయటికి వస్తే కేసులు పెట్టటం, సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెడితే కేసులు పెట్టటం, ఎవరైనాగానీ తనకు అన్యాయం జరుగుతూ ఉంది అని అంటే ఇళ్లమీద పడిపోవటం. డాక్టర్ సుధాకర్ ఉదంతమే ఒక ఉదాహరణ అన్నారు. ఆయన ఒక మాస్క్ ఇవ్వాలని అడిగారని, అదీ కోవిడ్ టైంలో అనిచెప్పారు. మమ్మల్నే అడిగేంత ధైర్యమా అంటూ ఆయన్ని పిచ్చివాడిగా ముద్రవేసి వేధించి వేధించి చంపేశారని అన్నారు. ఇలాంటివి కొన్ని వందల సంఘటనలు జరిగాయన్నారు. అడ్మినిస్ట్రేషన్ అంతా భయభ్రాంతులను చేసే పనిగా ఉందన్నారు. ఎవరైనా మాట్లాడితే వారిని విఆర్‌లో పెట్టటం, ఎవరైనా ఎదురుతిరిగితే ఎసిబి దాడులు చేయించటం చూస్తున్నామన్నారు. ఈ విధంగా ఒక ఎన్జీఓ నాయకుడిని కూడ పాత కేసులు పెట్టి జైల్లో పెట్టేయటం చేస్తున్నారని అన్నారు. దీంతో ఒకవిధంగా భయభ్రాంతులకు గురై ఎవ్వరూ మాట్లాడలేని పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. ఇటీవల ఇరిగేషన్‌కు సంబంధించి పర్యటనలో తనపై చాలా కేసులు పెట్టారన్నారు. నా 45 ఏళ్ల రాజకీయజీవితంలో నాపై ఎవరూ కేసులు పెట్టలేదన్నారు. రౌడీయిజం నాకు తెలియదన్నారు. ముఠానాయకులను అణచివేశాను గానీ ఇలాంటి చెత్తపనులను నేనెప్పుడూ చేయలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తే జరిగిన అవినీతిని ప్రజలకు చెబుతూ ఉంటే నాపై దాడిచేసి నాపైనే 307 కేసులు పెట్టారన్నారు. అంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం అయిపోతుందో అందరూ అర్థం చేసుకోవాలన్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల కమిషన్‌కు సంబంధించి ఎన్నో సంవత్సరాలుగా టెస్ట్ మెథర్డ్స్‌తో అందరూ ముందుకు పోతున్నారని, టీచర్లను ఎన్నికల్లో ప్రిసైడింగ్ ఆఫీసర్స్‌గా, బిఎల్‌ఓలుగా నియామకం చేస్తుంటారని, కానీ ఇవాళ వీళ్లు చేసే పనిచూస్తుంటే కొత్తగా ఈ ప్రభుత్వ హయాంలో పంచాయతీ సెక్రటరీలు, వీటన్నింటిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. విశాఖలో 40వేల ఓట్లను తీసేశారని అన్నారు. మచిలీపట్నంలో 5వేల పైచిలుకు ఓట్లను తీసేశారన్నారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల అధికారి చర్యలు తీసుకోవాలని ఆదేశించినా పట్టించుకోలేదన్నారు. 15లక్షల మంది దొంగ ఓట్లు చేర్చటం, ఉండేవాళ్లని తీసేయటం, వాటన్నింటినీ ఒక సిడి రూపంలో తీసుకొచ్చి సాక్ష్యాధారాలతో మాట్లాడుతున్నానని అన్నారు. కనిగిరిలో కూడ ఇష్టానుసారంగా దొంగ ఓట్లను చేర్చారన్నారు. అదేవిధంగా ఓటర్ల డేటాను వలంటీర్లు తీసుకుని ప్రైవేటు వ్యక్తులకు పంపుతున్నారన్నారు. వీటన్నింటినీ సాక్ష్యాధారాలతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. ఎన్నికలకు ముందే అన్నీ సరిచేయాలని, ఎపిలో ఓట్ల అక్రమాలను సరిదిద్దాలని కోరారు. ఓటర్ల వ్యక్తిగత డేటా వలంటీర్లకు ఎందుకు?అని అన్నారు. ఓటర్ల వ్యక్తిగత డేటాను ప్రైవేటు సంస్థలకు ఇస్తున్నారని, ఎపిలో జరుగుతున్న ఓట్ల అక్రమాలు దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. ఎన్నికల కమిషన్ అధికారులు ఎపికి వచ్చి పరిశీలించి, పూర్తిస్థాయిలో కమిటీ వేసి ఎపిలో ఓట్ల అక్రమాలపై దర్యాప్తు చేయాలని కోరారు.

## హైకోర్టులో టిటిడి పాలక మండలి సభ్యుల నియామకంపై పిల్

**విజయవాడ, ఆగస్టు 28, ప్రభాతవార్తప్రతినిధి:** టీటీడీ పాలకమండలిలో కొందరు సభ్యుల నియామకంపై ఫిల్ దాఖలైంది.చింతా వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఈ ప్రజా ప్రయోజన వ్యాఖ్యం దాఖలైంది.నేరచరిత్ర,లిక్కర్ వ్యాపారాలు చేస్తున్న వారిని టీటీడీ బోర్డులో నియమించడం మంచి విధానం కాదని చింతా వెంకటేశ్వరరావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు.బోర్డు మెంబర్లుగా క్రిమినల్ కేసులు ఉన్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో మెంబర్‌గా అత్యంత అవినీతి ఆరోపణలు ఎదుర్కొపి న్యాయస్దానాల ద్వారా తొలిగించబడిన కేతన్ దేశాయ్, లిక్కర్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొన్న శరత్ చంద్రారెడ్డి నియామకాలు సవాల్ చేస్తూ ఫిల్ దాఖలు చేసారు,.వెంటనే ఈ ముగ్గురిని టీటీడీ బోర్డు మెంబర్లుగా తొలిగించాలని ఫిల్‌లో పేర్కొన్నారు.,టీటీడీ కోట్ల భక్తుల మనోభావాలతో ముడిపడి ఉందన్నారు.ఇటువంటి నేరచరిత్ర, నీతి బాహ్యమైన కేసులు ఉన్న వారిని నియమించడం భావ్యం కాదన్నారు,.టీటీడీ ట్రస్టీలుగా నియమించబడిన వారు దుర్వాసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు,.ఈ ఫిల్‌ను హైకోర్టు బుధవారం విచారించే అవకాశం ఉందంటున్నారు.ఈ కేసులో పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రావణ్ హైకోర్టుకు వాదనలు విన్పించనున్నారు.




బషీర్‌బాగ్‌లో విద్యుత్ అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న వామపక్షాల నేతలు

## విద్యుత్ చార్జీలు అడ్డగోలుగా పెంచితే ఉద్యమిస్తాం:వామపక్షాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 28 ప్రభాతవార్త:** అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచి విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తే విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్ఫూర్తితో మరో ఉద్యమాన్ని చేపడతామని వామపక్ష పార్టీలు హెచ్చరించాయి. విద్యుత్ ఉద్యమం 23వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం బషీర్‌బాగ్‌లోని విద్యుత్ అమర వీరుల స్థూపం వద్ద అమరులు బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డిలకు ఘనంగా నివాళులు అర్పించిన సందర్భంగా వామపక్ష పార్టీనేతలు ప్రసంగించారు. సిపిఎం జాతీయ పొలిట్ బ్యూర్ సభ్యుడు బి.వి. రాఘవులు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఇ.టి.నర్సింహ్మా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జి.నర్సింగ్‌రావు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు చలపతిరావు, వి.సంధ్య, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ నాయకుడు గుర్రం విజయ్‌కుమార్, ఎంసిపిఐ -యూ కార్యదర్శి గాదగోని రవి, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు అన్వేష, ఎస్ఎల్ పద్మ, ఎస్‌యుసిఐ (సి) నాయకుడు సిహెచ్ మురహరి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌వి ప్రసాద్, ఆర్‌ఎస్పీ రాష్ట్ర నాయకుడు జానికిరాములు తదితరులు నివాళులు అర్పించారు. రాఘవులు మాట్లాడుతూ సరళీకరణలో భాగంగానాడు చంద్రబాబు ప్రభుత్వం భారీగా విద్యుత్ చార్జీలు పెంచిందని, ప్రైవేటుసంస్థలకు లాభాలు చేకూర్చేవిధంగా చేసిందని దీన్ని వ్యతిరేకించి వామపక్షాలు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. వేలాది మంది చలో అసెంబ్లీ నిర్వహిస్తే పోలీసులు వేలాది మందిపైన లాఠీచార్జీ చేశారని, కాల్పులు జరిపారని ఈ కాల్పులలో ముగ్గురు అమరులైనారిన ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి చేస్తున్న దుర్మార్గమైన పాలనను వ్యతిరేకించకుండా వైసిపి, బిఆర్ఎస్ పార్టీలు ఉన్నాయని, బిజెపి దేశ ద్రోహం చేస్తుంటే అందులో ఈ రెండు పార్టీలు పాలుపంచుకుంటున్నాయని ఆరోపించారు. చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రపంచబ్యాంకు పెట్టుబడి దారి విధానాలను అమలు చేస్తూ విద్యుత్ సవరణ బిల్లును తీసుకువచ్చిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ నీటి మోటర్లకు విద్యుత్ మీటర్లను బిగించిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, తక్షణమే కేంద్రం విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## హామీ ఇస్తే అమలు చేయడమే కాంగ్రెస్ విధానం

### టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రవి

**హైదరబాద్, ఆగస్టు 28,ప్రభావార్త:** కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందంటే అది ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. డిక్లరేషన్ అన్ని పరిశీలించి తీసుకున్న నిర్ణయమే అని టిపిసిసి సీనియర్ వైస్ ప్రసిడెంట్ మల్లు రవి తెలిపారు. గాంధీ భవన్‌లో ఆయన సోమవారం మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎందుకు మా డిక్లరేషన్‌ను వ్యతిరేకిస్తుందో వారికే తెలియాలి అని అన్నారు. బడ్జెట్‌లో అన్ని రకాల ఆర్థిక సౌలభ్యం వున్న అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ డిక్లరేషన్ ప్రకటించామని ఆయన అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నేరవేర్చమని తెలంగాణలో కూడా నెరవేరుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మేం బిఆర్ఎస్ వలే దళితుడిని ముఖ్యమంత్రి చేయాలని, మూడెకరాలు ఇస్తామని చెప్పడంలేదని ఆయన తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి తప్పకుండా వస్తామని ఆయన తెలిపారు.

## వచ్చే నెలలోనూ వర్షాలు అంతంత మాత్రమే

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ఈ నెలలో వర్షాభావ పరిస్థితులు ఎదురు కావడంతో రైతాంగం ఆశలన్నీ ఇక సెప్టెంబరుపైనే పెట్టుకున్నారు. కానీ వారికి వాతావరణ శాస్త్రవేత్తలు చేదు వార్త చెప్పారు. ప్రైవేటు వాతావారణ సంస్థలు స్కైమెట్, ఏషియన్ క్లైమేట్ సెంటర్లు వెల్లడించిన వివరాల ప్రకారం దక్షిణ, మధ్య భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో కృష్ణా, గోదావరి బేసిన్లలో వర్షాలు తక్కువగా కురుస్తాయని స్పష్టం చేశాయి. పసిఫిక్ మహా సముద్రంలో ఏర్పడ్డ ఎల్ నినో ప్రభావంతో ఈ నెలలో తీవ్ర వర్షాభావం కొనసాగుతోంది. ఎల్ నీనో ప్రభావంతో పగటి పూట ఉష్ణగ్రతలు సాధారణం కంటే 1.5 నుండి 2.5 డిగ్రీల వరకూ అధికంగా నమోదవుతున్నాయి. రోజూ సాధారణం కంటే 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. వర్షా కాలంలో కూడా విద్యుత్ వినియోగం పెరిగి రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి.

## ములుగు జిల్లాలో వి-చిత్రం

### బ్యాంకు ఖాతాల్లో రూ.లక్ష వరకూ జమ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:**ములుగు జిల్లాలో విచిత్రకరమైన సంఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని ఏటూరునాగారంలో స్థానికులు పలువురి బ్యాంకు ఖాతాల్లో 10వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకూ సొమ్ములు జమ అయ్యాయి. ఎస్‌బిఐతో పాటు, వివిధ బ్యాంకు ఖాతాల్లో ఈ విధంగా అకస్మాత్తుగా నగదు జమ కావడంతో స్థానికులు ఒక్కసారిగా విస్మయానికి గురయ్యారు. అసలు ఆ నగదు ఎక్కడి నుండి, ఎవరు జమ చేశారనే విషయం ఎవరికీ అర్థం కాక అయోమయంలో పడ్డారు. కొందమంది అయితే ఆ విధంగా ఖాతాల్లో జమ అయిన నగదును విత్ డ్రా కూడా చేసుకున్నారు. మరికొందరు తమ బ్యాంకు ఖాతాల్లో బ్యాలెన్సులను చెక్ చేసుకుంటున్నారు. దీంతో ఈ అంశం ప్రస్తుతం ములుగు జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సంఘటనపై పోలీసులు సైతం వివరాలు సేకరిస్తున్నట్లు తెలియవచ్చింది.

## ఆర్టీసీ టీ-9 టికెట్ల తాత్కాలిక నిలిపివేత

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాఖీ పౌర్ణమికి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని టీ-9 టికెట్లను నిలిపివేస్తున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. ఈ నెల 29వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు ఈ టికెట్ల నిలుపుదల అమల్లో ఉంటుందని సోమవారం ఒక ప్రకటనలో సంస్థ తెలిపింది. సెప్టెంబరు 1వ తేదీ నుండి యధాతథంగా వీటిని అమలు చేయనుంది. రాఖీ కారణంగా బస్సుల్లో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనా వేసిన సంస్థ ఆ సమయంలో ప్రయాణీకుల వివరాలు టిమ్స్ మిషన్లలో నమోదు చేసి టీ-9 టికెట్లను ఇవ్వడం కండక్టర్లకు ఇబ్బందికరంగా ఉంటుందని భావిస్తోంది. కాగా పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణీకులకు టీ-9 పేరుతో 30, 60 కిలోమీటర్ల దూరానికి గాను రెండు రకాల టికెట్లను ఆర్టీసీ జారీ చేస్తోంది.

## వర్షాల కోసం ముస్లిం సోదరుల ప్రార్థనలు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం సాగు సీజను ప్రారంభమై మూడు నెలలు గడచినా వర్షాలు కురవక కరువు ఛాయలు అలముకున్నాయి. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంట భూములు బీటలు వారుతున్నాయి. పంటలు వేసిన పంటలు ఎండిపోతున్నాయి. దీంతో ఏమి చేయాలో తోచక రైతులు ఆకాశం వైపు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ముస్లిం బాగా కురవాలని రాష్ట్రంలోని గద్వాల్ జిల్లా మానవపాడు మండలంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్రం మొత్తం వర్షం కురవాలని ముస్లింలు మండల కేంద్రంలోని జామియా మసీదు నుండి ఒక కిలోమీటరు దూరం నడుచుకుంటూ వెళ్లి సమీపంలోని పంట భూముల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సామూహికంగా ముస్లింలు అందరూ సలాతుల్ ఇస్తిస్కా నమాజ్ చేశారు.

# పొత్తున్నా..హుస్నాబాద్‌లో కాంగ్రెస్

### హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ అసమర్థుడు

### బోయినపల్లి వినోద్‌కుమార్ చర్చకు ముఖం చాటేసాడు

### మీడియా సమావేశంలో మండిపడ్డ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్,ఆగస్టు28,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వామపక్షాలతో కాంగ్రెస్ పార్టీకి పొత్తు కుదిరినా హుస్నాబాద్ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ రంగంలో ఉంటుందని క్యాడర్ ఆందోళన చెందవద్దని మాజీ పార్లమెంట్‌సభ్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్‌హాల్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ జాతీ నాయకులు వామపక్షాలతో చర్చలు చేసింది నిజమేనని, అయినా హుస్నాబాద్‌ను కాంగ్రెస్ వదులుకోదని చెపుతూ ఒకవేళ అటు ఇటు అయితే తాము కాంగ్రెస్ పార్టీ పక్షాన రాష్ట్రకమిటీ,జాతీయకమిటీ దృష్టికి తీసుకెళ్ళి అర్థం చేయిస్తామని ఎట్టి పరిస్థితిలోనూ హుస్నాబాద్‌లో మాత్రం కాంగ్రెస్ పార్టీ పోటీలోనే ఉంటుందని పొన్నం ప్రభాకర్‌గౌడ్ స్పష్టం చేశారు. ఈ విషయంతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోనిఅభివృద్ధి సంక్షేమంపై కూడా మాట్లాడుతూ ప్రధానంగా హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ అసమర్థుడని చేతకాని దద్దమ్మలా నియోజకవర్గంలో వ్యవహరించాడని పొన్నం ప్రభాకర్‌గౌడ్ మండిపడ్డారు. షాదీముబారక్,కళ్యాణలక్ష్మి లాంటి సంక్షేమపథకాలు మాత్రమే అభివృద్ధి కాకుండా ఇతరత్రా ఇంకా ఏమైనా అభివ ృద్ధిపనులు చేసాడా అని ప్రశ్నించారు. ఇక పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి విషయంపై తాను మాజీ పార్లమెంట్‌సభ్యులు బోయినిపల్లి వినోద్‌కుమార్‌కు లేఖలు రాసినా స్పందించలేదని ఇక బిజెపి బండి సంజయ్ కనీసం లేఖను అయినా తీసుకున్నాడని పొన్నం ప్రభాకర్‌గౌడ్ వివరించారు.హుస్నాబాద్‌ను సిద్ధిపేట జిల్లాలో విలీనం చేసినపుడు సైతం నోరుమెదపకుండా చూస్తూ ఊరుకున్నాడని ఇపుడు సిద్ధిపేట తరహాలోనే హుస్నాబాద్ అభివృద్ధిలో పరుగులు పెడుతుందా అని ప్రశ్నిస్తూ సతీష్‌కుమార్ చెప్పాలన్నారు..ఇక రైతాంగం విషయానికొస్తే గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో కుర్చీవేసుకుని కూర్చుంటా అన్న ముఖ్యమంత్రి కెసిఆర్ పదేళ్ళయినా ఇంతవరకు ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం సతీష్‌కుమార్ చేతకానితనానికి నిదర్శనమని పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. తనకు 30ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని తన మాటలను కార్యకర్తలు విశ్వషించాలని ధైర్యం నూరిపోసారు.ఎట్టి పరిస్థితిలోనూ హుస్నాబాద్‌లో కాంగ్రెస్‌పార్టీ రంగంలో ఉంటుందని పొన్నం ప్రభాకర్‌గౌడ్ ధీమాగా చెప్పారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి,సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య,మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ చిత్తారి పద్మరవిందర్,సిద్ధిపేట జిల్లా ప్రధాన




సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

కార్యదర్శి చిత్తారి రవిందర్,కరీంనగర్ ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవిందర్,కరీంగనర్ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్‌నేత, హుస్నాబాద్,అక్కన్నపేట,కోహెడ,చిగురుమామిడి మండలాల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య,మంద ధర్మయ్య,కంది తిరుపతిరెడ్డి,హుస్నాబాద్ మున్సిపల్‌కౌన్సిలర్లు వల్లపు రాజు,పున్న సదిలావణ్య,యూత్ అధ్యక్షులు విద్యాసాగర్,వెన్న రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూదరి నర్సాగౌడ్, పూదరి వేణుగోపాల్‌గౌడ్, బొడిగె పర్శరాములు, బూరుగు కిష్టస్వామి, గట్టు ప్రశాంత్ తదితరులున్నారు.

## సాయిచంద్ కుటుంబానికి సిఎం కెసిఆర్ అండ: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

### పార్టీ తరఫున రూ.50లక్షల చెక్కులు పంపిణీ



సాయిచంద్ తండ్రి, చెల్లెలుకి రూ.25లక్షల చొప్పన చెక్కులను అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విప్ బాల్కసుమన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ప్రముఖ గాయకుడు, కవి, ఉద్యమకారుడు సాయిచంద్ మరణం తెలంగాణకు తీరని లోటని, సాయిచంద్ కుటుంబానికి సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా అమరచింతలోని దివంగత సాయిచంద్ ఇంటికి వెళ్లి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ తరఫున ఆయన తండ్రి వెంకట్రాములుకు రూ.25లక్షలు, సోదరి ఉజ్వలకు రూ.25లక్షల చెక్కులను విప్ బాల్కసుమన్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ సురభీ వాణీదేవికి అందజేశారు.

ఈసందర్భంగా మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యం చేయడంతో సాయిచంద్ ఎంతో గొప్ప పాత్ర పోషించాడని, రాష్ట్ర ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు విరించడంలోనూ సాయి తనదైన ముద్ర వేశాడని గుర్తుచేశారు. ఆయన మన మధ్య లేకున్నా పాట రూపంలో చిరకాలం గుర్తుండిపోతారని పేర్కొన్నారు. సాయిచంద్ అకాల మరణం చెందిన ఆయన కుటుంబానికి సర్కారు అండగా ఉందని, సాయిచంద్ భార్యకు కార్పొరేషన్ పదవి ఇచ్చారని, అంతేకాకుండా పిల్లలకు రూ.కోటి సాయం అందించారని చెప్పారు. సాయి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు.

## హంతకుడే సంతాపసభ పెట్టినట్లు ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్

### వంద సీట్లు గెలుస్తాం, కామారెడ్డిలో మాట్లాడిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, ఆగస్టు28,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ దళితులను మరోసారి మోసం చేసేసే ప్రయత్నం చేస్తున్నది ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. సోమవారం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ దేశాన్ని రాష్ట్రాన్నిఎక్కువ రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ భావదారిద్ర్యంతో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించినదని విమర్శించారు. దేశంలో దళితుల సంక్షేమం కోసం పనిచేసేది ఒక్క తెలంగాణ మాత్రమే రాజస్థాన్ కర్నాటకలో ఇలాంటటి పథకాలు లేకపోయినా ఏదో గొప్పలకు పోతున్నారని ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చేశారని ఆమె ఎద్దేవా చేశారు. ఏఐసిసి మల్లికార్జునఖర్గే తెలంగాణకు వచ్చి ఎస్సీ డిక్లరేషన్ చేయడం అర్రాస్ పాట పాడినట్లు వుందని ఎగతాళి చేశారు. ఎస్సీలను ఎన్నో ఏండ్లుగా పేదరికంలో ఉంచిన చరిత్ర కాంగ్రెస్‌ది అని మండిపడ్డారు. ఆపార్టీ రాజకీయ లబ్దికోసం చేసే ఎత్తుగడలు తప్పా దళితుల కోసం చేసేదేమీ లేదని ఆమె ఆవేదనతో అన్నారు,ఇన్నిరోజులు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ దళితులకు ఏంచేసిందని నిలదీశారు. రైతులకోసం బిజెపి మీటింగ్ పెట్టడం దానికి అమిత్‌షా రావడం హంతకుడే సంతాపసభ పెట్టినట్లు ఉందని ఆమె అన్నారు,.తెలంగాణలో ప్రారంభించిన రైతుబంధు పథకం కాపి





సోమవారం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతున్న కవిత

కొట్టి కేంద్రంలో 13కోట్ మందికి రైతు బంధు పథకం ప్రారంభించి చివరికి 2.5కోట్ల మందిరైతులకుపరిమితంచేశారని ఆమె అన్నారు. బిఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నదని చెప్పారు. కాంగ్రెస్ బిజెపికి అభ్యర్థులు అన్ని నియోజకవర్గాలలో లేరని ఆమె తెలిపారు.

## ఓడినోళ్లకు మంత్రి పదవులు, గెలిచినోళ్లకు పెదవి విరుపులు

### బిసి మహిళాసంఘ రాష్ట్ర సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 28 ప్రభాతవార్త :** ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన అగ్రవర్గాలకు భయపడి వారికి మంత్రి పదవులు ఇస్తున్నారని, గెలిచిన బిసి ఎమ్మెల్యేలపట్ల వివక్ష చూపుతూ విస్మరించి, రాజకీయ బ్లాక్‌మెయిలింగ్ చేసిన వారికి మంత్రి పదవులు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తుతూ ఓడినోళ్లకు మంత్రి పదవులు, గెలిచినోళ్లకు పెదవి విరుపులా బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఎద్దేవా చేశారు. సోమవారం సాయంత్రం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో బిసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణిమంజరి సాగర్ సభాధ్యక్షతన జరిగిన బిసి మహిళా



సమావేశంలో ప్రసంగిస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, మణిమంజరి, విక్రమ్‌గౌడ్, శ్యామ్ తదితర బిసి మహిళా నాయకులు

సంఘం రాష్ట్ర సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాజుల బిఆర్ఎస్ రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ప్రకటించిన 115మంది అభ్యర్థుల జాబితాలో జనాభాలో సగభాగమున్న మహిళలకు 7సీట్లు ఇచ్చారని, రాష్ట్రంలో 80లక్షలమంది బిసి మహిళలుంటే ఒక్కస్థానంలో కూడా అవకాశం కల్పించకుండా మొండిచెయ్యి చూపారని ఆవేదన వ్యక్తపరిచారు. బిసి మంత్రి ఈటల రాజేందర్ స్థానంలో ఇప్పటికే క్యాబినెట్‌లో 8మంది రెడ్డిలుంటే ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన మహేందర్‌రెడ్డికి మంత్రి పదవిచ్చి రాష్ట్ర క్యాబినెటంతా రెడ్డి, రావులమయం చేశారని ఆరోపించారు. బిసిలకు, బిసి మహిళలకు న్యాయం చేసిన బిఆర్ఎస్‌పై తిరుగుబాబు బావుటా ఎగురవేయాలని, కాంగ్రెస్, బిజెపిలు బిసిలకు జనాభా ప్రాతిపదికన టిక్కెట్లు కేటాయించాలని జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షుడు టి.విక్రమ్‌గౌడ్, యువజన సంఘం రాష్ట్రాధ్యక్షుడు కె.శ్యామ్ కురుమ, మహిళాసంఘ రాష్ట్ర కార్యదర్శి సమతాయాదవ్, స్వర్ణగౌడ్, మాధవి, శైలజ తదితర రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

### సెక్యూరిటీ సర్వీసెస్ జీవో 21 సాధన కోసం

## ఉద్యమిస్తాం: సిఐటియు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 28 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రైవేటీ సెక్యూరిటీ సర్వీసెస్, పరిశ్రమలలో వేలాది మంది ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికులకు సంబంధించి కార్మిక శాఖ జారీ చేసిన సెక్యూరిటీ సర్వీసెస్' కీ జీవో 21 వెంటనే గెజిట్ చేయాలని, ప్రైవేటీ సెక్యూరిటీ గార్డ్స్, అనుబంధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, అలైడ్ వర్కర్స్ యూనియన్స్ (సిఐటియు అనుబంధం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేసింది. అదే విధంగా సెక్యూరిటీ గార్డ్స్, అనుబంధ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్, కె.ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేష్, కమిటీ సభ్యులు యాటల సోమన్న డిమాండ్ చేశారు. జీవో సాధన కోసం సెక్యూరిటీ గార్డ్స్ అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళన కార్యక్రమంలో అపోలో సెక్యూరిటీ గార్డ్స్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్. దామోదర్, బుద్ధపూర్ణిమా సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.ఆరోగ్యమ్మ, మేడ్చల్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు రామకృష్ణ, నాయకులు హెచ్.శోభ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ రవాణా వ్యవస్థమెరుగుకు బిట్స్ పిలానిలో వర్క్‌షాప్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న డిజిపి అంజనీ కుమార్



శివార్లలోని బిట్స్ పిలాని క్యాంపస్‌లో పట్టణ రవాణా మెరుగు పరిచే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న డిజిపి అంజనీ కుమార్. చిత్రంలో మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి తదితరులున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా పట్టణ ప్రాంతాలలో మెరుగైన, రక్షణపరంగా పటిష్టంగా వుండే రవాణా వ్యవస్థను రూపొందించే అంశంపై హైద రా బాద్‌లోని బిట్స్ పిలానిలో సోమవారం నాడు ఒక వర్క్ షాప్ జరిగింది. టుటెం పేరిట జరిగిన ఈ వర్క్‌షాప్‌కు డిజిపి అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. మెట్రో రైల్ ఎండి ఎన్‌విఎస్ రెడ్డి, సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సహా బిట్స్ పిలాని సీనియర్ ప్రొఫెసర్లు పాల్గొన్న ఈ వర్క్‌షాప్‌లో డిజిపి మాట్లాడుతూ పట్ట ణ ప్రాంతాలో మెరుగైన, సురక్షితమైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి రావాల్సి న అవసరం వుందని అన్నారు. ఆయా ప్రాంతాల ప్రజల రోజువారి వాడకం కోసం ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, సీనియర్ సిటిజెన్లకు ఇది ఉపయోగకరంగా వుండాలని ఆయన తెలిపారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు దీనికి నిధులు సమకూర్చుతు న్న విషయాన్ని డిజిపి ఉదహరించారు. కొత్త రవాణా వ్యవస్థను వాడే వారు మొదటి, చివరి ట్రిప్పుల విషయంలోనూ సంతృప్తిగా వుండాలని డిజిపి కోరారు. ఇందుకు అం దుబాటులో వున్న టెక్నాలజిని వాడుకోవాలని ఆయన కోరారు. అభివృద్ధిలో ముంబాయి ఐఐటి, ఐఐటి ఖరగ్‌పూర్ అధ్యాపకులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ వర్క్‌షాప్‌లో బిట్స్ పిలాని డైరెక్టర్ ప్రొఫెసర్ సుధీర్, పరిపాలనా విభాగం డీన్ ప్రొఫెసర్ యోగేశ్వరి, ముంబాయి ఐఐటికి చెందిన ప్రొఫెసర్ అవిజిత్ మజి, ఖరగ్‌పూర్ ఐఐటికి చెందిని ప్రశాంత సాహు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై

## వామపక్ష, లౌకిక వాదులు ఐక్య ఉద్యమాలు చేయాలి

### సిపిఎం రాష్ట్ర నాయకుడు: చుక్క రాములు




రాజకీయ శిక్షణ తరగతుల సమావేశంలో మాట్లాడుతున్న చుక్క రాములు

**సిద్దిపేట రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై వామపక్షవాదులు, లౌకిక వాదులు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల సమావేశం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అయన శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ప్రభుత్వం మతం పేరుతో మరోసారి అధికారంలోకి రావడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. మతాలపై అధిపత్యం చేస్తూ ప్రజల మధ్య చీలికలు తెస్తుందన్నారు. మణిపూర్‌లో మైథిలకు నాగాలకు మధ్య వైరుధ్యం సృష్టించి హింసలను చెలరేపిందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని బొందపెట్టాలన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తూన్న ప్రజా కార్మిక మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో వామపక్షలు, ప్రజాస్వామిక, లౌకికవాదులు ఐక్యంగా పోరాటం చేద్దామన్నారు. మొదటిరోజు శిక్షణ తరగతులకు పార్టీజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా అంతర్జాతీయ-జాతీయ పరిణా మాలపై సీసీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎం.డి.అబా ్బస్ క్లాసు బోధించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు గోపాలస్వామి, కళావతి, సత్తిరెడ్డి, భాస్కర్, వెంకట్, కృష్ణారెడ్డి, యాదగిరి, రవికుమార్, భాస్కర్, శ్రీనివాసు, ప్రశాంత్, రమణారెడ్డి, రవీందర్, ఎంపిటిసి మంజులత, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.కాగా విద్యుత్ పోరాట అమరవీరులు రామకృష్ణ, విష్ణువర్ధన్, బాలస్వామిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రెండు బైకులను ఢీ కొట్టిన కారు

### భార్యభర్తలు మృతి: ఒకరికి తీవ్రగాయాలు

**నర్సాపూర్, ఆగస్టు 28 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు మృతి చెందగా మరోక వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద సోమవారం చోటు చేసుకుంది.ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం నిజాంపేట గ్రామానికి చెందిన భార్యభర్తలు నవీన్‌కమార్ సుజాత లు బైక్ పై మెదక్ వైపు నుండి నర్సాపూర్ వైపు వస్తున్నారు.ఈ క్రమంలో పెద్దచింతకుంట గ్రామానికి చెందిన కరుణాకర్ కూడ బైక్ పై వస్తున్నాడు. అయితే హైద్రాబాద్ నుంచి మెదక్ వైపు వెళ్తున్నకారు మార్గమధ్యలో షుగర్ ఫ్యాక్టరీ వద్దకు రాగానే కారు రెండు బైకులను ఢీ కొట్టింది.దీంతో బైకుల పై ఉన్న సంగారెడ్డి జిల్లా నిజాజంపేట కు చెందిన భార్య భర్తలు నవీన్‌కుమార్ సుజాతలు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి పెద్దచింతకుంట గ్రామానికి చెందిన కరుణాకర్ కు తీవ్ర గాయాలయ్యాయి.నర్సాపూర్ ప్రభుత్వసు ఆసుపత్రిలో పరీక్షించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో కరుణాకర్ కు మెరుగైన చికిత్సకోసం హైద్రాబాద్ కు తరిలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

### అసెంబ్లీ ఎన్నికల సమాయత్తంపై సిటీ పోలీసు అధికారులతో కొత్వాల్ భేటీ

## సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించాలి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మరో నాలుగు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం బందోబస్తు ఏర్పాట్ల కోసం సిటీ కొత్వాల్ ఆనంద్ నగర పోలీసు అధి కారులతో సోమవారం భేటీ అయ్యారు. ఎసిపి అంతకు పైస్థాయి అధికారులతో జరిగిన ఈ భేటీ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఎన్నికల నాటికి అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా వుండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో సమస్యాత్మక, అతి సమస్మాత్మక ప్రాంతాలను ముం దుగానే గుర్తించాలని, ఈ ప్రాంతాలలో ఆయా ప్రాంతాల అధికారులు పర్యటించి బందోబస్తును పటిష్టంగా వుండేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల వేళ అవ సరమయ్యే ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో పాటు ఇతర పోలీసు బృందాల మోహరింపునకు ముందుగానే సన్నాహాలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. సమస్యాత్మకంగా వుండే పోలింగ్ కేంద్రాలను ఇన్‌స్పెక్టర్లతో పాటు ఎసిపిలు ముందుగానే తనిఖీ చేసి, అక్కడ ఏర్పాట్లు ఎలా వుండాలనే దానిపై అంచనాకు రావాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల సమయంలో హింసాత్మక ఘటనలు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, గత ఎన్నికల సమయంలో హింసకు పాల్పడిన నేరగాళ్ల వివరాలు సేకరించాలని, దీంతో పాటు నేరగాళ్ళు, రౌడీలపై నిఘా వుంచాలని కమిషనర్ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో నియమించబడే అధికారులు తమ సహచర శ్రేణులతో సమన్వయంగా పనిచేయాలని ఆయన కోరారు. ఎన్నికల బందోబస్తు కోసం వచ్చే పారా మిలటరీ బలగాలు, ఇతర ప్రాంతాల పోలీసులకు వసతి సౌకర్యం విషయంలో ముందుగానే తగి న ప్రాంతాలను ఎంపిక చేయాలని ఆయా జోన్ల డిసిపిలకు కమిషనర్ ఆదేశించారు. దీంతో పాటు ఎన్నికల సమయంలో జప్తు చేసే వాటిని భద్ర పరిచేందుకు కూడా త గిన ప్రాంతాలను ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు సిపి విక్రం సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచి అదనపు కొత్వాల్ విశ్వప్రసా ద్, సిసిఎస్ జాయంట్ సిపి గజారావు భూపాల్, పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్. సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాస్ సహా అ న్ని జోన్ల డిసిపిలు పాల్గొన్నారు.



సోమవారం సిటీ పోలీసు అధికారులతో భేటీ అయిన కొత్వాల్ ఆనంద్

## బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెంచే దిశగా కోల్ ఇండియా

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** బొగ్గు ఉత్పత్తి సామర్ధ్యాన్ని పెంచే దిశగా కోల్ ఇండియా ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తోంది. ఇందుకుగాను ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపుకునేందుకు కొత్త గనుల అభివృద్ధి, పాత గనుల విస్తరణతో సహా వివిధ రకాల మార్గాలను అన్వేషిస్తోంది. ఇప్పటికే దేశంలో తగినంత బొగ్గు నిల్వలు ఉండగా, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వాటికి గిరాకీ పెరిగినా అందుకు తగినట్లుగా సరఫరా చేసేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు కోల్ ఇండియా అధికారులు వెల్లడించారు. కాగా గత ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియా రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తిని సాధించడం విశేషం. గత సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 186.95 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. జూన్ త్రైమాసికంలో కార్యకలాపాల ఆదాయం 35,983 కోట్ల రూపాయలుగా నమోదైనట్లు కోల్ ఇండియా అధికారులు తెలిపారు.

# వరల్డ్ అథ్లెటిక్స్‌లో భారత్ తొలి పసిడి పతకం



**బుడాపెస్ట్, ఆగస్టు 28:** వరల్డ్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌లో భారత ఆశాకిరణం నీరజ్‌చోప్రా స్వర్ణచరిత్ర సృష్టించాడు. ఈ మెగా ఈవెంట్‌లో దేశానికి తొలి బంగారు పతకాన్ని అందించాడు. పోటీలకు చివరిరోజైన ఆదివారం రాత్రి జరిగిన జావెలిన్‌త్రో ఫైనల్‌లో నీరజ్ రెండు ప్రయత్నంలోనే గరిష్ఠంగా 88.17 మీటర్ల దూరం విసిరి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. తొలి ప్రయత్నం ఫౌల్ అయినా ఏమాత్రం తడబడకుండా మరో భారీ త్రోతో ప్రత్యర్థులకు సవాల్ విసిరాడు. మూడో త్రోలో 86.32 మీ విసిరిన నీరజ్.. నాలుగో ప్రయత్నంలో 84.64 మీ. దూరానికి పడిపోయాడు. 2022లో జరిగిన చాంపియన్‌షిప్స్‌లో రజతం సాధించిన చోప్రా.. ఈసారి మెరుగైన ప్రదర్శనతో గోల్డ్ కొల్లగొట్టాడు. కాగా, ఫైనల్స్‌కు అర్హత సాధించిన మరో ఇద్దరు భారత అథెట్లు కిషోర్‌జనా గరిష్ఠంగా 84.77 మీటర్లు విసిరి ఐదో స్థానంలో, డిపి మను అత్యధికంగా 84.17 మీటర్లు విసిరి ఆరో స్థానంలో నిలిచారు. పాకిస్థాన్ త్రోయర్ అర్షద్ నదీమ్ 87.82 మీటర్లతో రజతం, చెక్ అథ్లెట్ జాకబ్ వాడ్లెజ్ 86.67 మీటర్లతో కాంస్యం దక్కించుకున్నారు. 2005లో లాంగ్‌జంప్‌లో అంజూబాబీ జార్జ్ కంచు పతకం సాధించింది.

**వాహ్‌వా.. పారుల్**

మహిళల 3000 మీటర్ల స్టీపుల్ ఛేజ్ ఫైనల్‌లో పారుల్‌చౌదరి జాతీయ రికార్డు టైమింగ్ (9:15.31 సెకన్ల)తో 11వ స్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ఒలింపిక్ అర్హతటైమింగ్ 9:23.00 సె.టైమింగ్‌తో స్వర్ణంనెగ్గగా.. కెన్యారన్నర్లు బిట్రెస్‌చెప్ కోచ్, పెయిత్ చిరోటిచ్ రజత, కాంస్యాలు సాధించారు. పురుషుల 5000 మీటర్ల రేసులో జాకబ్ ఇంజ్‌బ్రిక్‌స్టన్ (నార్వే) 13.11.30 సెకన్ల టైమింగ్‌తో స్వర్ణం నెగ్గగా.. మహ్మద్ ఖతీర్ (స్పెయిన్), జాకబ్ క్రోప్ (కెన్యా) రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. మహిళల 800 మీటర్లలో కెన్యా రన్నర్‌మేరీ మోరా 1:15.03 సెకన్ల టైమింగ్‌తో పసిడిని సొంతం చేసుకుంది. కీలీ హడ్జింగ్‌సన్ (బ్రిటన్)రజతం, అథింగ్‌ము (అమెరికా) కాంస్యం దక్కించుకున్నారు. పురుషుల 4 ఇంటు 400 రిలేలో సంచలన రీతిలో తొలిసారి ఫైనల్‌కు అర్హత సాధించిన భారత బృందం.. తుది పోరులో తీవ్రంగా నిరాశపరిచింది. మహ్మద్ అనాస్, అమోజ్, అజ్మల్, రాజేశ్ రమేశ్‌ల బృందం 2:59.92 సెకన్ల టైమింగ్‌తో ఐదో స్థానంలో నిలిచింది. అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్‌లు టాప్-3లో నిలిచి పతకాలు సొంతం చేసుకున్నాయి. కాగా, ఈ ప్రపంచ చాంపియన్‌షిప్‌కు చివరి ఈవెంట్ అయిన మహిళల 4ఇంటు400 రిలేలో నెదర్లాండ్స్ స్వర్ణం గెలవంగా, జమైకా, బ్రిటన్ రజత కాంస్యాలు సాధించాయి.

# టెన్నిస్‌లో సత్తా చాటిన శ్రీకాళహస్తి క్రీడాకారులు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 28 ప్రభాతవార్త:** పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి ధార్మికంగానే కాకుండా క్రీడాపరంగా రాణిస్తున్నారు.గతంలో రిపబ్లిక్‌క్లబ్ సారధ్యంలో 35 సంవత్సరాల పాటు జాతీయ అంతర్జాతీయస్థాయిలో టెన్నిస్ పోటీలు నిర్వహించారు.ఈ నేపధ్యంలో ఆదివారం గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటి పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేసారు.టెన్నిస్‌పోటీల్లో అన్నదమ్ములు విజేతలుగా నిలిచారు.టెన్నిస్ అంటే శ్రీకాళహస్తిలోని రిపబ్లిక్‌క్లబ్ గుర్తుకు వస్తుంది.ప్రతిఏడాది పది రోజుల పాటు ఇక్కడ ఓ సంబరంగా నిర్వహించే వారు. అయితే ప్రస్తుతం ప్రైవేటు టెన్నిస్ అకాడమిలు టెన్నిస్ క్రీడాకారులను తీర్చి దిద్దుతున్నారు.ప్రతి రోజూ వేకువ జాము నుంచి క్రీడాకారులు అకాడమిలో శిక్షణ పొందుతున్నారు. వారికి కోచ్‌లు శిక్షణ ఇస్తున్నారు.

**గుంటూరులో ప్రతిభ కనబరచిన అన్నదమ్ములు**

గుంటూరులో ఆదివారం 12,14,16 సంవత్సరాల లోపు బాలుర పోటీలు నిర్వహించారు.ఈ పోటీలకు శ్రీకాళహస్తి అకాడమి నుంచి హాజరైన విద్యార్థుల్లో అన్నదమ్ములు తమ సత్తా చాటి విజేతలుగా నిలిచి శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలను మిక్కిలి ఇనుమడింపజేసారు. గుంటూరులోని ఎన్‌టిఆర్‌స్టేడియంలోని టెన్నిస్ మైదానంలో ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్‌టెన్నిస్ పోటీలు నిర్వహించారు.ఈ టోర్నమెంట్‌లో శ్రీకాళహస్తి నుంచి హాజరైన అన్నదమ్ములు బి.కరుణాకుమార్, బి.జయసాయికుమార్‌లతో పాటు సిహెచ్‌చైతన్యలు పాల్గొన్నారు.ఈ పోటీల్లో 16సంవత్సరాల లోపు పోటీల్లో కరుణకుమార్ ఉత్తమ ప్రతిభ కనబరచి విజేతగా నిలిచాడు. ఆతని తమ్ముడు జయసాయికుమార్ 14 సంవత్సరాల లోపు విభాగంలో తన ప్రతిభతో విజయకేతం ఎగురవేసి అభినందనలు



గుంటూరు ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో విజయం సాధించిన టెన్నిస్ క్రీడాకారులు

అందుకున్నారు.అలాగే బాలికల విభాగంలో 16 సంవత్సరాల లోపు పోటీల్లో సిహెచ్ చైతన్య రన్నర్‌గా నిలిచారు.శ్రీకాళహస్తికి సమీపంలోని శుకబ్రహ్మాశ్రమం వద్ద క్లాసిక్ టెన్నిస్ అకాడమిలో కోచ్ మునికృష్ణారెడ్డి వద్ద శిక్షణ తీసుకున్నారు. కరుణ్‌కుమార్ స్థానిక విక్రమ్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.జయసాయి ప్రభుత్వ బాలుర ఉననత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతుండగా చైతన్య శ్రీరత్నం పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలల్లో సోమవారం సత్కరించారు.వారికి శిక్షణ ఇచ్చిన కోచ్ మునికృష్ణారెడ్డిని కూడా సత్కరించారు.



## వరల్డ్‌కప్ చెస్‌లో అదరగొట్టిన ప్రజ్ఞానంద

### ఆనంద్ మహీంద్రా బంపర్ ఆఫర్

**హైదరాబాద్, ఆగస్టు 28:** ప్రపంచకప్ చెస్ టోర్నీలో రాణించిన ప్రజ్ఞానందకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా జంపర్ ఆఫర్ ప్రకటించారు.అతడి తల్లిదండ్రులకు ఎల క్ట్రిక్ కారును బహుమతిగా ఇస్తానని తెలిపారు. పిల్లలకు చెస్‌పై ఆసక్తి పెంచేలా పేరేంట్స్ అందరూ ప్రోత్సహించాలని.. విద్యుత్ వాహనాల మాదిరిగానే ఇది కూడా పిల్లల భవిష్యత్‌కు మంచి పెట్టుబడి అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఆనంద్ మహీంద్రా సైతం ప్రజ్ఞానందను కొనియాడారు. అతడికి ఈ ఓటమి ఓ గుణపాఠం మాత్రమే అని తెలిపారు. తన దృష్టిలో ప్రజ్ఞానంద రన్నరప్ కాదని.. అతడు భవిష్యత్‌లో సాధించే గోల్డ్‌మెడల్, మరిన్ని విజయాలకు ఫైనల్‌లో ఎదురైన ఓటమి కావాల్సిన గుణపాఠాన్ని నేర్పుతుందని ఆయన అన్నారు.

# క్రీడా మాంత్రికుడు 'ధ్యాన్‌చంద్'

## హిట్లర్ ముందు రెపరెపలాడిన మువ్వన్నెల జెండా!

## నేడు జాతీయ క్రీడా దినోత్సవం



**తొట్టంబేడు, ఆగస్టు 28 ప్రభాతవార్త:** భారతదేశ క్రీడా చరిత్రలోనే కాకుండా ప్రపంచ క్రీడాచరిత్రలో నేడు భారతదేశానికి ఒక ప్రత్యేకమైన క్రీడా స్వర్ణయుగం. ప్రపంచంలోనే అతిపెద్ద క్రీడాపోటీ ఒలింపిక్‌లో భారత దేశ జాతీయపతాకాన్ని ఎగురవేన ఎందరో మహనీయులు క్రీడాస్ఫూర్తి, దేశభక్తి చాటిన వారిలో ముఖ్యులుగా 'మేజర్‌ధ్యాన్‌చంద్'ను చెప్పుకోవచ్చును. భారతజాతీయక్రీడ ఏది అనగానే వెంటనే మనకు గుర్తొచ్చేది 'హాకీ'. అలాగే 'హాకీ క్రీడామాంత్రికుడు' వెరు? అని అడిగిన వెంటనే గుర్తుకు వచ్చే వ్యక్తి 'ధ్యాన్‌చంద్'. వృత్తిపరంగా సిపాయిగా అయినా ప్రవృత్తిరీత్యా మంచి హాకీ క్రీడాకారుడుగా కీర్తికెక్కిన ఆయన అసలుపేరు 'ధ్యాన్‌సింగ్'. అయితే ఆర్మీలో సిపాయిగా పనిచేస్తున్న రోజుల్లో పగటిపూట హాకీ ప్రాక్టీసు చేసేందుకు సమయం దొరికేదికాదు. దానితో రాత్రివేళల్లో ఆయన హాకీని ప్రాక్టీసు చేస్తుండేవాడు. అది చూసిన ఆయన కోచ్ 'బొలెతివారి', బ్రిటీష్ అధికారులు ఆయనకు ముద్దుగా 'ధ్యాన్‌చంద్' అన్నారు. హిందీలో చంద్ అనగా చందమామ అని అర్థం. అలా రాత్రి చంద్ వెన్నెలల్లో ప్రాక్టీసు చేస్తు అతని ఆత్మవిశ్వాసాన్ని చాటుకున్నాడు. మేజర్ ధ్యాన్‌చంద్ 1905వ సంవత్సరం ఆగస్టు 29వ తేదీన రాజపుత్రుల వంశంలో అలహాబాద్‌లో జన్మించాడు. ఇతని తండ్రి సోమేశ్వర్‌దత్‌సింగ్‌లకు ముగ్గురు కుమారుల్లో ధ్యాన్‌చంద్ రెండవకుమారుడు. తండ్రి వృత్తి రీత్యా భారతదేశాన్ని పాలించే బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో సుబేదారునిగా పనిచేసేవాడు. ధ్యాన్‌సింగ్ ప్రాథమిక విద్యను పూర్తిచేసిన తర్వాత కుటుంబం యొక్క ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల వల్ల తన తండ్రి ఆర్మీలో సిపాయిగా చేరమని ప్రోత్సహించాడు. 1922సంవత్సరం ఆర్మీలో సిపాయిగా చేరి 1926సంవత్సరం వరకు ధ్యాన్‌చంద్ తన రేజిమెంట్ తరపున హాకీని ఆడి విశేష ప్రతిభను కనపరచాడు. 1925 జీలంలో జరుగుతన్న పంజాబ్ ఇండియన్ ఇన్‌ఫాన్‌ట్రీ హాకీటోర్నమెంట్‌లో చివరి నాలుగు నిమిషాల్లో ఓడిపోయే పరిస్థితిలో ఉండగా నాలుగునిమిషాల్లో మూడు అద్భుతమైన గోల్స్‌చేశాడు. క్రీడామైదానంలో ఉన్న ప్రేక్షకులు, ప్రత్యర్థులు, అధికారులు ధ్యాన్‌చంద్ అద్భుత ఆటతీరును, క్రీడానైపుణ్యానికి, ఎంతగానో మెచ్చుకుంటూ 'హాకీ క్రీడామాంత్రికుడు'గా పొగిడారు. 1936లో బెర్లిన్ ఒలింపిక్స్‌కు భారతహాకీ టీం కెప్టెన్‌గా తొలిసారిగా హంగేరితో ఆడి భారత్ 4-0గోల్స్, అమెరికాతో 7-0 గోల్స్‌తో, జపాన్‌పై 9-0గోల్స్‌తో సెమీఫైనల్స్‌లో ఫ్రాన్స్‌తో 10-0గోల్స్‌తో ఫైనల్లో జర్మనీలో 8-1గోల్స్‌తో స్వర్ణపతకం సాధించి వరుసగా భారత్ మూడుసార్లు ఒలింపిక్‌లో స్వర్ణం సాధించారు. భారతీయ జెండా విజయగర్వంతో జర్మన్ నియంతహిట్లర్ ముందు రెపరెపలాడింది. జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్‌తో కూడా రియల్లీయుఆర్ గ్రేట్ ప్లేయర్ మిస్టర్ ధ్యాన్‌చంద్ అని ప్రశంసలు అందుకున్నారు. హిట్లర్ మాజర్మనీ ఆర్మీతో పనిచేయండి మీకు అత్యున్నత పదవి, అధికారం ఇస్తా నీవు మాదేశం తరపున ఆడు మీకు మంచి జీతం అందిస్తాను అంటూ హిట్లర్ స్వయంగా కాఫీకప్పును ధ్యాన్‌చంద్‌చేతికి అందించాడు. దానికి ధ్యాన్‌చంద్ సార్ నాకు నా భారతదేశం తరపున ఆడడం గర్వకారణంగా ఉంటుంది. దయచేసి నన్ను మన్నించండి. అంటూ వినయంగా హిట్లర్ ప్రతిపాదనను తిరస్కరించాడు. దానికి హిట్లర్ నీకు దేశభక్తి చాలా ఎక్కువ అనుకుంటా. అని హిట్లర్ ధ్యాన్‌చంద్‌తో హృదయ పూర్వకంగా అభినందన తెలిపాడు. ఈవిధంగా తన దేశభక్తిని కూడా చాటిన క్రీడాకారుడుగా క్రీడా చరిత్రలో నిలచిపోయాడు. 1956లో ఆర్మీటో మేజర్ హోదాను పొంది అదే సంవత్సంలో విరమణ తర్వాత ధ్యాన్‌చంద్ పాటియాలో హాకీ ఛీఫ్‌కోచ్‌గా పనిచేశాడు. ధ్యాన్‌చంద్ తన 22ఏళ్ల క్రీడాజీవితంలో ప్రపంచంలోనే ఏక్రీడాకారుడు చెయ్యలేనంతగా వెయ్యిగోల్స్ చేసి రికార్డు సృష్టించాడు. భారత ప్రభుత్వం 1956లో పద్మభూషణ్ అవార్డుతో సత్కరించారు. 1979 డిసెంబర్ 3వతేదీన డిల్లీలో మరణించాడు. 19870 డిసెంబర్ 4న తొలి వర్థంతి సందర్భంగా భారతీయ తపాలాశాఖ ధ్యాన్‌చంద్ స్మృతికి చిహ్నంగా తపాల బిళ్లను విడుదలచేశారు. 1994 ఆగస్టు 29న భారత ప్రభుత్వం ధ్యాన్‌చంద్ జయంతిని జాతీయక్రీడాదినోత్సవంగా ప్రతి ఆగస్టు 29న జరుపుకోవాలని నిర్ణయించింది. 2002 నుంచి భారతప్రభుత్వం క్రీడాకారులకు ధ్యాన్‌చంద్ క్రీడాఅవార్డులు ప్రధానం చేయడం ప్రారంభించారు. ముఖ్యంగా 2013న భారతప్రభుత్వం పద్మభూషణ్ మేజర్ ధ్యాన్‌చంద్‌కు భారత అత్యున్నత పురస్కారం 'భారతరత్న'కు ఎన్నిక చేయడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది క్రీడాచరిత్రకే ఒక మైలురాయిగా చరిత్రలో నిలచి దేశక్రీడాకారుల ఆత్మవిశ్వాసానికి, దేశభక్తికి, నిరంతరకృషి, పట్టుదల ప్రేరణగా జాతీయ పతాకానికి శిరసు ్స వంచి నమస్కరించాల్సి నరోజు కావడం విశేషం. ఈసందర్భంగా క్రీడాకారులందరికీ ప్రభాతవార్త శుభాకాంక్షలు తెలుపుతోంది.

# జన్‌ధన్ యోజనకు తొమ్మిదేళ్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ప్రతి పౌరుడిని బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించడానికి ప్రధాని మోడీ జన్‌ధన్ యోజనను ప్రారంభించింది కేంద్రం ప్రభుత్వం. ఈపథకం ద్వారాజీరో బ్యాలెన్స్ ఖాతా తెరవొచ్చు. తద్వారా కోట్లాది మంది ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందుతున్నారు. పథకం ప్రారంభించి 9 సంవత్సరాలు కావస్తున్నా, ఇప్పటికీ దాని లబ్ధిదారుల సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈపథకం కింద దేశ వ్యాప్తంగా 3.59 కోట్ల మంది కొత్త పిఎంజెడివై ఖాతాలను తెరిచారు. 2023 ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు నెలల్లో మొత్తం కోటికిపైగా జన్ ధన్ ఖాతాలు తెరవబడ్డాయి. అయితే ప్రభుత్వ ఆర్థిక చేరిక కార్యక్రమం అయిన ప్రధాన్ మంత్రి జన్‌ధన్ యోజన (పిఎంజెడివై) కింద బ్యాంకు ఖాతాల సంఖ్య ఆగస్టులో 500 మిలియన్లకు చేరుకుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ స్కెరటలరీ-ఫైనాన్షియల్ సర్వీసెస్ వివేక్ జోషి తెలిపారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిఎంజెడివైని ప్రారంభించారు. ఈ పథకం 28 ఆగస్టు 2023 నాటికి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకుంది. ఆగస్టు 16 నాటికి మొత్తం పిఎంజెడివై ఖాతాల సంఖ్య 500 మిలియన్లకు చేరిందని, మార్చి 2015 చివరి నాటికి 147.2 మిలియన్ల నుంచి పెరిగాయని జోషి తెలిపారు. మార్చి 2023 చివరి నాటికి పిఎంజెడివై ఖాతాల మొత్తం సంఖ్య 486.5 మిలియన్లకు చేరుకుంది. ఇదిలా ఉండగా, ఈ ఖాతాల్లోని మొత్తం డిపాజిట్లు ఆగస్టు 16న రూ.2.03 లక్షల కోట్లుగా ఉన్నాయి. మార్చి 2015 చివరినాటికి రూ.15,670 కోట్లకు పెరిగాయి. మార్చి 2023 చివరి నాటికి పిఎంజెడివై కింద డిపాజిట్‌లు రూ.1.98లక్షల కోట్లుగా ఉన్నాయని జోషి తెలిపారు. జన్‌ధన్ ఖాతాల్లోని సగటు డిపాజిట్లు ఆగస్టు 16 నాటికి రూ.4,063కి పెరిగాయి.



# రిలయన్స్ బోర్డుకు నీతా అంబానీ రాజీనామా

**ముంబై, ఆగస్టు 28:** జియో వినియోగదారులకు రిలయన్స్ గుడ్‌న్యూస్ అందించింది. సెప్టెంబరు 19న ఎయిర్ ఫైబర్‌ను ప్రారంభించనున్నట్లు ఆ సంస్థ అధినేత ముఖేష్ అంబానీ అధికారికంగా ప్రకటించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ 46వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జియో ఎయిర్ ఫైబర్, జియో 5జి గురించి కీలక ప్రకటన చేశారు. జియో ఎయిర్‌ఫైబర్ డివైజ్ సాయంతో వైఫై తరహాలో ఎటువంటి వైర్లు లేకుండా ఇంట్లో 5జి ఇంటర్నెట్, హాట్‌స్పాట్ వినియోగించుకోవచ్చు. ఇందుకోసం ఎయిర్ ఫైబర్ డివైజ్‌ను ఆఫ్, ఆన్ చేస్తే సరిపోతుంది. సులభంగా, వేగంగా ఇంట్లో, ఆఫీసులో గిగాబైట్ స్పీడ్ ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవచ్చు. సాధారణంగా బ్రాండ్‌బ్యాండ్ సేవలు ఫైబర్ ఆప్టికల్ కేబుల్ ద్వారా అందిస్తారు. ఈ సేవలను పొందాలంటే వైర్‌తో పాటు, మోడెమ్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. జియో ఎయిర్‌ఫైబర్ విషయానికొస్తే దీనికి కేబుల్స్‌తో పని లేదు. ఇదో సింగిల్ డివైజ్. దగ్గర్లోని జియోటవర్స్ నుంచి వీటికి సిగ్నల్స్ అందుతాయి. గత యేడాది ఎయిర్ ఫైబర్ గురించి జియో విడియో ప్రజెంటేషన్ ఇచ్చింది. ఇందులో ఇంట్లో జియో ఫైబర్‌తో పిల్లలు వినియోదించే యాప్స్, వెబ్‌సైట్స్‌ను కుటుంబసభ్యులు కంట్రోల్ చేయొచ్చు. సంబంధిత వెబ్‌సైట్లను, యాప్స్‌ను ఎలాంటి టెక్నీషియన్ అవసరం లేకుండా బ్లాక్ చేసే సౌలభ్యం ఉన్నట్లు పేర్కొంది. 5జి నెట్‌వర్క్‌తో 1.5 జిబిపిఎస్ స్పీడ్ పొందవచ్చని తెలిపింది. రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్, వాటాదారులను ఉద్దేశించి అంబానీ ప్రసంగించారు. ఈ క్రమంలో ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు నుంచి వైదొలగినట్లు కంపెనీ ఏజిఎంలో వెల్లడించారు. ఇదే సమయంలో వారసులు ఇషా అంబానీ, ఆకాష్ అంబానీ, అనంత్ అంబానీలు కొత్తగా రిలయన్స్ బోర్డులో నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లుగా మారినట్లు వెల్లడైంది. హ్యూమన్ రిసోర్సెస్, నామినేషన్, రెమ్యూనరేషన్ కమిటీ సిఫార్సుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే నీతా అంబానీ ఇకపై రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా కొనసాగనున్నారు. రిలయన్స్ ఫౌండేషన్‌కు మార్గనిర్దేశం చేయడానికి, భారతదేశానికి మరింత గొప్ప ప్రభావాన్ని చూపడానికి తన శక్తియుక్తులు, సమయాన్ని వెచ్చించడానికి ఆమె రిలయన్స్ ఇండస్ట్రీస్ బోర్డు నుంచి రాజీనామా చేయాలనే నిర్ణయాన్ని వారు గౌరవిస్తున్నట్లు కంపెనీ పేర్కొంది.




# 80% క్షీణించిన ఎవర్‌గ్రాండ్

**చైనా, ఆగస్టు 28:** చైనా రియల్ ఎస్టేట్ దిగ్గజం ఎవర్‌గ్రాండ్ షేర్లు సోమవారం ఉదయం హాంకాంగ్ స్టాక్‌మార్కెట్లో భారీగా క్షీణించాయి. ప్రపంచంలోనే అత్యధిక అప్పులున్న రియల్ ఎస్టేట్ డెవలపర్ అయిన ఈ సంస్థ, ఆదివారం మరో 4.5 బిలియన్ డాలర్ల నష్టాన్ని ప్రకటించింది. ఈ యేడాది తొలి ఆరు నెలల్లో గతంతో పోలిస్తే 50శాతం నష్టాలు తగ్గాయని వెల్లడించింది. నగదు పెంచడానికి కంపెనీ డైరెక్టర్లు పలు చర్యలు తీసుకొన్నారని సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆదాయం 44శాతం పెరిగినట్లు వెల్లడించింది. కాకపోతే అదే సమయంలో నగదు నిల్వలు 6.3శాతం పడిపోవడం ఇన్వెస్టర్లను భయపెట్టింది. మరోవైపు దీని ఎలక్ట్రానిక్ వాహన విభాగం కూడా వేరుగా నష్టాలను ప్రకటించింది. ఫలితాల దెబ్బకు సోమవారం ఈ కంపెనీ షేర్లు హాంకాంగ్ స్టాక్ మార్కెట్లో 80శాతం నష్టాలతో ట్రేడింగ్‌ను మొదలు పెట్టాయి. గత మూడేళ్లతో పోలిస్తే తాజాగా ఆ కంపెనీ షేరు విలువలో 99శాతం కోల్పోయినట్లైంది. చైనాలో రియల్ ఎస్టేట్ సంక్షోభానికి ఎవర్‌గ్రాండ్ కేంద్రంగా నిలిచింది. గతేడాది మార్చి నుంచి ఈ కంపెనీ షేర్లను ట్రేడింగ్ నుంచి సస్పెండ్ చేసిన విషయం విదితమే. ఇటీవలే కంపెనీ షేర్ల ట్రేడింగ్‌కు అనుమతి లభించింది. దీంతో 17 నెలల తర్వాత సోమవారం తిరిగి ట్రేడింగ్‌ను మొదలు పెట్టింది. గత మార్చిలో దీని విలువ 1.65 హాంకాంగ్ డాలర్లు ఉండగా, సోమవారం ట్రేడింగ్‌ను 0.22 డాలర్ల వద్ద మొదలుపెట్టింది. ఆ తర్వాత కొంచెం కోలుకొంది.



# నెలాఖరు వరకు విమానాల రద్దు పొడిగింపు: గోఫస్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కార్యకలాపాల నిర్వహణలో సమస్యల కారణంగా ఆగస్టు 31 వరకు అన్ని విమాన సర్వీసుల రద్దును పొడిగించినట్లు గోఫస్ట్ విమానయాన సంస్థ వెల్లడించింది. ఈ సంస్థ మే నెలలో స్వచ్ఛందంగా దివాల పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. కార్యకలాపాల నిర్వహణలో సమస్యల కారణంగా గోఫస్ట్ విమానాలను ఆగస్టు 31 వరకు రద్దు చేశాము అని ట్విట్టర్‌లో పేర్కొంది. అంతేకాకుండా సత్వర పరిష్కార ప్రక్రియ, కార్యకలాపాల పునరుద్ధరణ కోరుతూ పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే అని వెల్లడించింది. త్వరలోనే బుకింగ్స్ ప్రారంభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేసింది. మరోవైపు గోఫస్ట్‌పై ఐర్లాండ్‌కు చెందిన విమానాల లీజు సంస్థ ఎసిజి ఎయిర్ క్రాఫ్ట్ సంస్థ కోర్టులో తీవ్ర ఆరోపణలు చేసింది. తాము లీజుకు ఇచ్చిన విమానాల్లో విడిభాగాలు కనిపించడం లేదని కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. ఇప్పటికే గోఫస్ట్‌కు విమానాలు లీజుకు ఇచ్చిన పలు సంస్థలు కోర్టులను ఆశ్రయించాయి. కానీ ఆ సంస్థ దివాల పిటిషన్‌ను స్వీకరించడంతో దాని ఆస్తులను ఫ్రీజ్‌చేశారు. దీంతో దాదాపు 50కిపైగా ఎయిర్ బస్ విమానాల కార్యకలాపాలు నిలిచిపోయాయి. కాకపోతే లీజుదారులు తమ విమానాలను తనిఖీ చేసుకొనే అవకాశంఇచ్చారు. ఈ క్రమంలోనే విమాన విడిభాగాల అదృశ్యం విషయం వెలుగులోకి వచ్చింది. తాజాగా ఎసిజి సంస్థ అదృశ్యమైన విడిభాగాల జాబితాను ఢిల్లీ న్యాయస్థానానికి అందించిందని కూడా ఒక నివేదిక వెల్లడించింది.




# వాణిజ్యం

## కృత్రిమ మేధని నిలువరించలేం: మైక్రోసాఫ్ట్ అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కృత్రిమ మేధ వినియోగంపై అంతర్జాతీయ స్థాయిలో విస్తృత చర్చ జరుగుతున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ అధ్యక్షుడు బ్రాడ్ స్మిత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ శక్తిమంతమైన సాంకేతికతలో వస్తున్న పురోగతిని నిలువరించడం సాధ్యంకాదని చెప్పారు. కృత్రిమ మేధ దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడానికి అంతర్జాతీయ, జాతీయస్థాయిలో నిబంధనలు రూపొందించడం ఒక్కటే మార్గమని సూచించింది. ఈ ప్రక్రియ వీలైనంత వేగంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. పిటిఐకి తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ సహా యావత్ ప్రపంచానికి ఏఐ ఎంతో మేలు చేస్తుందని బ్రాడ్ స్మిత్ అన్నారు. అయితే దీన్ని బాధ్యతతో వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రోజువారీ



కార్యకలాపాలపై ఏఐ వల్ల ఎంతో సానుకూల ప్రభావం ఉంటుందనితెలిపారు. ఇటీవల భారత పార్లమెంట్ ఆమోదం పొందిన 'సమాచార రక్షణ చట్టం' బాగుందని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే దేశంలో వస్తున్న డిజిటల్ మౌలికవసతులూ బాగున్నాయని తెలిపారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ మరిన్ని పెట్టుబడులకు కట్టుబడి ఉందని స్మిత్ ఉద్ఘాటించారు. అలాగే ఉద్యోగుల నియామకాలూ కొనసాగుతాయని స్పష్టం చేశారు. తమ కంపెనీకి భారత్ అత్యంత ప్రాధాన్య దేశంగా మారిందని తెలిపారు. కేలవం వినియోగదారుల పరంగానేకాకుండా, ప్రతిభగల ఉద్యోగులకూ భారత్ అడ్డాగా మారిందన్నారు. 12నెలల క్రితంతోపోలిస్తే ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌లో భారత్‌కు చెందిన ఉద్యోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వెల్లడించారు. డిజిటల్ సాంకేతికత విషయంలో 2020 తర్వాత భారత్ చూపించిన పురోగతి మరే దేశమూ సాధించలేకపోయిందని స్మిత్ అభిప్రాయపడ్డారు. భారతడిజిటల్ మౌలిక వసతులు పురోగమించడమేకాకుండా ఇతర దేశాలనూ ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పలు దేశాలు భారత్ తరహా డిజిటల్ సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన మార్కెట్లో కాసేపటికే ఊగిసలాట ధోరణిలోకి జారుకున్నాయి. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో కొంత పెరిగి లాభాల్లోకి మళ్లాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. చివరికి సెన్సెక్స్ 110 పాయింట్లు పెరిగి 64,996 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 40 పాయింట్లు పెరిగి 19,306 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టివ, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ జియోఫిన్, నెస్లే ఇండియా, ఐటిసి, టైటాన్ కంపెనీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.62 రూపాయల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ 46వ వార్షిక సాధారణ సమావేశ ప్రకటనలు ఇన్వెస్టర్లను ఆకట్టుకోలేకపోయాయి. కంపెనీ షేరు సోమవారం 1.38శాతం క్షీణించి రూ.2,435.95 వద్ద నిలిచింది. మరోవైపు జియో ఫైనాన్షియల్ షేరు విలువ కూడా 0.97 శాతం క్షీణించి 210.20 రూపాయల వద్ద నిలిచింది. రాజస్థాన్‌లో చమురు-గ్యాస్ క్షేత్రాల నుంచి రూ.9,545 కోట్లు అదనంగా చెల్లించాలన్న ప్రభుత్వ డిమాండ్‌పై నడుస్తున్న మధ్యవర్తిత్వ కేసులో వేదాంత గెలిచిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కంపెనీ షేరు విలువ 2.01శాతం పెరిగి 238 రూపాయల వద్ద నిలిచింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14